


# యాదగిరిగుట్ట సేవలకు అరుదైన అంతర్జాతీయ గుర్తింపు

శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానమునకు కెనడా ప్రధాని ప్రశంసలు

టెంపుల్ నిర్వాహకులను అప్రిషియేట్ చేసిన కెనడా ప్రధాని మార్క్ కార్నీ


రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ హర్షం

2వ పేజీలో..


నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం 02, సెప్టెంబర్ 2025 | 16 పేజీలు

2 లో..



## వర్షాలకు జరిగిన నష్టాలపై నివేదికలు..

# సమర్పించాలి

చీఫ్ సెక్రటరీని ఆదేశించిన ముఖ్యమంత్రి

నష్టం పై శాఖపరమైన నివేదికలు అందజేయాలి

కలెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

2వ పేజీలో..

ప్రభాతవార్త, నడిగూడెం (సూర్యాపేట)

ఆగస్టులో కురిసినభారీ వర్షాలు వల్ల దెబ్బ తిన్న రహదారులకు సంబంధించి అంచనాలు రూపొందించి సమర్పించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు.సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి హైదరాబాద్ నుండి భారీ వర్షాలు , వరద నష్టాలపై అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫిరెన్స్ నిర్వహించారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మానవ నష్టం,పశు నష్టం,కూలిన ఇండ్లు,ఇటీవల భారీ వర్షాలకు ఆర్ అండ్ బి, రహదారులు, లో లెవల్ కల్వర్ట్ లు, బ్రిడ్జిలు దెబ్బతినడం జరిగిందని, అలాగే పంచాయతీ రాజ్ ఆధ్వర్యంలో రోడ్లు, గ్రామ పంచాయతీ బిల్డింగ్స్ లాంటి వాటిపై నష్టం అంచనా వివరాలను,వరదల వల్ల పొలాలలో ఇసుక మేటలు, పంట నష్టం, మిషన్ భగీరథ పైప్ లైనింగ్ కి జరిగిన నష్టాలు , మున్సిపాల్టిలలో జరిగిన నష్టాలపై నివేదికలు సమర్పిం చాలని, పునరావాస కేంద్రాలకి సంబందించిన వివరాలు, ఇరిగేషన్ అధికారులు కాల్వలు,



# యూరియా.. ఏదయా

2 లో..

**భువనగిరి, ప్రభాతవార్త:** యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా యూరియా ఎరువుల కొరత రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది. పంటల పెరుగుదల దశలో యూరియా దొరకక రైతులు సహకార సంఘాల ముందు క్యూ లైన్లు కట్టారు. కొన్ని చోట్ల రైతులు రోడ్లపైకి వచ్చి నిరసనలు కూడా తెలిపారు. జిల్లాలోసాగుభూములన్నీ పచ్చగా కళకళలాడాల్సిన ఈసీజన్లో రైతులు యూరియా కొరతతో ఆందోళనలోఉన్నారు. వర్షాలు సమృద్ధిగా కురవడంతో పంటలుమంచి వృద్ధి దశలోకి వెళ్లినా, ఎరువుల కొరత సమస్యగామారింది.ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో ఖరీఫ్ సాగు చేస్తున్న రైతన్నలను ప్రభుత్వ నిర్వాకం వల్ల తలెత్తినఎరువుల కొరత పట్టి పీడిస్తోంది.

యూరియా కొరత మరీదారుణంగా ఉంది. అధికారులు చెబుతున్న లెక్కలకు, క్షేత్రస్థాయిపరిస్థితికి ఏమాత్రం పొంతన లేదు. రైతు సేవా కేంద్రా లు, ప్రాథమిక వ్యవసాయ పరపతిసంఘాల (పీఏసీఎస్) వద్దా నిల్వలు లేక రైతులు అవస్థలుపడుతున్నారు. ఇదిలా ఉంటే యాదాద్రి భువనగిరి జిల్లాలోని గుండాల, మోత్కూరు ,అడ్డగూడూరు, ఆత్మకూరు, ఆలేరు, రాజాపేట, తుర్కపల్లి ,వలిగొండ ,భూదాన్ పోచంపల్లి తదితర మండలాల్లో రైతుల డిమాండ్ అనుగుణంగా యూరియా సరఫరా లేకుండా పోవడంతో అన్నదాతలు పడుతున్న వ్యథలు అన్ని ఇన్ని కావు. ఆలస్యంగా వర్షాలు కురవడంతో పంటల సేద్యాన్ని రైతులు ముమ్మరం చేశారు . సేద్యానికి తగ్గ యూరియా సరఫరా లేకపోవడంతో అన్నదాతలు సహకార సంఘాల వద్ద క్యూలైన్లు గట్టి బస్తా చొప్పున యూరియా పొందాల్సిన దుస్థితి జిల్లాలో నెలకొన్నది . సోమవారం జిల్లాలో ఒక్క లారీ యూరియా లోడును రెండు మూడు మండలాలకు సరఫరా చేసి చేతులు దులుపు కోవాల్సిన వాతావరణం నెలకొన్నది . జిల్లాలో

యూరియా కోసం రోడ్డు ఎక్కిన రైతులు

కర్షకులకు తప్పని ఆగచాట్లు

రైతుకు ఒక్క బస్తా చొప్పున పంపిణీ

యూరియా.. ఏదయా!

యూరియా కోసం రోడ్డు ఎక్కిన రైతులు

సొసైటీల్లో ఆర కొరగా పంపిణి






2 లో..



2వ పేజీలో..

## నేడు మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి

# పర్యటన

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్‌రెడ్డి

# లంచం ఇస్తేనే సంతకం

పెన్‌పహాడ్, (ప్రభాతవార్త)

మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న ఒక ఉద్యోగి కార్యాలయం మొత్తాన్ని భ్రష్టు పట్టిస్తున్నారు. ఏ చిన్న సంతకం పెట్టాలన్న లంచం ఇవ్వాల్సిందే వారికి. వార్త రిపోర్టర్ చేపట్టిన సీక్రెట్ ఇన్వెస్టిగేషన్లో విస్మృత పోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి. కార్యాలయంలో పనిచేస్తున్న ఒక ఉద్యోగి కళ్యాణ లక్ష్మి కావాలంటే డబ్బులు ఇవ్వాల్సిందే, తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రేషన్ కార్డుల

ఉద్యోగి సంతకం పెట్టాలంటే కచ్చితంగా లంచం ఇవ్వాల్సిందే

ఉద్యోగి పేరు చెప్పి ఒక ప్రైవేటు వ్యక్తి వసూళ్ల పర్వం

## వర్షాలకు జరిగిన నష్టాలపై... వేగవంతంగా నివేదికలు సమర్పించాలి

(మొదటి పేజీ తరువాయి..)

చెరువులు, మైనర్ మేజర్ ప్రాజెక్ట్ ల కి చెందిన నష్టం వివరాలని క్షేత్ర స్థాయి పర్యటనలు చేసి నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. అంతకుముందు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ .రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడుతూ ప్రకృతి విపత్తుల వల్ల జరిగిన నష్టాలపై వేగవంతంగా నివేదికలు సమర్పించాలని కలెక్టర్ లను ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్ శాఖ ల కి చెందిన రోడ్లు తెగిపోవటం, లోలెవల్ కాజ్ వే లు, కల్వర్ట్ ల డ్యామేజ్, ఇరిగేషన్ కి సంబంధించి మైనర్, మేజర్ ప్రాజెక్ట్ లకి, చెరువు కట్టలకి చేయాల్సిన మరమ్మత్తులు సంబందించిన వాటి గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. వరదల వల్ల పంచాయతీ రాజ్, ఆర్ బి రోడ్లు, అగ్రికల్చర్, విద్యుత్ మిషన్ భగీరథ, ఇరిగేషన్ తదితర శాఖలకి సంబందించిన నష్టాలపై వేగవంతంగా నివేదికలు సమర్పించాలని జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు ఇవ్వాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావును ముఖ్యమంత్రి ఆదేశించారు. రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, రోడ్లు ,భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, రెవిన్యూ, హౌజింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు, సి ఎస్ రామకృష్ణారావు, సీనియర్ ఐ ఏ ఎస్ అధికారులు, ఈ వీడియో కాన్ఫిరెన్స్ లో పలు సూచనలు చేశారు. ఎస్పి కే నరసింహ, ఆర్డీఓ వేణుమాధవ్, జడ్పీ సిఈఒ వివి అప్పారావు, డి ఏ ఒ శ్రీధర్ రెడ్డి, ఆర్ !! బి ఈఈ సీతారామయ్య, పి ఆర్ ఈఈ వెంకటయ్య, టీ జి ఎస్ పి డి సి ఎల్ ఎస్ ఈ ఫ్రాంక్లిన్, సి పి ఒ కిషన్, మిషన్ భగీరథ ఈ ఈ అరుణాకర్ రెడ్డి, ఆర్ డబ్ల్యూ ఎస్ ఈఈ శ్రీనివాసరావు, డి పి ఒ యాదగిరి, డి ఎఫ్ ఒ కృష్ణారెడ్డి, పశు సంవర్ధన అధికారి శ్రీనివాస రావు, హార్టికల్చర్ అధికారి నాగయ్య, ఫిషరీస్ అధికారి నాగులు, మున్సిపల్ కమిషనర్ హన్మంతరెడ్డి తదితరులు ఈ వీడియో కాన్ఫిరెన్స్ కి హాజరయ్యారు.

## యాదగిరిగుట్ట సేవలకు అరుదైన అంతర్జాతీయ గుర్తింపు

**యాదగిరిగుట్ట సెప్టెంబర్ 01 ప్రభాతవార్త**

తెలంగాణలోని అత్యంత ప్రతిష్టాత్మకమైన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి టెంపుల్ సేవలకు అరుదైన అంతర్జాతీయ గుర్తింపు లభించింది. కెనడాలోని శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయంలో భక్తులకు అందుతున్న సేవలపై టెంపుల్ బోర్డును కెనడా ప్రధాని మార్క్ కార్నీ అభినందిచారు.

ఈ మేరకు ఆదివారం యాదగిరిగుట్ట టెంపుల్ కు రాసిన లేఖ చేరింది. కెనడాలోని ఒట్టవా నగరంలో గల లక్ష్మీ నరసింహ దేవాలయంలో ఇటీవల జరిగిన స్వామి వారి కళ్యాణం జరిగిన తీరుతెన్నులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. స్వామి వారి కళ్యాణం చాలా ఘనంగా వైభవముగా నిర్వహించారాని కొనియాడారు. ఈ సందర్భంగా హిందూ సంస్కృతిలోని విభిన్నత ఆధ్యాత్మికత, ఐక్యతను ప్రశంసించారు. కెనడాలోని హిందూ భక్తులను ఐక్యంగా చేస్తూ దైవ సంబంధిత కార్యక్రమాలు నిర్వర్తిస్తున్న ఆర్గనైజర్స్ ను ప్రత్యేకంగా అభినందించారు.

కాగా, కెనడా ప్రధాని మార్క్ కార్నీ లేఖపై రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ఆలయ ఈవో వెంకటరావు హర్షం వ్యక్తం చేశారు. స్వామి వారి సేవలను రానున్న రోజుల్లో మరింత భక్తులకు అందజేసేందుకు కృషి చేస్తామని ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.

## లంచం ఇస్తేనే సంతకం

(మొదటి పేజీ తరువాయి..)


ప్రక్రియలలో అన్ని అర్హతలు ఉండి రేషన్ కార్డు కావాలన్నా డబ్బులు ఇవ్వాల్సిందే అందులో కూడా చేతివాటం ప్రదర్శించినట్లు తెలుస్తుంది. చనిపోయిన వ్యక్తి చనిపోయినట్టు సర్టిఫికెట్ ఇవ్వాల్నా డబ్బులు కావాల్సిందే, నీకు సంతకం కావాలంటే ఖచ్చితంగా డబ్బులు ఇవ్వాల్సిందేనని డిమాండ్. కానీ తన పని తాను చేయడానికి కూడా లంచం ఇవ్వాల్సిందేనని డిమాండ్. ఇది ఏ ఒక్కరో ఇద్దరో కాదు ఎంతోమంది బాధితులు వీరి చేత బాధించబడ్డారు. కార్యాలయం ప్రశాంత వాతావరణంలో కొనసాగుతుంటే సంవత్సరం కాలేదు ఆ ఉద్యోగి ఇక్కడ విధులు నిర్వహిస్తూ కానీ ఇక్కడ ఒక పెద్ద దందా నే నడుపుతున్నారు. వారికి మరల ఒక అనుచరుడు ఉద్యోగి పేరు చెప్పి డబ్బులు డిమాండ్. అసలు ఆ ప్రైవేట్ వ్యక్తికి కార్యాలయంలో ఏం పని అని పలువురు విమర్శిస్తున్నారు. ఆ ఉద్యోగి పై పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నాయి. ఆ ఉద్యోగి డబ్బులు డిమాండ్ చేయాలంటే ఒక ప్రైవేట్ వ్యక్తి మాట్లాడాల్సిందే. ఎక్కడికి పోయినా ఆ ప్రైవేట్ వ్యక్తి కి ప్రతి దానిలోను అతనికి భాగస్వామ్యమే. ఇంతకాలం ప్రశాంత వాతావరణంలో కార్యాలయం కొనసాగుతుంటే ఒక సంవత్సరం కాలేదు ఇక్కడికి వచ్చి ఇష్టారితంగా డబ్బులు వసూలు చేస్తూ అమాయక ప్రజలు వీరికి టార్గెట్. బడా నేతలు చూస్తే వీరికి భయమే వారి పనులు అయితే చకచకా చేస్తారు. అదే సామాన్యులైతే లంచం ఇస్తేనే సంతకం అని టాక్. మండల ప్రజలు లంచాలు ఇవ్వలేక ఆ ఉద్యోగి చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. డబ్బులు ఇవ్వకపోతే మాత్రం ఆ ఫైల్ పక్కన పడాల్సిందేనని. మళ్లీ దీన్నిలో ఇంకొక నీతి నీకు భర్త చనిపోయాడు నువ్వు 10,000 ఇస్తే నీకు 20,000 వచ్చే ప్లాన్ చెప్తా అని నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీం ద్వారా నీకు ఇప్పిస్తానని మాయ మాటలు చెబుతున్నారు. మండల ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. ఉన్నత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో ఎదురుచూడాల్సిందే.

**తహసిల్దార్ వివరణ**

మండల తాసిల్దార్ ధరావతు లాలు నాయక్ వివరణ అడగగా మా దృష్టికి ఇంతవరకు రాలేదు ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చి శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు.

# వరదలపై అప్రమత్తంగా ఉండాలి

## వరదలలో చనిపోయిన వారి కుటుంబాలకు 5 లక్షల రూపాయల పరిహారం ఇవ్వాలి.. వీడియో కాన్ఫరెన్స్ లో సీఎం రేవంత్ రెడ్డి



**కొత్తగూడెం, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:**

ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాలు, వరదలపై జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాద్ నుంచి ఆయన జిల్లా కలెక్టర్, ఇతర అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. గత ఏడాది భారీ వర్షాలకు జరిగిన నష్టానికి కేంద్రం నుంచి నిధులు రాకపోవడం పైన ఆరా తీసారు. త క్షణమే కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లాలని అధికారులను ఆదేశించారు. భారీ వర్షాల సమయం లో చెరువులకు నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్రం లో చెరువుల పరిస్థితి పైన సమగ్ర అధ్యయనం చేయాలని, ఇప్పటి వరకు విపత్తు నిర్వహణ నిధుల కింద చేపట్టిన పనుల వివరాలతో కలెక్టర్లు నివేదిక సమర్పించాలని అన్నారు. వర్షాలు, వరదల కారణం గా జరిగిన పంట నష్టం అంచనా వేసి తక్షణమే నివేదిక ఇవ్వాలని, గత సంవత్సరం ఏర్పాటు చేసిన ఎస్డి ఆర్ ఎఫ్ వరదల సమయంలో బాగా పనిచేసిందని అన్నారు. ఎస్డీ ఆర్ ఎఫ్ తో పని లేకుండా ఎస్డీఆర్ ఎఫ్ సిబ్బందిలో నైపుణ్యాలు పెంచాలని, రాష్ట్రం లో వర్షాల కారణంగా 1052 చోట్ల 1023 కిలోమీటర్ల మేరకు రోడ్లు దెబ్బతిన్నాయని అధికారులు సీఎం దృష్టికి తెచ్చారు. రోడ్ల డ్యామేజ్ పైన సమగ్ర నివేదిక తయారు చేయాలని, హెచ్ఎం డీ ఏ పరిధిలో చెరువుల నోటిపై వెంటనే జరగాలని, వరదలలో చనిపోయిన వారి కుటుంబాలకు 5 లక్షల రూపాయల పరిహారం ఇవ్వాలని, చనిపోయిన జంతువుల కు కూడా పరిహారం ఇవ్వాలని అన్నారు. కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటించాల్సిందే..కింద స్థాయి అధికారులు కూడా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, అందరు కలెక్టర్లు, ఎస్పీ లు జిల్లాలోనే ఉండి నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. మరి కొన్ని రోజులు వర్షాలు పడే అవకాశం ఉందని, డిజాస్టర్ మేనేజ్మెంట్ పైన సమగ్ర నివేదిక తయారు చేసి కేంద్రానికి నివేదిక ఇవ్వాలని అన్నారు.

## యూరియా.. ఏదయా

(మొదటి పేజీ తరువాయి..)

అనేక మండలాలు పడక మీద లేసి కర్షకులు యూరియా బస్తాల కోసం సహకార సంఘాల వద్ద గంటల తరబడి క్యూ లైన్ లో నిలిచిన బస్తా ఏరియా లభించని దుస్థితి నెలకొనడంతో పలువురు రైతులు అధికారుల వైఖరి పై దుమ్మెత్తి పోశారు . కొన్ని మండలాల్లో ఒక్కొక్క రైతుకు ఒక బస్తా యూరియా చొప్పున కొన్ని సహకార సంఘాలు పంపిణీ చేశాయి . పంటల కోసం తప్పనిసరిగా యూరియా అవసరం. కానీ అధికారులు సరైన విధంగా సరఫరా చేయకపోవడంతో రైతులకు ఆగచాట్లు తప్పడం లేదు. ఎరువుల కోసం గంటల తరబడి ఎదురు చూసిన చివరికి ఒక్కొక్కరికి ఒక్క బస్తా మాత్రమే ఇస్తున్నారు. ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని, అవసరమైన యూరియా ఎరువులను సమృద్ధిగా అందించాలని రైతు సంఘాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయి.

## నేడు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పర్యటన

(మొదటి పేజీ తరువాయి..)

నేడు హుజూర్నగర్, కోదాడ నియోజకవర్గాలలో పర్యటించనున్నారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలను ఆయన చేయనున్నారు. కోదాడలో రూ.5.10 కోట్ల రూపాయలతో నిర్మించే ఇరిగేషన్ డివిజన్ కార్యాలయ నూతన భవన నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేస్తారు. రూ. 54 కోట్లతో కోదాడలో రాజీవ్ శాంతినగర్ ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన చేస్తారు. చిలుకూరు మండలం సీతారాంపురం మెయిన్ రోడ్డు నుండి యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ స్థలం వరకు అప్రోచ్ బీటీ డబుల్ లైన్ రోడ్డు రూ. 10 కోట్లతో నిర్మించనున్నందున ఆయన శంకుస్థాపన చేస్తారు. చింతలపాలెం మండల కేంద్రంలో రూ. 4 కోట్లతో నిర్మించిన కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయ భవనాన్ని ప్రారంభిస్తారు. అదేవిధంగా హుజూర్నగర్ మండలము వేపల సింగారంలో వేపల సింగారం నుండి కందిబండ వరకు బిటి రోడ్డు నిర్మాణానికి గాను 2.31 కోట్లు మంజూరు కావడంతో శంకుస్థాపన చేయనున్నారు. రూ. 6.50 కోట్లతో హుజూర్నగర్ లోని రాజీవ్ గాంధీ విగ్రహం నుండి మోడల్ కాలనీ వరకు డబుల్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు. హుజూర్నగర్ మండలం లక్కవరం గ్రామంలో రూ. 2.20 కోట్లతో లక్కవరం నుండి మగ్దుమ్ నగర్ వరకు బిటి రోడ్డు నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేస్తారు. ఈ మేరకు అధికారులు ఏర్పాట్లు చేశారు. కోదాడ, హుజూర్నగర్ నియోజకవర్గ అభివృద్ధికి కోట్లాది రూపాయల నిధులు మంజూరు చేయించి రెండు నియోజకవర్గాలను అభివృద్ధి పదంలోకి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి నడిపిస్తున్నారు. అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొని విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులు కోరారు.

## సింగరేణి డైరెక్టర్ ఈ అండ్ ఎం గా తిరుమలరావు బాధ్యతల స్వీకరణ

**అభినందనలు తెలిపిన ఛైర్మన్ అండ్ ఎండీ శ్రీ ఎన్. బలరామ్**

**కొత్తగూడెం, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:**

సింగరేణి సంస్థలో డైరెక్టర్ ఈ అండ్ ఎం గా నియమితులైన మోకాళ్ల తిరుమలరావు సోమవారం హైదరాబాద్ సింగరేణి భవన్ లో బాధ్యతలు స్వీకరించారు. ముందుగా ఆయన సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ ను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎండీ ఎన్.బలరామ్ మాట్లాడుతూ.. సంస్థలో ఉత్పత్తి, ఉత్పాదకత పెంపుదలలో ఈ అండ్ ఎం శాఖ ఎంతో కీలకమైన పాత్ర కలిగి ఉందని, ఈ బాధ్యతను సమర్థంగా నిర్వహిస్తూ పూర్తి పని గంటలు యంత్రాలు అందుబాటులో ఉండే విధంగా చూడాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సూచనలతో సింగరేణి వ్యాపార విస్తరణ చర్యలలో భాగంగా పెద్ద ఎత్తున సోలార్, థర్మల్ ప్రాజెక్టులతోపాటు ఇతర రంగాల్లోకి విస్తరిస్తోందని, ఈ ప్రాజెక్టులను విజయవంతంగా పూర్తి చేయడంలో ముఖ్య పాత్ర పోషించాలన్నారు. తనపై నమ్మకం ఉంచి సంస్థలో ఉన్నత స్థానానికి ఎంపిక చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి, సింగరేణి యాజమాన్యానికి మోకాళ్ల తిరుమలరావు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. సంస్థ లక్ష్యాలకు కట్టుబడి ఉత్పత్తి, ఉత్పాదకత పెంపుదలకు తమ శాఖ సమర్థంగా పనిచేసేలా కృషి చేస్తానని పేర్కొన్నారు. 136 ఏళ్ల సింగరేణి చరిత్రలో తొలిసారిగా గిరిజనుల్లోని కోయ తెగ కు చెందిన అధికారికి డైరెక్టర్ బాధ్యతలు అప్పగించడంపై సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోంది.

# భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను మెరుగుపరచాలి

ఐ.ఎఫ్.టి.యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్. జనార్ధన్

**నల్గొండ రూరల్ సెప్టెంబర్ 01, ప్రభాతవార్త:** రాష్ట్రంలో భవన మరియు ఇతర నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని, దరఖాస్తు చేసుకున్న అర్హులైన భవన నిర్మాణ రంగ కార్మికులకు లేబర్ కార్డులను వెంటనే అందించాలని, సంక్షేమ పథకాలను మెరుగు పరచాలని ఐఎఫ్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్. జనార్ధన్, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఆర్జాలబాయిలో ప్రగతిశీల భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం (బి ఓ సి ఐ ఎఫ్ టి యు అనుబంధం) నల గొండ పట్టణ ముఖ్యుల జనరల్ బాడీ సమావేశం బుట్టి సైదులు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఐఎఫ్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్ జనార్ధన్, ప్రగతిశీల భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య లు పాల్గొని మాట్లాడుతూ.. రాష్ట్రంలో లక్షలాది మంది కార్మికులు భవన నిర్మాణ రంగం లో పనిచేస్తున్నారని, వారికి సంక్షేమ బోర్డు ద్వారా అందించాల్సిన సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అందించ కుండా అధికారులు నిరక్ష్యం చేస్తున్నా రని తెలిపారు. భవన నిర్మాణ కార్మికు లకు ఇవ్వాల్సిన పథ కాలను కనీసం లక్ష రూపాయలకు పెంచాలని డిమాండ్ చేశారు. హెల్త్ కార్డులు, బీమా సౌకర్యం కల్పించి వారి పిల్లల చదువులకు అయ్యే ఖర్చులు ప్రభుత్వమే పూర్తిగా భరించాలని కోరారు. సాధారణ మరణానికి ఐదు లక్షలు, ప్రమాద మరణాలకు 10 లక్షల వరకు సంక్షేమ బోర్డు ద్వారా కార్మికులకు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మిక అడ్డాల వద్ద అన్ని రకాల సౌకర్యాలను కల్పించాలని డిమాండ్ చేశారు. వారికి హెల్త్ కార్డులు, పింఛన్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహిళా కార్మికులకు ప్రసూతి సమయంలో ప్రభుత్వమే 150 రోజుల వరకు రోజువారి కూలి చెల్లించాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డుకు కేటాయించిన 6000 కోట్ల రూపాయలను వెంటనే విడుదల చేయాలని, 11 రకాల సంక్షేమ పథకాలను సక్రమంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ జనరల్ బాడీ సమావేశంలో ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బొంగరాల నరసింహ, బొమ్మిడి నగేష్, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు వల్కి శంకర్, తాల్క ఎంకన్న, గోలి మల్లయ్య, చింతపల్లి శ్రీను, గోలి అండాలు, తాలూకా సత్తమ్మ, గాదరి ప్రేమలత, కలమ్మ, చింతపల్లి సాయమ్మ, నీరుడు ఎల్లమ్మ, పెరిక ఎల్లమ్మ, దోనాల ప్రభాకర్ రెడ్డి, నరసింహ, చిలుకూరి ముత్తయ్య, యశోద కనకమ్మ, గోలి నందు, చింతపల్లి రాము, యశోద ముత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.




## నేరాలు-దారుణాలు

## జాతీయ పక్షి నెమలి అప్పగింత

నిడమనూరు ప్రభాతవార్త సెప్టెంబర్1



మండల కేంద్రంలోని నివాసి ఉన్నం ఈశ్వర్ ఇంటి సమీపంలో తిరుగుతున్న జాతీయ పక్షి నెమలి నీ సోమవారం సాయంత్రం నెమలిని గుర్తించి పోలీసులకు సమాచారం ఇవ్వగా నిడమనూరు ఎస్సై ఉప్పు సురేష్ అక్కడికి వెళ్లి ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ విక్రమ్ కు సమాచారం ఇచ్చి వారికి నెమలిని అప్పగించారు.

## కాళేశ్వరం కేసు సిబిఐకి అప్పగించడం సరికాదు: మాజీ ఎమ్మెల్యే భగత్



**హాలియా, ప్రభాతవార్త, సెప్టెంబర్ 1:** కాళేశ్వరం కేసును సిబిఐకి అప్పగించడం సరికాదని, రైతులు యూరియా కోసం ఇబ్బందులు పడుతున్నారని దానిని దృష్టి మళ్లించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇలా చేస్తుందని నాగార్జునసాగర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ విమర్శించారు. సోమవారం హాలియా ప్రధాన సెంటర్లో నాగార్జునసాగర్ నియోజకవర్గ టిఆర్ఎస్ నాయకులతో కలిసి నిరసన తెలియజేసి అనంతరం దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ వరప్రదాయని కాళేశ్వరం ప్రాజెక్టును శాశ్వతంగా మూసేసి నది జలాలను ఆంధ్రకు తరలించేందుకు రేవంత్ కుట్ర చేస్తున్నారని, సిబిఐ కి కాళేశ్వరం అప్పజెప్పడం అంటే పూర్తిగా ప్రాజెక్టును మూసివేయడమేనని అన్నారు. నిన్నటిదాకా సిబిఐ పైన వ్యతిరేకంగా మాట్లాడిన రేవంత్ రెడ్డి ఒక్కరోజులోనే మాట ఎందుకు మార్చారని దీని వెనుక ఉన్న శక్తులు వాటి ఉద్దేశాలు ఏమిటో ప్రజలకు తెలియ చెప్పాలని అన్నారు. బిజెపి, కాంగ్రెస్ కలిసి చేసిన ఈ కుట్రాలను ఎదుర్కోవాలని, కేసీఆర్ పైన చేస్తున్న కుట్ర మాత్రమే కాదని తెలంగాణ నది జలాలను పక్క రాష్ట్రాలకు తరలించి కాళేశ్వరం ఎండబెట్టే ప్రయత్నంలో భాగంగానే జరుగుతుందన్నారు. అనంతరం పోలీసులు వారిని అరెస్టు చేసి స్టేషన్ కు తరలించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుల కూరాకుల వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షులు వడ్డే సతీష్ రెడ్డి, వివిధ మండలాల నాయకులు చెన్ను సుందర్ రెడ్డి, జటావతి రవి నాయక్, పిడిగం నాగయ్య, నల్లగొండ సుధాకర్, సు రభి రాంబాబు, కామెర్ల జానయ్య, జవ్వాజి వెంకటేశం, భిక్షనాయక, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ రెడ్డి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## భద్రత ఏర్పాట్లు పటిష్టంగా ఉండేలా చూడాలని ఏఎస్పికి వినతి

దేవరకొండ, సెప్టెంబర్ 01, ప్రభాతవార్త:




ఈనెల 5వ తేదిన వినాయక నిమజ్జనం ఉన్నందున మున్సిపాలిటీ పరిధిలో ఉన్న అన్ని మండపాల విగ్రహాలు ఒకే మార్గంలో శోభయాత్రలో పాల్గొనేలా చర్యలు తీసుకొని, ఈ ఉత్సవాల నిర్వహణను శాంతయుత వాతా వరణంలో నిర్వహించాలని , అవసరమైన అనుమతులు మంజూరు చేయాలని, భద్రత ఏర్పాట్లు పటిష్టంగా ఉండేలా చూడాలని , ట్రాఫిక్ నియంత్ర ణకు తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తూ, నిమజ్జన కార్య క్రమాలను సజావుగా నిర్వహించడానికి సహకరించాలని కోరుతూ హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో అడిషనల్ ఎస్పీ మోనికకు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఉత్సవ సమితి అధ్యక్షులు బెలిద శ్రీనివాస్, కార్యదర్శి కర్నాటి సురేష్, కోశాధికారి కాసుల శంకర్, తాడిశెట్టి సుదర్శన్, పోలిశెట్టి వెంకటేశ్వర్లు, నేనావత్ రాము, గుండాల అంజయ్య, యలమల్ల గోపీచంద్, నాగయ్య తదితరులు ఉన్నారు,

## నిరుపేదలకు ఆసరాగా సీఎంఆర్ఎఫ్ పథకం

పెద్దవూర సెప్టెంబర్ 1 ప్రభాత వార్త

ఆపద సమయంలో నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఆసరాగా ఉంటుందని హాలియా వ్యవసాయ మార్కెట్ కమిటీ చెర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం పెద్దవూర మండలం లోని బసిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన తుడుం సోమయ్య, ఇటీవల ఆనారోగ్యానికి గురై నల్గొండ లోని హాస్పిటల్ లో శస్త్ర చికిత్స తీసుకున్నారు, వీరి కుటుంబానికి ప్రభుత్వం నుంచి మంజురైన 60 వేల రూపాయల చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉపసర్పంచ్ తుడుం అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.



## యూరియా కష్టాలు తీరేదెలా? స్వచ్ఛందంగా రైతులు ధర్నా!

పిఎసిఎస్ ఆఫీస్ లో సీఈఓ ను నిలదీసిన మహిళ రైతులు



**నిడమనూరు ప్రభాతవార్త సెప్టెంబర్ 1** నిడమనూరు మండల కేంద్రంలోని రైతులు, మహిళా రైతులు నడిరోడ్డుపై ధర్నా నిర్వహించి రోడ్డుకు అడ్డుకట్ట వేశారు. దాదాపు మూడు గంటల పాటు ధర్నా నిర్వహించి రహదారిని దిగ్బంధనం చేశారు యూరియా కష్టాలు పడ్డారు తీరుతాయని ఆందోళనలో పడ్డారు. ఆయకట్టు నాన్ ఆయకట్టు రైతంగం యూరియా కోసం అష్ట కష్టాలు పడ్డారు. అనంతరం మండలంలోని నిడమనూరు వ్యవసాయ సహకార సంఘం ఆదివారం రోజున ఒక్కొక్కరికి టోకెన్ ఇచ్చిన సరిపడా యూరియా లేకపోవడంతో సోమవారం రైతులు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా సమాచారం తెలుసుకున్న ఎస్సై సురేష్, పోలీస్ సిబ్బందితో అక్కడి చేరు కున్నారు ఈరోజు కూడా టోకెన్లు ఇస్తామని . మండల వ్యవసాయ అధికారి ముని కృష్ణయ్య నచ్చ చెప్పడంతో ఆందోళన రైతులు ధర్నా చేస్తున్న రైతులు విరమించారు. ఆ తరువాత నిడమనూరు సహకార సంఘం సీఈఓ బుచ్చల జానయ్య చాంబర్ లోనికి మహిళా రైతులు ఒక్కసారిగా లోనికి వెళ్లి గొడవకు దిగారు. సహకార సంఘం సిబ్బంది మహిళా రైతులకు నచ్చ చెప్పడంతో టోకెన్ల కోసం క్యూ లైన్ లో రైతులు, మహిళా రైతులు పి ఎస్ ఎస్ వద్ద బారులు కట్టి నిలబడ్డారు.

## ధర్నాకు తరలి వెళ్లిన పి ఆర్ టి యు టి ఎస్ శ్రేణులు

**పెద్దవూర సెప్టెంబరు 1 ప్రభాతవార్త** హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ ధర్నా చౌ క్ వద్ద పి ఆర్ టి యు టి ఎస్ పిలుపు మేరకు సీపీస్ విధానానికి వ్యతిరేకంగా తలపెట్టిన మహా ధర్నకు పెద్దవుర మండలం నుండి తరలి వెళ్లిన పి ఆర్ టి యు శ్రేణులు మండలం అధ్యక్షులు ఇరుమాదీ పాపిరెడ్డీ, ప్రధాన కార్యదర్శి దుర్గా ప్రసాద్, మండలం మాజి అధ్యక్షులు వీరారెడ్డీ, రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకట్రాం నాయక్, రాష్ట్ర మహిళా కార్యా దర్శి రూపరెడ్డీ, జిల్లా నాయకులు దేవేందర్, జానారెడ్డి, వెంకట్ రెడ్డీ, కాసం శ్రీనివాస్ నరేందర్, పి రవి, సురేష్ రెడ్డి, కుమార్, సీతారామ్, చంద్రమోళి, జానకిరామ్ రెడ్డీ, శ్రీకాంత్, సంతోష్, శంకర్, కోటేష్, తదితరులు పాల్గొన్నారు.



## యూరియా కోసం రైతులు బారులు..

హాలియా, ప్రభాతవార్త, సెప్టెంబర్ 1:

హాలియాలోని కొత్తపల్లి పిఎసిఎస్ వద్దకు సోమవారం తెల్లవారుజాము నుంచే రైతులు పెద్ద ఎత్తున యూరియా కోసం బారులు తీరారు. కొంతమంది మహిళా రైతుల సైతం యూరియా కోసం వేచి ఇబ్బందులు పడుతున్నారు. సోమవారం సొసైటీ కి వచ్చిన 888 యూరియా బస్తాలను రైతులకు పోలీస్ సమక్షంలో లైన్ లో ఉన్న ప్రతి వ్యక్తికి రెండు బస్తాలు చొప్పున అందజేశారు. హాలియా ప్రధాన కేంద్రం కావడం, అటు వరి ఇటు పత్తి పొలాలకు కావాల్సిన వీడియో కోసం పెద్ద ఎత్తున రైతులు రావడం, కలెక్టర్ ఆదేశాల మేరకు అటు వ్యవసాయ అధికారులు ఇటు సొసైటీ అధికారులు వారి కేటాయించిన యూరియాను పంపిణీ చేస్తున్నారు. యూరియా వస్తుందన్న రోజు కొంతమంది రైతులు రాత్రి వేళల్లో సైతం సొసైటీ వద్దనే నిద్రిస్తున్నారు.

### డాక్యుమెంట్లు పోయినవి

ఏడ బోయిన. మల్లేష్ తండ్రి సత్తయ్య సూర్యాపేట పట్టణంలోని డి మార్ట్ నుండి, తన స్కూటీపై పాత బస్టాండ్ వెళుతుండగా మార్గ మధ్యలో స్కూటీలో ఉన్న ఇంటి లింక్ డాక్యుమెంట్లు నెంబర్ 13673/1999 పోయినవి. దొరికినవారు. 99482 57676 నెంబర్కు సంప్రదించగలరు.

# యూరియా కోసం ఎగబడ్డ రైతులు

## పోలీస్ పహారాలో యూరియా పంపిణీ

*నడిగూడెం, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:*

యూరియా కోసం రైతులు నడిగూడెం ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం ముందు సోమవారం ఉదయం నుండే బారులు తీరారు. 444 బస్తాల యూరియా వచ్చిన విషయం తెలవడంతో ఒక్కసారిగా రైతులు సహకార సంఘం వద్దకు చేరుకున్నారు. క్యూలో గంటల తరబడి నిలబడలేక వరుసలో రైతులు తమ చెప్పులను పెట్టుకున్నారు. ప్రధాన రహదారి రైతులతో నిండిపోయింది. ప్రస్తుతము యూరియా అవసరము ఉండడంతో రైతులు గంటల తరబడి సహకార సంఘం ముందు నిలబడ్డారు. పిఎసిఎస్ లోపలికి చొచ్చుకొని వస్తారేమోనని అధికారులు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలీస్ పహారా నడుమ రైతులకు యూరియా పంపిణీ చేశారు. ఒక్కొక్క రైతుకు ఒక బస్తా యూరియా మాత్రమే అందజేశారు. వచ్చినంత వరకు చాలంటూ తీసుకొని వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. లేకపోతే ఒక బస్తా యూరియా కూడా చేజారి పోతుందని రైతులు తీసుకుని ఇంటి ముఖం పట్టారు. మండలంలో యూరియా కొరత తీవ్రంగా ఉందని రైతుల అవసరాలకు సరిపడా అందజేయాలని నాయకులు కోరుతున్నారు. మండలంలో సహకార సంఘాలకు యూరియా రాగానే మూడు నాలుగు గంటల్లోనే అయిపోతుంది. రైతులు హుటాహుటిన సంఘాల వద్దకు చేరుకుని యూరియా కోసం క్యూ కడుతున్నారు. నడిగూడెం పిఎసిఎస్ ఎదురుగా ప్రధాన రహదారిపై రాకపోకలకు ఇబ్బంది కలగకుండా పోలీసులు తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టారు. తమకు కేటాయించిన మేరకు యూరియాను రైతులకు ఎప్పటికప్పుడు పంపిణీ చేస్తున్నట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి దేవప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా రైతు సంఘం ఆధ్వర్యంలో సహకార సంఘం ముందు ధర్నా చేపట్టారు. సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ మాట్లాడుతూ యూరియా సరఫరా లో ప్రభుత్వాలు విఫలమయ్యాయి అన్నారు. యూరియా కొరత నివారించాలని రైతులకు న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు ఏనుగుల వీరాంజనేయులు అనంతుల కృష్ణయ్య మల్లెల వెంకన్న సీతారామరెడ్డి వెంకటరెడ్డి రాంరెడ్డి వెంకన్న నరసయ్య సీతారాములు తదితరులు పాల్గొన్నారు.





## కే సి గుప్తా ఆశయ సాధనకు కృషి చేయాలి

*కోదాడ, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:*

వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకులు కల్వకుంట్ల చంద్రసేన్ గుప్తా ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వాసవి క్లబ్ అధ్యక్షుడు షేక్ శ్రీనివాసరావు పేర్కొన్నారు. కే సి గుప్తా 106 వ జయంతిని పురస్కరించుకొని సోమవారం పట్టణంలోని హుజూర్నగర్ రోడ్డు లో గల ఆయన విగ్రహానికి వాసవి క్లబ్ బాధ్యులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవా కార్యక్రమాలకు ఆధ్యుడైన కేసి గుప్తా వాసవి క్లబ్స్ ను స్థాపించి అంతర్జాతీయంగా వాసవి క్లబ్ కు గుర్తింపును తెచ్చాడన్నారు. పదుల సంఖ్యలో ప్రారంభమైన వాసవి క్లబ్ లు నేడు జాతీయస్థాయిలో వందలాది వాసవి క్లబ్బులు ఏర్పడ్డాయన్నారు. ఆర్యవైశ్య సోదరులు కేసి గుప్తా ఆశయాలను ఆదర్శంగా తీసుకొని సేవా కార్యక్రమాలలో పాల్గొనాలన్నారు. సేవా కార్యక్రమాలను నిర్వహించడమే ఆయనకు ఇచ్చే ఘన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ కోదాడ కార్యదర్శి పత్తి నరేందర్, కోశాధికారి వెంపటి ప్రసాద్, ఆర్ సి బెలిదే భరత్ కుమార్, డి ఐ చల్లా లక్ష్మీ ృనరసయ్య, డిపిఓ బండారు శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు చుండూరు నాగమల్లేశ్వరరావు, చిత్తలూరి భాస్కరరావు ,గౌరవ సలహాదారులు దేవరశెట్టి శంకర్రావు, సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య ఉపాధ్యక్షులు రాయపూడి వెంకటనారాయణ,తదితరులు పాల్గొన్నారు.




## రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయాలి

*కోదాడ, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:*

రాష్ట్ర ప్రభుత్వం రైతులకు తక్షణమే యూరియా సరఫరా చేసి ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఉపాధ్యక్షులు బొల్లు ప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక ఆర్డీవో కార్యాలయం నందు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి అనంతరం పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఆర్డిఓ సూర్యనారాయణకు అందించారు. రైతులు యూరియా కోసం గంటల తరబడి క్యూ లైన్ లో వేచి ఉన్న యూరియా దొరకడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే తెలంగాణ పట్ల పక్షపాత ధోరణి వీడి యూరియాను సరఫరా చేయాలన్నారు. అదేవిధంగా అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 20000, వేసంగిలో ప్రభుత్వం కొనుగోలు చేసిన సన్నరకం ధాన్యానికి 500 రూపాయలు బోనస్ వెంటనే చెల్లించడంతోపాటు, రెండు లక్షల రూపాయల పైన ఉన్న వ్యవసాయ రుణాలను తక్షి తమైన రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జాతీయ నాయకులు దొడ్డ వెంకటయ్య, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు, మాతంగి ప్రసాద్, గెల్లి పుల్లయ్య, రాజు, భూక్య గోపాల్, నాగేశ్వరరావు, నరసింహారావు, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.



## నిరుపయోగంగా గోపాలమిత్ర భవనం

*నడిగూడెం, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:*

మండలంలోని కరివిరాల గ్రామములో సిపిఎంప్రజా పోరుబాట సర్వే సోమవారం నిర్వహించారు.సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ గోపాలమిత్ర భవనాన్ని సందర్శించి మాట్లాడుతూ మూగజీవాల్ని రక్షి ంచవలసిన గోపాలమిత్ర భవనం నిరుపయోగంగా ఉందన్నారు. గ్రామంలో ఈ భవనాన్ని గత 11 సంవత్సరాలు క్రితం ప్రారంభించగా నేడు నిర్వహణ లేక కంప చెట్లతో అద్వాన స్థితికి చేరిందన్నారు.సంబంధిత అధికారులు వెంటనే స్పందించి కంప చెట్లతో నిండి ఉన్న గోపాలమిత్రని శుభ్రం చేసి మూగజీవాలన్ని కాపాడాలని అన్నారు. పశువులకు వైద్య సేవలు అందించాలన్నారు. స్వంత ఖర్చు పెట్టి ప్రైవేట్ వ్యక్తులతో మూగజీవాలకు వైద్యం చేయించాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. అధికారులు స్పందించి గోపాలమిత్రని ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చూడాలని ప్రజలు కోరుతున్నారని బెల్లంకొండ సత్యనారాయణ అన్నారు.ఎస్సీ కాలనీలో అర్హులందరికీ డబల్ బెడ్ రూమ్ గృహాలు వచ్చేలా న్యాయం చేయాలని కోరారు. ఈ సర్వే లో సిపిఎం మండల కమిటీ సభ్యులు మస్తాన్, శాఖా కార్యదర్శి కేశగాని భద్రయ్య, పుచ్చ అంజయ్య, సతీష్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మొగిలి భద్రమ్మ, భద్రయ్య,చింతలపాటి శ్రీను, వెంకన్న, గురవయ్య, భాష, మండవ శ్రీను,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.






## ఆర్థిక సహాయం అందజేత

*నడిగూడెం, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:*

మండలంలోని రత్నవరం గ్రామానికి చెందిన మొలుగూరి నరసయ్య ఇటీవల కరెంట్ షాక్ కు గురై మృతి చెందారు. గ్రామ మాజీ సర్పంచ్ పగడాల పద్మా ప్రభాకర్ రెడ్డి మృతుని కుటుంబ సభ్యులకు రెండు క్వింటాళ్ల బియ్యము రెండు వేల రూపాయలు నగదు ఆర్థిక సహాయం సోమవారం అందజేశారు. అదేవిధంగా పల్లి సంజీవరెడ్డి 3000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పసుపులేటి వినయ్ వర్ధన్ ,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు రామినీ భూపాల్ రెడ్డి , గ్రామ పెద్ద లు పగడాల శ్రీనివాస్ రెడ్డి , పగడాల చంద్రారెడ్డి ,పగడాల బుచ్చి రెడ్డి ,పగడాల రామకృష్ణ రెడ్డి,రామిని లక్ష్మీ ృ నారాయణ రెడ్డి ,నందిగామ రామారావు , కూరాకుల వెంకటేశ్వర్లు గారు,వెలుగురి లక్ష్మీ ృ నారాయణ లక్ష్మీ ృ నారాయణ గౌడ్, కుంచం నాగేశ్వరరావు, కుంచం బక్కయ, రాజుల కృష్ణమూర్తి ,ఎరగని వీరబాబు,మిరియాల గురుస్వామి ,దేవమని కలకండ సాల్మన్ దాట్ల నాగేశ్వరరావు రాజుల కృష్ణ మూర్తి మొలుగురి ఉపేందర్ మొలుగూరి సైదులు, కాంపాటి ప్రతాప్ కాంపాటి ఉపేందర్ కనకం గోపి, మొలుగూరి రాములు కుటుంబ సభ్యులు పాల్గొనారు.



## అతిథి అధ్యాపక పోస్టుకు దరఖాస్తు చేసుకోవాలి


*కోదాడ, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:*

స్థానిక కె ఆర్ ఆర్ ప్రభుత్వ అటానమస్ డిగ్రీ కళాశా లలో ఖాళీగా ఉన్న కామర్స్ అధ్యాపక పోస్టుకు దరఖాస్తుల ఆహ్వాని స్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ హదసరాణి సోమ వారం ఒక ప్రకటనలో కోరారు. బిసి, ఓసి అభ్యర్థులు సంబంధిత సబ్జెక్టు లో 55 శాతం మార్కులు, ఎస్సీ ఎస్టీ అభ్యర్థు లు 50!! మార్కులు కలిగి, పి హెచ్ డి, నెట్, సెట్ వంటి అద నపు అర్హతలు కలిగి ఉండాలని, వీటితో పాటు బోధన అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఉంటుం దని తెలిపారు. అర్హులైన అభ్య ర్థులు ఈనెల 3వ తేదీ సాయం త్రం 5 గంటల లోపు లోపు దర ఖాస్తులు చేసుకోవాలని, 4వ తేదీ గురువారం దరఖాస్తు చేసిన అభ్యర్థులకు డెమో, ఇంటర్వ్యూ లు నిర్వహించి ఎంపిక చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఇంటర్వ్యూలకు ఒరిజినల్ సర్టిఫికెట్ల తో అభ్యర్థులు హాజరు కావాలని కోరారు.

## సిపిఎస్ రద్దు చేయాలని నిరసన

*నడిగూడెం, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:*

సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరుతూ సోమవారము స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు నిరసన తెలిపారు. పెన్షన్ విద్రోహ దినోత్సవం సందర్భంగా నిరసన తెలుపుతూ నినాదాలు చేశారు. పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కరుణ, ఉపాధ్యాయులు జ్యోతి, శ్రీనివాస్ రెడ్డి, చైతన్య, అరుణ, కల్పన, హారిత, యశోదర తదితరులు పాల్గొన్నారు.



## కంపుకొడుతున్న చెత్తా చెదారాన్ని తొలగించండి మహాప్రభో....

మర్రిగూడ,1సెప్టెంబర్,(ప్రభాతవార్త):



మండలంలోని దామెర భీమనపల్లి గ్రామంలో వాడవాడలా పేరుకుపోయిన చెత్తా చెదారాన్ని తక్షణమే తొలగించి, అంటురోగాలు, విషజ్వరాలు పారదోలేందకు స్థానిక అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు జిల్లా తిరుమలేష్ అధికారులను కోరారు.ఇదే గ్రామంలో ఇప్పటికే పలుమార్లు చెత్త చెదారం పేరుకుపోవడం, నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరించడం అధికారులకు పరిపాటి అయ్యిందన్నారు. ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కంపు కొడుతున్న ప్రజా ఆటంక పనులను అటకపై ఉంచడం ఎంతవరకు సమంజసమని అధికారులపై తిరుమలేష్ ఆగ్రహం వ్యక్తంచేశారు.ఇప్పటికైనా స్పందించనిచో తక్షణం జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## ఎస్వి మార్బుల్స్ సైదులు ఆధ్వర్యంలో అన్నదానం

కొండమల్లేపల్లి, 1సెప్టెంబర్,(ప్రభాతవార్త):



మండల కేంద్రంలోని నల్లగొండ రోడ్డులో ఎస్‌పిఎల్ క్రికెట్ టీం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి గణేష్‌వద్ద ఆదివారం రాత్రి ఎస్‌వి మార్బుల్స్,గ్రానైట్ యజమాని పాల్వాయి సైదులు అంజలి దంపతుల ఆధ్వర్యంలో మాజీ జెడ్పీటిసి సలహాదారుడు పసునూరి యుగేందర్‌రెడ్డి చేతులమీదుగా అన్నదానం నిర్వహించారు.ఈ సందర్భంగా పాల్వాయి సైదులు అంజలి దంపతులను ఎస్‌పిఎల్ క్రికెట్ టీం శ్రీ గణేష్ ఉత్సవ సమితి సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ సమితి సభ్యులు మురళి,కొర్ర నాగరాజు నాయక్,మల్లేష్, యాదగిరి, భక్తులు,తదితరులు పాల్గొన్నారు.

## 3న పట్టుబడిన వాహనాల వేలం

హుజూర్‌నగర్ క్రైమ్,సెప్టెంబర్ 1,(ప్రభాతవార్త):

పలునేరాల్లో హుజూర్‌నగర్ ఎక్సైజ్ పోలీసులకు పట్టుబడిన వాహనాలను ఈ నెల 3 న వేలం వేయనున్నట్లు ఎక్సైజ్ సిఐ నాగార్జునరెడ్డి సోమవారం ప్రకటనలో తెలిపారు.సీజ్ చేసిన 15 వాహనాలు హుజూర్‌నగర్ ఎక్సైజ్‌స్టేషన్ ఆవరణలో జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్ ఆర్. లక్ష్మానాయక్ ఆధ్వర్యంలో వేలం వేయనున్నట్లు,వాహనాల వేలం లో పాల్గొనదల్చిన వారు ఆదే రోజు ఉదయం 9 గంటల వరకు ధరావత్ చెల్లించి వేలం పాటలో పాల్గొనవచ్చని ఎక్సైజ్ సిఐ నాగార్జునరెడ్డి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.


## తాళం వేసిన ఇంట్లో చోరీ

హుజూర్‌నగర్ క్రైమ్,సెప్టెంబర్1,(ప్రభాతవార్త):





తాళం వేసిన ఇంట్లో చోరీ జరిగిన ఘటన సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ మండలం గోపాలపురం గ్రామములో చోటు చేసుకుంది.బాధితుడు పేరూరి భాగ్యరాజు తెలిపిన వివరాల ప్రకారం పుట్టింట్లో ఉన్న తన భార్య ను తీసుకురావడానికి గత నెల 28 న ఇంటికి తాళం వేసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఎర్రగుంట గ్రామంకు వెళ్ళాడు.అత్తవారింటి నుంచి భార్యను తీసుకుని తిరిగి సోమవారం ఇంటికి వచ్చారు.ఇంటికి వచ్చి మెయిన్ డోర్ తీసి ఇంట్లోకి వెళ్ళి చూడగా



బీరువాతాళం పగలగొట్టి ఉంది .బీరువా లోని వస్తువులు అన్నీ చిందర వందరగా పడిఉన్నాయి.ఇంటి వెనుక డోర్ పగలకొట్టి ఉండటంతో ఇంట్లో చోరీ జరిగిందని గుర్తించిన దంపతులు 100 ద్వారా పోలీసులకు సమాచారమిచ్చారు.దీంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు క్లూస్ టీం ను రప్పించి ఆధారాలు సేకరించారు.11 తులాల బంగారు వస్తువులు,20 తులాల వెండి వస్తువులు,5 లక్షల రూపాయాల నగదు చోరీకి గురైనట్లు బాధితుడు తెలిపారు.బాధితుడు భాగ్యరాజు ఫిర్యాదు మేరకు బంగారు ఆభరణాలు,హారము,నల్లపూసల త్రాడు, పుస్తెలతాడు, మూడు ఉంగరాలు, వెండి కాళ్ళ పట్టీలు, కడియాలు, కుందులు, ఒక వెండి ప్లేటు కొంత డబ్బు చోరీకి గురైందని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మోహన్‌బాబు తెలిపారు.

## ఘనంగా గణపతిస్వామివారికి అభిషేకములు, అర్చనలు

మేళ్లచెరువు సెప్టెంబర్ 1 ప్రభాతవార్త



స్థానిక శ్రీవాసవి భవన్‌లో సోమవారం శ్రీగణపతిస్వామివారి నవరాత్రుల ఉత్సవ కార్యక్రమాలలో 6వరోజు భాగంగా పాలాభిషేకములు, సహస్రనామ అ ర్చనలు, శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారికి, శివపార్వతులకు అష్టోత్తర శతనామ అర్చనలు, మంగళ హారతులు, దైవనామ స్మరణ భజనలు, కీర్తన లు, అన్నప్రసాద వితరణ అనేక పూజా కార్యక్రమాలు అత్యంత ఘనంగా జరిగాయి. తవ్వ ధనుంజయ గీత, బొడ్డు మల్లికార్జున్‌రావు అనూష పీటలపై ఆశీనులు కాగా వివిధ పూజా కార్యక్రమాలను వేద పండితులు సుదర్శనం ప్రసాదాచార్యులు జరిపించారు. మండలంలోని అన్ని దేవాలయాలలో, అన్ని గ్రామాలలో, పరిశ్రమ కాలనీలలో 6వ రోజు గణపతిస్వామివారి నవరాత్రుల ఉత్సవములు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కొంకపా క రాధాకృష్ణమూర్తిశర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ,మోహన కృష్ణమాచార్యులు,నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదా చార్యులు,చెట్లూరి వాసుదేవాచార్యులు,బట్టర్ శేషు,స్వర్ణ యాజివెంకట నారాయణ, వామదేవ శివాచార్య,మారేపల్లి పవన్‌కుమారా చార్యులు భారీ సంఖ్యలో భ క్తులు పాల్గొన్నారు.

## కందిబండలో యూరియా కోసం రైతుల ఆందోళన



మేళ్లచెరువు సెప్టెంబర్ 1 ప్రభాతవార్త

మండలంలోని కందిబండ గ్రామంలో సోమవారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్ద వందలాది మంది రైతులు తమ వరిపొలాలకు యూరియా కావాలని, వెంటనే సరఫరా చేయాలని జిల్లా అధికారులతో మాట్లాడి యూరియా తెప్పించాలని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సంఘ కార్యదర్శి బాలెబోయిన పవన్‌కల్యాణ్ మాట్లాడుతూ సుమారుగా 230 బస్తాల యూరియాను నేడు మీకు పంపిణీ చేశామని, యుద్ధప్రాతిపదికన సాధ్యమైనంత త్వరలో 60 టన్నుల యూరియా కందిబండ సహకార సంఘానికి సరఫరా చేయాలని జిల్లా అధికారులను కోరామని రైతులందరికీ నచ్చజెప్పా రు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, అధిక సంఖ్యలో రైతులు, సహకార సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

## కాళేశ్వరంపై ప్రభుత్వం కుట్ర పూరిత వైఖరి

చింతలపాలెం (ప్రభాత వార్త) సెప్టెంబర్ 1:



కాళేశ్వరంపై కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర పూరితంగా వ్యవహరిస్తుందని మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు మదిర సత్యనారాయణ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ సాగు, తాగు నీటి అవసరాలు తీర్చిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంబి ఆర్ ఎస్ పార్టీపై తప్పుడు ప్రచారాలు మానుకొని, రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంపై దృష్టి ఉంచాలన్నారు. తెలంగాణకు కాళేశ్వరం ప్రాజెక్టు వర ప్రదాయిని అని మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ వైసినాయకులు ఎంపీపీ శ్రీనివాసరావు, మాజీ మండల అధ్యక్షుడు వెంకటరెడ్డి, నాయకులు రామకోటిరెడ్డి, శేషు, మైబలి, శ్రీను, లాలయ్య, ఉపేందర్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## కోతుల దాడిలో వ్యక్తికి తీవ్ర గాయాలు

హుజూర్ నగర్ రూరల్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:



పశువుల కొట్టం శుభ్రం చేస్తున్న ఓ వ్యక్తి పై కోతులు దాడి చేసిన సంఘటన హుజూర్ నగర్ మండలం అమరవరం గ్రామంలో సోమవారం ఉదయం జరిగింది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన వీరబోయిన వెంకన్న పశువుల కొట్టం శుభ్రం చేస్తుండగా ఒక్కసారిగా ఆయన పై కోతుల దండు దాడి చేశాయి. దీంతో రెండు కాళ్లకు తీవ్రగాయాలయ్యాయి. వెంకన్న కేకలు వేయడంతో స్థానిక యువకులు ఏకమై కోతులను చెదరగొట్టడంతో వెంకన్న ప్రమాదం నుంచి బయటపడ్డాడు. గాయపడిన వెంకన్నను కుటుంబ సభ్యులు హుజూర్ నగర్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అయితే చాలా కాలంగా గ్రామంలో కోతుల సమస్య అధికంగా ఉందని ,వీధుల్లో ఆడుకుంటున్న చిన్నారులను,స్కూల్ కు వెలుతున్న విద్యార్ధులను గాయపరుస్తున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పొలాలకు వెళ్ళే రైతులు, వ్యవసాయకూలీల పై కూడా కోతుల దాడి చేస్తున్న ఘటనలు పలుమార్లు జరిగాయని గ్రామపంచాయతీ,అటవీ శాఖ అధికారులు కోతులను పట్టుకొని అడవిలో వదిలి వేసి కోతుల బెడదను నివారించాలని కోరుతున్నారు.

## బిసి సంఘాల పోరాటంతోనే రిజర్వేషన్ల అమలు



హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 1 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా బిసి హక్కుల సాధన సమితి చేసిన ఉద్యమాలు, పోరాటాల ఫలితమే నేడు స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రభుత్వం 42శాతం రిజర్వేషన్ అమలు చేస్తుందని బిసి హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనుంజయనాయుడు అన్నారు. సోమవారంహుజూర్‌నగర్ నియోజకవర్గకేంద్రంలో ఆయన బిసి ముఖ్య నాయకులతో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ 33 జిల్లాల్లో, 600 మండలాల్లో సంఘం ఆధ్వర్యంలో బిసి హక్కుల కోసం, రాజ్యాధికారం కోసం నిరసనలు, ఆందోళనలు, రౌండ్ టేబుల్ సదస్సులు నిర్వహించి ప్రభుత్వానికి బిసి ఉద్యమ శక్తిని చాటి నేడు రిజర్వేషన్లను పొందేందుకు అడుగులు వేస్తున్నామని హర్షం వ్యక్తం చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం బిసిలకుఅన్యాయం చేయడమే గాకుండా నేడు స్థానిక సంస్థల ఎన్నికలలో రిజర్వేషన్లకు మద్దతు తెలపకపోవడం అన్యాయమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కామారె డ్డి బిసి డిక్లరేషన్ అమలు చేయడం సంతోషకరమైన నిర్ణయమని బిసి సంఘం తరపున సిఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. బిసి నినాదాలతో పదవులు పొంది కోట్లాది రూపాయలు సంపాదించిన నేతలు కళ్ళు తెరిచి బిసి వర్గాల హక్కుల సాధనలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎల్లావుల రాములు,నాయకులు జడ శ్రీనివాస్,అశోక్, పసుపులేటి సోమయ్య,శ్రీనివాస్, జక్కుల రమణ,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలి

హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 1 ప్రభాతవార్త



దేశ ప్రధానమంత్రి నరేంద్రమోడీ కుటుంబాన్ని వారి మాతృమూర్తిని అవమానించే విధంగా మాట్లాడిన కాంగ్రెస్ జాతీయనేత, ఎంపి రాహుల్ గాంధీ నరేంద్ర మోడీ కుటుంబానికి క్షమాపణలు చెప్పాలని బిజెపి పట్టణ పార్టీ అధ్యక్షుడు కొండా హరీష్‌గౌడ్ డిమాండ్ చేశారు. సోమవారం బిజెపి పార్టీ ఆధ్వర్యంలో హుజూర్‌నగర్ పట్టణంలో నరేంద్ర మోడీపై చేసిన విమర్శలను నిరసిస్తూ రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దగ్ధం చేసి అనంతరం ఆయన మాట్లాడుతూ రాహుల్‌గాంధీవారి పార్టీ నేతలు నరేంద్ర మోడీ కుటుంబంపై వ్యక్తిగత విమర్శలు చేయడం సరైన పద్ధతికాదని అన్నారు. మహిళల పట్ల ఒక జాతీ య నాయకుడు మాట్లాడవలసిన మాటలు కావని వెంటనే దేశంలోని మహిళలందరికీ రాహుల్ గాంధీ క్షమాపణలు చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు దేనుమకొండ రామరాజు,ఇంటి రవి,మేళ్లచెరువు లక్ష్మణ్,గుండా గోపి,పైడిమర్రి విజయ్,కంటు నాగరాజు,బల్వంత్‌సింగ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# ప్రజాసమస్యలు పరిష్కరించాలి




**గట్టుప్పల్,1సెప్టెంబర్,ప్రభాతవార్త:** గ్రామాలలో నెలకొన్న ప్రజా సమస్యలను పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బండ శ్రీశైలం అన్నారు.సోమవారం ఎంపిడివో కార్యాలయంముందు సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 7 గ్రామపంచా యతీలలో 70వార్డులలో సిసిరోడ్లు, మురికికాలువలు నూతనంగా నిర్మించాలని, విషజ్వరాలు రాకుండా దోమలమందు స్ప్రే చేయాలన్నారు.అదేవిదంగా గ్రామాలలో మెడికల్ క్యాంపులు నిర్వహించి పేదలకు వైద్యం అందించాలని కోరారు.గ్రామాలకు లింకురోడ్లకు నిధులు మంజూరు చేసి రవాణా సౌకర్యం కల్పించాలని,గతంలో నడిచిన పల్లెవెలుగు బస్సుల సౌకర్యాన్ని అన్ని గ్రామాలకు కల్పించాలని కోరారు.ఆయా వార్డుల్లో వీధిలైట్లు ,అర్హులందరికీ ఫించన్లపెంపు,రైతులందరికీ యూరియా అందించాలని అన్నారు. మండల కేంద్రంలో ప్రభుత్వం కొనుగోలుచేసిన 12ఎకరాల భూమి అర్హులైన నిరుపేదలకు పంచాలని, అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు,త్రాగు నీటి సరఫరా, నూతన విద్యుత్ స్తంభాల ఏర్పాటు,తదితర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మండల కార్యదర్శి కర్నాటి మల్లేశం, జిల్లా నాయకులు చాపల మారయ్య,మండల కమిటీ సభ్యులు కర్నాటి సుధాకర్,అచ్చిని శ్రీనివాస్,కర్నాటి వెంకటేశం, పరుసగొని యాదగిరి,ఒల్లూరు శ్రీశైలం,ఖమ్మం రాములు,పెదగాని నరసింహ,రావుల నరసింహ, ఖమ్మం రాములమ్మ,నాయకులు ఎండి రబ్బాని,విశ్వనాథ, ముసుకు బుచ్చిరెడ్డి, విశ్వనాథం, కట్ట యాదగిరి,కర్నాటి యాదయ్య, పసుపుల చెన్నయ్య,రాములుచదుబ్బాక శంకరయ్య, బొబ్బలి చంద్రయ్య,తదితరులు పాల్గొన్నారు.

# గాంధీజీ ఫౌండేషన్‌సేవలు అమోఘం



**చండూరు,1సెప్టెంబర్,ప్రభాతవార్త:** రెండు సంవత్సరాలవరకు ప్రతి నెల 30మంది నిరుపేదలకు ఒక్కొక్కరికి వెయ్యిరూపాయల విలువచేసే నిత్యావసర సరుకులను పంపిణీ చేయాలనే లక్ష్యంతో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డా.కోడి శ్రీనివాసులు 2024 జనవరి 1న గాంధీజీ ఫౌండేషన్‌ను ప్రారంభించారు.నాటినుండి ప్రతి నెల 1వతారీఖున నిరుపేదలకు నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నారు.ఇందులోభాగంగా సోమవారం గాంధీజీ విద్యాసంస్థల యందు 21వనెల నిత్యావసర సరుకులను నిరుపేదలకు పంపిణీ చేశారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తహసీల్దార్ కె.చంద్రశేఖర్ హాజరై మాట్లాడుతూ సమాజంలో పేదలకు సహాయం చేయాలనే ఉద్దేశంతో ఒక స్పష్టతతో 30మంది నిరుపేదలను ఎంపిక చేసుకుని వారికి నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు.పని చేయడానికి శక్తిలేని,కుమారులు,కూతుళ్ల లేని ఒంటరి మహిళలే ఎక్కువగా ఉండటం గమనించానని,వీళ్లందరికీ కోడి శ్రీనివాసులు పెద్ద కొడుకులా వ్యవహరిస్తూ ఉన్నారని అన్నారు.గాంధీజి ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాసులు మాట్లాడుతూ తమ ఫౌండేషన్ 21నెలలుగా 6లక్షల రూపాయల నిత్యావసర సరుకులను పంపిణీ చేయడతోపాటు,ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను, వేసవికాలంలో చలివేంద్రం,చనిపోయిన పేద కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని చేస్తూ వస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థ డైరెక్టర్ సరికొండ వెంకన్న,ఇన్చార్జ ప్రిన్సిపల్ పులిపాటి రాధికచశ్రీజన్,కందుల కృష్ణయ్య,ఋషిపాక యాదగిరి,బోడ విజయ్,గోపి,తదితరులు పాల్గొన్నారు.

# కళాబృందానికి టీ షర్టుల పంపిణి




**మర్రిగూడ,1సెప్టెంబర్,ప్రభాతవార్త:** సిపిఐ ఆధ్వర్యంలో కిరణ్ కళాబృందానికి కుదాభక్షుపల్లి గ్రామంలో సోమవారం టీషర్టులను పంపిణి చేశారు.ఈ సందర్భంగా సీనియర్ నాయకులు కామ్రేడ్ మాదాసు సత్యంగౌడ్,ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు బూడిద సురేష్‌లు మాట్లాడుతూ కళ కళకోసం కాదని,ప్రజలకోసమన్నారు.భారత స్వాతంత్ర్య ఉధ్యమంతోపాటు మలిదశ తెలంగాణ ఉధ్యమంలో పాట కళా ప్రముఖ పాత్ర పోషించిందని,పాట లేకుంటే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలేదన్నారు.అణగారిన ప్రజల రక్షణకు వారి హక్కులకోసం ముందు పాట ఉండి నడిపించిందని ,మాజవ సమాజం ఉన్నంతవరరకు సమాజ మార్పుకోసం పాట ముఖ్యమైన పాత్రపోషిస్తుందని అన్నారు.కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలని,వారి కుటుంబాలను తెలంగాణ ప్రభుత్వం ఆర్థిక అభివృద్ధికి రుణాలు అందించి తోడ్పడాలని కోరారు.ఈ సమాజ మార్పుకు పాట ముందుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ గ్రామశాఖ కార్యదర్శి మేతరి యాదయ్య,ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి ఇస్కిళ్ల మహేందర్,సహాయ కార్యదర్శి యాట యాదగిరి,సీనియర్ నాయకులు పున్నం లక్ష్మయ్య,ఎరజాల మహేందర్,పొట్ట గిరి,జంగిలి వెంకన్న,సిరిసాల రామలింగం,బట్టు నాగేష్,బూడిద భూమయ్య,తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛంద సంస్థల సేవలు అభినందనీయం




**చింతపల్లి,1సెప్టెంబర్,ప్రభాతవార్త:** పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషికి తోడు స్వచ్ఛంద సంస్థలుసైతం ముందుకు రావడం అభినందనీయమని విటినగర్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు,కాంప్లెక్స్ హెడ్మాస్టర్ మునిని కృష్ణమ్మ అన్నారు.సోమవారం పల్‌టెక్,పల్‌రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని వెంకటేశ్వర నగర్,కురుమేడు, తీదేడు,కురంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ఎనిమిదవ తరగతి విద్యార్థుల స్కాలర్‌షిప్ పరీక్షల మెటీరియల్‌ను ఫౌండేషన్ చైర్మన్ పల్‌రెడ్డి రాంరెడ్డి విద్యార్థులకు పంపిణి చేశారు.అదేవిదంగా కుర్మపల్లి,పోలేపల్లి ప్రాథమిక పాఠశాలల్లో గురుకుల పాఠశాల విద్యార్థులకు 5వ తరగతికి సంబంధించిన మెటీరియల్‌ను పంపిణి చేశారు.ఈ సందర్భంగా కృష్ణమ్మ మాట్లాడుతూ దాతల చేయూతను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని,మంచి ఫలితాలతో ఉన్నతిని సాధించాలని పిలుపునిచ్చారు.ఫౌండేషన్‌వారికి చింతపల్లి ఉపాధ్యాయ మండలశాఖ పక్షాన కృతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ డైరెక్టర్ పల్‌రెడ్డి నర్సింహారెడ్డి,వివిద పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మిక నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

**మర్రిగూడ,1సెప్టెంబర్,ప్రభాతవార్త:** తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్స్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో మర్రిగూడ మండల కేంద్రంలో భవన నిర్మాణ కార్మికుల రెండవ మహాసభ ఏర్పుల లింగస్వామి ఆధ్యక్షతన సోమవారం జరిగింది.ఈ సభలో జిల్లా సహాయ కార్యదర్శి వరికుప్పల ముత్యాలు హాజరై మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాటం చేసేది సిఐటియు సంఘమని అన్నారు.లేబర్ కార్డుల విషయంలో,నూతనంగా తీసుకునే కార్డుల సమస్యలపైగానీ కార్మికులకు అందేవిదంగా చూడాలని వివిద సమస్యలను యూనియన్‌ద్వారా పరిష్కారం చేసుకోవాలని ఆయన అన్నారు. అనంతరం భవన నిర్మాణ కార్మిక సంఘం సిఐటియు మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షునిగా ఏర్పుల లింగస్వామి, ప్రధాన కార్యదర్శిగా ఏర్పుల యాదయ్య, ఉపాధ్యక్షుడుగా ఎండి ఖాసిం, కోశాధికారిగా యాచారం మల్లేష్,సహాయ కార్యదర్శిగా యాచారం రమేష్‌లను ఎన్నుకున్నారు.




## 29వ వార్షికోత్సవ సంచిక ఆవిష్కరణ



**గట్టుప్పల్,1సెప్టెంబర్,ప్రభాతవార్త:** గట్టుప్పల్ మండల ఎస్ఐ ఎం.సంజీవరెడ్డి 29వ వార్షికోత్సవ సంచికను సోమవారం ఆవిష్కరణ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో అవగాహన పెంచేవిదంగా ప్రత్యేక సంచికలు వెలువడడం అభినందనీయమని పేర్కొన్నారు.ప్రజల సమస్యలు,సాంస్కృతిక అంశాలు ,సామాజిక విషయాలు విస్తృతంగా ప్రచురిస్తూ స్థానిక స్థాయిలో మంచి జర్నలిజం కొనసాగాలని సూచించారు.ఈ ఆవిష్కరణ కార్యమ్రంలో గట్టుప్పుల్ ఏఎస్ఐ అంజయ్య,కానిస్టేబుల్ సతీష్,గుర్రం నరసింహ,కొప్పు సంజీవ,స్థానిక పెద్దలు,జర్నలిస్టులు,యువకులు పాల్గొన్నారు.

## పురుగులమందు తాగి వ్యక్తి ఆత్మహత్య



**మర్రిగూడ,1సెప్టెంబర్,ప్రభాతవార్త:** పురుగులమందు తాగి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మర్రిగూడ మండలంలోని రామిరెడ్డిపల్లి గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రామిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన జంపాల తిరుపతయ్య(47) అదే గ్రామంలో హెయిర్ కటింగ్ షాపును నడుపుతూ జీవనం సాగిస్తున్నాడని,గత కొంతకాలంగా ఆర్థిక ఇబ్బందులతో మనోవేధనతో,అనారోగ్యంతో బాధపడుతున్నట్లు తెలిపారు.ఈ క్రమంలో కుటుంబ పోషణభారంతో పురుగులమందు సేవించి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. మృతుడి భార్య విజయ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని దేవరకొండ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ ఎం.కృష్ణారెడ్డి తెలిపారు.

## బాల్య మిత్రుల ఆర్థిక సహాయం



**మర్రిగూడ,1సెప్టెంబర్,ప్రభాతవార్త:** మర్రిగూడ మండలం శివన్నగూడెం గ్రామానికి చెందిన బల్లెం అబ్బయ్య స్వరూపల పెద్ద కుమారుడు ప్రణయ్(11) తలసేమియా వ్యాధితో బాధపుడుతతూ ఎంఎన్జీయన్ హాస్పిటల్‌లో ఆపరేషన్ విఫలం కావడంతో శనివారం రాత్రి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.కాగా ప్రణయ్ మరణ వార్త తెలుసుకున్న బల్లం అబ్బయ్య బాల్యమిత్రులు,గ్రామ పెద్దలు తీవ్ర విషాధంలో మునిగిపోయారు.అబ్బయ్య బాల్యమిత్రులు ముందుకు వచ్చి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు.బల్లెం అబ్బయ్య స్వరూపల కుమార్తె బల్లెం ప్రవళిక పేరుమీద యూనియన్ బ్యాంకులో రూ.16వేలు డిపాజిట్ చేశారు.ఈ సందర్భంగా మిత్రులు మాట్లాడుతూ ఎవరైనా ముందకు వచ్చి కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు.ఆర్థిక సహాయం అందించిన కార్యక్రమంలో బాల్యమిత్రులు,గ్రామ పెద్దలు,కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యలను పరిష్కరించాలని వినతి

**చిట్యాల, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త**

స్థానిక సంస్థల ఎన్నికలు జరుగక,ప్రజా సమస్యలు పరిష్కరించడంలో పాలక ప్రభుత్వాలు విఫలమయ్యాయని సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి విమర్శించారు. చిట్యాల మండల కేంద్రంలో సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం నాడు ప్రజా సమస్యల పరిష్కారం కోసం తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గ్రామాలలో సర్పంచులు ఎంపీటీసీ మెంబర్లు లేకపోవడం వలన స్పెషల్ ఆఫీసర్ల పాలనలో అభివృద్ధి కుంటుపడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇండ్లు, ఇళ్ల స్థలాలు, డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం, పేదలు ఎదురుచూస్తున్నారని,పిలాయిపల్లి, ధర్మారెడ్డి పల్లి,ఉదయ సముద్రం వంటి సాగు నీటి ప్రాజెక్టుల నిర్మాణం పనులు పూర్తి చేసి, వివిధ గ్రామాల లోని చెరువులు, కుంటలు నీటి తో నింపి రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్లు గుంటలు పడి ప్రజల రవాణా వ్యవస్థ దెబ్బ తిన్నందున రోడ్లకు తగిన నిధులు కేటాయించాలని కోరారు.చాలా ఇండ్ల మీది నుండి 11కే వి కరెంటు వైర్లు పోయి ప్రమాదకరం గా ఉన్నాయని, వాటిని వెంటనే మార్చాలని అన్నారు.



ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వం పని చేయాలని అన్నారు. ప్రజల మౌలిక సదుపాయాలు కల్పించక పోతే, భవిష్యత్తులో అన్ని వర్గాల ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేయవలసి వస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య,మల్లం మహేష్,జిట్ట సరోజ, మండల పార్టీ నాయకులు అరూరి శ్రీను, బొబ్బిలి సుధాకర్ రెడ్డి, పంది నరేష్, ఐతరాజు యాదయ్య, మెట్టు నర్సింహా, కోనేటి రాములు, కందగట్ల గణేష్,లడే రాములు, కల్లూరి కుమార స్వామి,జిట్ట స్వామి , గుడిసె లక్ష్మీనారాయణ, అక్కెనపల్లి నాగయ్య, పాలమాకుల అర్జున్, వడ్డేపల్లి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కరించాలని సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా

**కట్టంగూర్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త,**



గ్రామాలలో నెలకొన్న ప్రజా సమస్యలను పరిష్కరించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గంజి మురళీధర్, కట్టంగూరు మండల కార్యదర్శి పెంజర్ల సైదులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం మండల తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని 22 గ్రామ పంచాయతీలలో మురికి కాలువలు మురికితో పేరుకుపోయినవని, శుభ్రం చేయాలని విష జ్వరాలు రాకుండా దోమల మందులు స్ప్రే చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సీజనల్ విష జ్వరాలు వస్తున్న సందర్భంగా గ్రామాలలో మెడికల్ క్యాంపులు నిర్వహించి పేదలకు వైద్యం అందించాలని కోరారు. అదేవిధంగా గ్రామాలకు గ్రామాలకు లింకు రోడ్లు నిధులు మంజూరు చేసి గుంతల మాయంగా ఉన్న బీటీ రోడ్లను మరమ్మతులు చేయించి రవాణా సౌకర్యం కల్పించాలని గతంలో నడిచిన పల్లె వెలుగు బస్సులు అన్ని గ్రామాలు నడిపించాలని కోరారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని మండల డిప్యూటీ తాసిల్దార్ ఫ్రాంక్లిన్ ఆల్బర్ట్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు చిలుమల రామస్వామి, జాల ఆంజనేయులు, శాఖ కార్యదర్శి గడపాటి సుధాకర్, పెంజర్ల కృష్ణ, మాజీ సర్పంచ్ రెడ మల్ల బిక్షం , చిలుముల కృష్ణయ్య, ఊట్కూరు శ్రీను, నంద్యాల అంతి రెడ్డి, చింత ఎల్లయ్య, చెర్క యాదగిరి, పన్నాల సర్వయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్రవంతిని పరామర్శించిన ఉషయ్య,నాయకులు

**నార్కెట్పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 1**



అనారోగ్యంతో బాధపడుతూ ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న కొండపాక గూడెం కాంగ్రెస్ పార్టీ మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు మామిడి సుధాకర్ రెడ్డి సతీమణి మామిడి స్రవంతిని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బత్తుల ఊషయ్య గౌడ్ సోమవారం వారణాసి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు జీడిమడ్ల చలపతి రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ సామ అంజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జనం చేయాలి : ఎస్సై మునుగోటి రవీందర్

**కట్టంగూర్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త,**



గణేష్ ఉత్సవ సమితి నిర్వాహకులు గణేష్ నిమజ్జనాన్ని ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని కట్టంగూర్ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ మునుగోటి రవీందర్ పేర్కొన్నారు. మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ వినాయకుడిని మండపం నుంచి వాహనం ఎక్కించేటప్పుడు కరెంటు తీగలు లేకుండా చూసుకోవాలని, గణేష్ ని ఎక్కించిన వాహనం ఎట్టి పరిస్థితుల్లో రివర్స్ తీయవద్దన్నారు. ఒకవేళ రివర్స్ చేయవలసి వస్తే వెనుక నిర్వాహ కమిటీ సభ్యులు ఉండే విధంగా చూసుకోవాలన్నారు. వాహన డ్రైవర్ ఆరోగ్య కండిషన్ పై దృష్టి పెట్టాలని, మద్యం సేవించి వాహనం నడిపిన వాహన డ్రైవర్ పై చట్టరీత్యా చర్య తీసుకోవడం జరుగుతుందన్నారు. ఊరేగింపు వాహనం మీ మీ గల్లీలలో వాహనం వచ్చినప్పుడు చిన్నపిల్లలు వాహనం వెంబడి లేకుండా చూసుకోవాలని ఎస్సై సూచించారు. పెద్ద వినాయకుళ్ళు బయలుదేరేముందు స్థానిక పిఎస్ నందు సమాచారం అందించాలని, వినాయకుడు నిమజ్జనం చేసేటప్పుడు క్రమ పద్ధతిలో రావాలన్నారు. నిమజ్జనం సమయంలో స్థానిక ప్రభుత్వ అధికారుల సూచనల మేరకు నిమజ్జనం చేయాలని, క్రేన్ ఆపరేటర్ల సాయం తీసుకుని గణేశుని ఎక్కించిన తర్వాత క్రేన్ కు దూరంగా ఉండాలన్నారు. మీసేవకై ఉన్న పోలీస్ సోదరుల సలహాలు సూచనలు మేరకు ప్రశాంతమైన వాతావరణంలో నిమజ్జన కార్యక్రమం జరుపుకోవాలని ఎస్సై రవీందర్ సూచించారు.

# నవయువ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా గణేష్ ఉత్సవాలు



**చిట్యాల, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త** పట్టణ కేంద్రానికి చెందిన తెలంగాణ మలిదశ ఉద్యమ కారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కూనూరు సంజయ్ దాస్ గౌడ్, సాత్విక దంపతులు కూతురు క్రీనికార జిల్లాలోని ఖుదబక్షపల్లి గ్రామంలో నవయుగ యూత్ ఆధ్వర్యంలో జరుగుతున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. గత మూడు సంవత్సరాలు గణేష్ విగ్రహాన్ని యూత్ సభ్యులకు అందజేస్తున్న ఉద్యమ నేత సంజయ్ దాస్ గౌడ్ దంపతులను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పందుల పండు గౌడ్, పాలకూర యాదయ, పల్లె మహేందర్, అయితగోని జంగయ్య, పాలకూర వెంకటేష్, మాధగోని స్వామి, సిరాగోని వెంకటేష్, బుర్రకళ లింగం,పాలకూర నవీన్, ఎరజాల జాగనాథ్, బోయపల్లి మహేష్, గోల్కొండ శివ, కారింగు రమేష్,ఎరజాల గోపాలకృష్ణ, బుచ్చుల మహేందర్, పందుల నవీన్, గోల్కొండ సాయి, పందుల ప్రవీణ్, గోల్కొండ ప్రవీణ్, పందుల బన్నీ,కారింగు మహేష్ తదితరులు ఉన్నారు.




# కట్టంగూర్ మండల తహశీల్దార్ గా పుష్పలత

**కట్టంగూర్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త,**



కట్టంగూర్ మండల తహశీల్దారుగా ఏ. పుష్పలత సోమవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన పుష్పలత ఇప్పటివరకు నల్లగొండ జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ లోని ల్యాండ్ ఎక్విజేషన్ విభాగంలో పనిచేశారు. కాగా ఇప్పటివరకు నకిరేకల్ తహసిల్దార్ యాదగిరి ఇన్చార్జిగా ఉన్న విషయం విదితమే. ఈ సందర్భంగా నూతన తహసిల్దార్ పుష్పలత మాట్లాడుతూ రెవెన్యూ సమస్యల పరిష్కారానికి రైతులు మధ్యవర్తులను సంప్రదించకుండా నేరుగా దరఖాస్తులు చేసుకుని పరిష్కరించుకోవాలని సూచించారు. అక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా డీటీ ఫ్రాంక్లిన్ ఆల్బట్, కార్యాలయ సిబ్బంది నూతన తహసీల్దార్ కు శుభాకాంక్షలు తెలిపారు.

# ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దహనం

**నార్కెట్పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 1** కాలేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ చేస్తున్న దుష్ప్రచారాన్ని నిరసిస్తూ మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, మాజీ ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు భారీ స్థాయిలో రాష్ట్ర రోకో చేపట్టారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు.సుమారు గంటసేపు పాటు సాగిన ఈ ఆందోళనలో బిఆర్ఎస్ కార్యకర్తలు రేవంత్ రెడ్డి కక్షపూరిత వైఖరిని తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా రేగట్టే మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన కాలేశ్వరం ప్రాజెక్టుపై నిరాధార ఆరోపణలు చేయడం కాంగ్రెస్ అసలైన దురుద్దేశ్యాన్ని బయట పెడుతోందని విమర్శించారు.ప్రాజెక్టు ద్వారా కోట్ల మంది రైతులకు, ప్రజలకు మేలు జరుగుతుందని, ఆ మేలును చూడలేకనే కుట్రపూరిత రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు.కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు వంటి ప్రజాహిత నేతలపై తప్పుడు ఆరోపణలు మోపడం అప్రజాస్వామిక చర్య అని ఎండగట్టారు.సత్యాన్ని ప్రజల ముందు దాచలేమని, కాలేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు జీవనాడి అని మరోసారి ఘోషించారు.ఈ విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం సీబీఐ విచారణ పేరిట భయపెట్టే ప్రయత్నం చేసినా ప్రజల మద్దతుతో తాము వెనక్కి తగ్గబోమని స్పష్టం చేశారు.తెలంగాణ ప్రజలతో, రైతులతో, కార్మికులతో కలిసి బృహత్తర ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ప్రజాస్వామ్యంలో ప్రజల శక్తి కంటే గొప్పది లేదని గుర్తు చేస్తూ, ప్రతి కుట్రకూ ప్రతిప్రశ్న చేస్తామని సంకల్పించారు.రేవంత్ రెడ్డి పాలనలో తెలంగాణలో అభివృద్ధి ఆగిపోతోందని, ఆగిపోతున్న అభివృద్ధిని మళ్లీ దూసుకుపోవడానికి బిఆర్ఎస్ కదలికలు విప్లవంలా మారు తాయని వ్యాఖ్యానించారు.ప్రజల కష్టాలు, రైతుల కన్నీళ్లు, విద్యార్థుల కలలు ఇవన్నీ కాంగ్రెస్ కుతంత్రాలకు బలికాకుండా రక్షిం చేందుకు తాము కట్టుబడి ఉన్నామని తెలిపారు.ఈ నిరసనతోనే ప్రజా విప్లవం ఆరంభమైందని, ఈ ఆవిర్భావం తెలంగాణ భవిష్యత్తు మార్గదర్శి అవుతుందని బిఆర్ఎస్ శ్రేణులు ధైర్యంగా గర్జించారు. ఈ కార్య క్రమంలో చెరువుగట్టు సర్పంచ్ మాజీ మల్గబాలకృష్ణ, మాజీ ఎంపీటీసీలు ముత్తయ్య, చిరుమర్తి యాదయ్య, మాజీ సర్పంచ్లు కొత్త నరసింహా యాదవ్, మేక వెంకట్ రెడ్డి, సతీష్,సత్తిరెడ్డి,ఝ్బ మండల నాయకులు ప్రజ్ఞాపురం రామకృష్ణ, సత్తిరెడ్డి,రవిచంద్ర, నాగరాజు,జానీ, రామ లింగయ్య, మల్లేష్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కాళేశ్వరంపై కుటిల రాజకీయం చేస్తున్న కాంగ్రెస్

మాజీ జెడ్పీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి ..
సిబిఐతో పాటు ఎలాంటి విచారణకైనా
బీఆర్ఎస్ సిద్ధం ..
మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి ..
బిఆర్ఎస్ నాయకుల అరెస్టు సొంత
పూచీకతు పై విడుదల





**నల్లగొండ, ప్రభాతవార్త, సెప్టెంబరు । :** బీఆర్ఎస్ అధినేత మాజీ సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ పార్టీ కుటీల రాజకీయాన్ని ప్రదర్శి స్తుందని జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి ఆరోపించారు. కాళేశ్వరంపై కాంగ్రెస్ కుట్రలకు నిరసనగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి తో కలిసి బీఆర్ఎస్ కార్యాలయం నుంచి గడియారం వరకు ర్యాలీ నిర్వహించి రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా బండా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టుపై కుట్రలు పన్ని కెసిఆర్ ను, హరీష్ రావును అప్పటి ప్రభుత్వాన్ని బదనాం చేయాలని చూస్తున్న దన్నారు. కెసిఆర్ పై ఏ కుట్రలు పన్నినా ప్రజల మద్దతుతో తిప్పికొడతామని ఇప్పటికే ప్రజల్లో ప్రభుత్వం ప్రజల మద్దతు కోల్పోయిందని, తీవ్ర వ్యతిరేకత ప్రభుత్వంపై ఏర్పడిందని, దాన్ని మరల్చటానికే కాళేశ్వరం డ్రామా ఆడుతుందన్నారు. మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి మాట్లాడుతూ నిన్నటిదాకా సీబీఐ ని విమర్శించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నేడు అదే సిబిఐ కి కాళేశ్వరంపై కుట్ర పూరితంగా విచారణకు ఇవ్వాలని అసెంబ్లీ లో తీర్మానించారని, ఈ వ్యవహారం మొత్తం ఒక కుట్ర పూరితంగా జరుగుతుందని ప్రజలందరూ అను మానిస్తున్నా రన్నారు. ఎటువంటి విచారణనైనా తమ నాయకులు ఎదుర్కొంటారని అన్నారు. తెలంగాణ కోసం, ప్రాణత్యాగానికైనా సిద్ధపడి కాంగ్రెస్ పార్టీ మెడలు వంచి తెలంగాణ ను తీసుకొచ్చిన కేసీఆర్, గత పది సంవత్సరాల్లో తెలంగాణ రాష్ట్రాన్ని, అన్నపూర్ణగా, దేశంలోనే అత్యంత ఎక్కువ వరి ధాన్యం పండించే రాష్ట్రంగా తీర్చిదిద్దారని, తాను కలలు కన్న తెలంగాణను కోటి ఎకరాల మాగాణి గా కాళేశ్వరం ఇతర ప్రాజెక్టులతో మిషన్ కాకతీయ తో, చెక్ డ్యాములతో సస్యశ్యామలం చేశారని. నీటికి, కరెంటుకు, ఎరువులకు, పెట్టుబడి సాయానికి, కొరత లేకుండా .. రైతులను ఆదుకున్నారన్నారు. కెసిఆర్ కు ఏ ద్రోహం తలపెట్టినా ప్రజలు తిరగబడతారని అన్నారు. పెద్ద ఎత్తున రాస్తారోకో నిర్వహిస్తున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులను పోలీసు బలవంతంగా అరెస్టు చేసి టూ టౌన్ పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లారు. కంచర్ల భూపాల్ రెడ్డినీ, ఇతర నాయకులను అరెస్టు చేసే సంద ర్భంలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. బిఆర్ఎస్ సీనియర్ నాయకులు చీరా పంకజ్ యాదవ్, మాలే శరణ్య రెడ్డి, రేగట్టే మల్లికార్జున రెడ్డి, మందడి సైదిరెడ్డి, అభిమన్యు శ్రీనివాస్, వంగాల సహదేవరెడ్డి, ఎస్ కే. కరీం పాషా, సింగం రామ్మోహన్, బక్క పిచ్చయ్య, మైనం శ్రీనివాస్, తుమ్మల లింగస్వామి, జాన్ శాస్త్రి, రావుల శ్రీనివాసరెడ్డి, కొండూరు సత్యనారాయణ, యుగంధర్ రెడ్డి, జమాల్ ఖాద్రి, దేప వెంకట్ రెడ్డి, వనపర్తి జ్యోతి, కందుల లక్ష్మయ్య, తవిటి కృష్ణ, బడుపుల శంకర్, గుండెబోయిన జంగయ్య, కన్నెబోయిన నగేష్, దొడ్డి రమేష్, బొమ్మర బోయిన నాగార్జున, అంబటి ప్రణీత్, తగుళ్ల శ్రీను, వింజమూరి లక్ష్మణ్, పాల్గొన్నారు.




## వీధి కుక్కలపై విస్తృత ప్రచారం కల్పించాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్లగొండ ప్రతినిధి, ప్రభాతవార్త, సెప్టెంబరు ।** మున్సిపల్ పట్టణ ప్రాంతాలు, గ్రామీణ ప్రాంతాలలో వీధి కుక్కల పై పెద్ద ఎత్తున ప్రచారం కల్పించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశాలు జారీ చేశారు. సోమవారం ఆమె సంబంధిత అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, ఆర్ డి ఓలతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. పాఠశాల విద్యార్థులకు వీధి కుక్కల పై కరపత్రాల ద్వారా అవగాహన కల్పించాలని, దీనిద్వారా వారి తల్లిదండ్రులకు సమాచారం వెళుతుందని, అలాగే విద్యార్థులతో పెద్ద ఎత్తున ర్యాలీలు నిర్వహించాలని చెప్పారు. దీంతోపాటు, గ్రామీణ ప్రాంతాలలో హోర్డింగ్ లు ఏర్పాటు చేసి ప్రజలకు వీధి కుక్కల వల్ల కలిగే నష్టాలు, వీధి కుక్కల స్టెరిలైజేషన్, వాక్సినేషన్, దత్తత తదితర అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. గతవారం దేవరకొండ డివిజన్లో వీధి కుక్కల వ్యాక్సినేషన్ ,దత్తత కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహించడం పట్ల ఆమె దేవరకొండ డివిజన్ అధికారులు, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారిని అభినందించారు. ఇదేవిధంగా అన్ని మున్సిపల్ పట్టణ ప్రాంతాలలో కుక్కల వ్యాక్సినేషన్ తో పాటు, స్టెరిలైజేషన్, కుక్కలను దత్తత తీసుకునే విషయంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, ఇందుకుగాను కుక్కల ప్రేమికులతో సమావేశాలు నిర్వహించాలని చెప్పారు. మిర్యాలగూడ మున్సిపాలిటీలో "ఎనిమల్ బర్త్ కంట్రోల్ కేంద్రం " ఏర్పాటుకు తక్షణమే అంచనాలను రూపొందించి ప్రణాళిక తయారు చేసి పంపించాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ ను ఆదేశించారు. పంచాయతీ శాఖ ద్వారా అన్ని గ్రామీణ ప్రాంతాలలో హోర్డింగులు ఏర్పాటు చేయాలని, ముఖ్యంగా పట్టణ ప్రాంతాల మున్సిపల్ అధికారులతో అనుసంధానం చేసుకొని కుక్కలకు వ్యాక్సినేషన్, స్టెరిలైజేషన్, దత్తతలకు చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు. పాఠశాలల్లో విద్యార్థులకు అవగాహన కల్పించడంలో జిల్లా విద్యాశాఖ అధికారి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద దరఖాస్తుల పరిశీలనలో వెనుకబడిన తహసిల్దారులు దరఖాస్తుల పరిశీలనను వేగవంతం చేసి ఆర్డీవోలకు పంపించాలని, నల్గొండ, చండూరు, మిర్యాలగూడ, దేవరకొండ ఆర్డీవోలు వారితో ఉన్న దరఖాస్తులన్నింటిని ఆన్లైన్ ద్వారా డిఆర్ఓ పంపించాలని చెప్పారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, తదితరులు మాట్లాడారు.

# నల్లగొండ పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధిలో తీర్చిదిద్దాలి

### మున్సిపల్ కార్యాలయం ముందు సిపిఎం ధర్నా



**నల్లగొండ ప్రభాతవార్త ఆగస్టు, సెప్టెంబరు । :** నల్లగొండ పట్టణం సుందర వందనంగా తయారు చేస్తామని చెప్పుకుంటున్న మంత్రి మాటలు పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందంగా ఉందని, వెంటనే మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చొరవ తీసుకొని నల్గొండ పట్టణాన్ని అభివృద్ధిలో అన్ని విధాలుగా తీర్చి దిద్దాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం అన్నారు. సోమవారం స్థానిక సమస్యల పరిష్కారానికై సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాములు లకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా హాశం మాట్లాడుతూ ఆగస్టు ఒకటి నుండి 31 వరకు నల్గొండ పట్టణంలో సిపిఎం ఆధ్వర్యంలో అనేక ప్రాంతాలు స్థానిక సమస్యలపై సర్వే నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ సర్వేలో అనేక సమస్యలు ఎదురయ్యాయని వాటి పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. నల్గొండ పట్టణం అన్ని విధాలుగా అభివృద్ధి చేశామని చెప్పుకుంటున్న ప్రభుత్వాలు క్షేత్రస్థాయికి వెళితే సమస్యలు కుప్పలు తేప్పలుగా ఉన్నాయని అన్నారు. 2013లో పట్టణంలో ఏడు గ్రామపంచాయతీలు విలీనమైనప్పటికీ వాటి అభివృద్ధి ఏమాత్రం నోచుకోలేదని అన్నారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం, పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య లు మాట్లాడుతూ పట్టణంలో ఇండ్లు ఇళ్ల స్థలాలు లేని పేదలు వేలాదిమంది దరఖాస్తు చేసుకొని ఎదురుచూస్తున్నారని ప్రభుత్వం భూమి కొనుగోలు చేసి ఇంటి స్థలము ఇచ్చి ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. పట్టణంలో వరద కాలువల ఎత్తు పెంచాలని అంతర్గత రోడ్లు డ్రైనేజీ నిర్మాణం చేయాలని కోరారు. స్మశాన వాటికలలో అన్ని సౌకర్యాలు కల్పించాలని కోరారు. నడ్డివారిగూడెం నుండి దేవరకొండ రోడ్డు వరకు తాళ్ల బావి గూడెం నుండి చంద్రగిరి విలాస్ వరకు కతాల గూడెం నుండి వయా మామిల్లగూడెం మీదుగా రాజీవ్ గృహకల్ప అపార్ట్మెంట్ వరకు ఎస్టీ కాలనీ నుండి శేషమ్మ గూడెం వార్డు కార్యాలయం వరకు సిసి రోడ్ల నిర్మాణం చేపట్టాలని కోరారు. 55 రకాల సమస్యలపై ఇచ్చిన వినతి పత్రం లో ఉన్న సమస్యలను కమిషనర్ పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి పంపాల్సిన సమస్యలను వెంటనే పంపించాలని లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు ఊట్కూరి నారాయణరెడ్డి, పట్టణ కమిటీ సభ్యులు తుమ్మల పద్మ ,కుంభం కృష్ణారెడ్డి, అవుట రవీందర్, దండంపల్లి సరోజ , గాదె నరసింహ, పాక లింగయ్య, అద్దంకి నరసింహ, ఊట్కూరి మధుసూదన్ రెడ్డి ,కందుల అశోక్, సలివోజు సైదాచారి, సర్దార్ అలీ, శాఖ కార్యదర్శులు రుద్రాక్షి రామచంద్రయ్య , సీతా వెంకటయ్య, విష్ణుమూర్తి, మన్నె శంకర్ , కోట సైదులు గంజి రాజేష్, నకరికంటి జానయ్య, వేముల వెంకన్న మిర్యాల శ్రీవాణి, భీమనపల్లి శంకర్, తవుడోజు రాజు మారయ్య, వెంకటమ్మ, లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రీవెన్స్ డే లో పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్



**నల్లగొండ ప్రభాతవార్త సెప్టెంబరు ।:** ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే పోలీస్ గ్రీవెన్స్ డే లో బాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 54 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా పనిచేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకొవాలని, పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని అన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి



**నల్లగొండ ప్రతినిధి, ప్రభాతవార్త, సెప్టెంబరు ।:** ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ప్రజావాణి కార్య క్రమంలో భాగంగా సోమవారం ఆమె కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. సోమవారం మొత్తం 99 ఫిర్యాదులు రాగా, అందులో జిల్లా అధికారులకు 30 ,రెవెన్యూ శాఖకు 69 ఫిర్యాదులు వచ్చాయి. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో పలు అంశాలపై సమీంకంచారు. వీధి కుక్కల సమస్య ఎక్కువగా ఉన్నందున వీధి కుక్కలపై పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు. ఎంపీడీవోలు వెంటనే పంచాయతీ కార్యదర్శులతో ఈ విషయం పై సమావేశం నిర్వహించాలన్నారు. ప్రత్యేక అధికారులు హాస్టళ్లు, పాఠశాలలు తనిఖీ చేయాలని చెప్పారు. దర్తి ఆబా జనజాతీయ యోజన తదితర పథకాల కింద చేపట్టిన యూనిట్ల గ్రౌండింగ్ తదితర అంశాలను కలెక్టర్ సమీ క్షించారు. ప్రత్యేక అధికారులు మండలాలను సందర్శించినప్పుడు ఏదైనా చిన్న చిన్న పనులు మంజూరు చేయవలసి వస్తే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, స్పెషల్ కలెక్టర్ సీతారామ రావు, గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్ , ఆర్డీవోలు, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

## సకాలంలో యూరియా సరఫరా చేయాలని తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

రామన్నపేట, సెప్టెంబర్ 1 ప్రభాతవా

సకాలంలో యూరియాను సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ బిజెపి ఆధ్వర్యంలో సోమవారం స్థానిక తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అంతకుముందు బిజెపి సీనియర్ నాయకులు పి.ఎ.సి.ఎస్ డైరెక్టర్ కన్నెగంటి వెంకటేశ్వరాచారి ఆధ్వర్యంలో పాత బస్టాండ్ నుండి ర్యాలీగా బయలుదేరి తాసిల్దార్ కార్యాలయం వరకు వచ్చి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర చారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముందు చూపు లేకుండా రైతులకు యూరియా సరఫరా చేయడంలో నిర్లక్ష ్యం చేయడం మూలాన యూరియా కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇదే అదునుగా భావించిన కొంతమంది వ్యాపారస్తులు యూరియాను అధిక రేట్లకు విక్రయిస్తున్నందున రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు సరిపడా యూరియాను తక్షణమే అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కొమ్ము యాదయ్య, కట్కూరు బిక్షపతి, నకిరేకంటి సుదర్శన్, ఏలూరు రవి, యాదాసు లక్ష్మణ్, దోగిపర్తి



భాస్కర్, కడగంచి జంగయ్య, గుండాల అంజయ్య, గొరిగే బీరప్ప, కానుకుంట్ల అంజయ్య, గుంటోజు కృష్ణమాచారి, కూనూరు సుధాకర్, రాజన్న గారి రమేష్, సుర్వి హరిబాబు, మేడబోయిన ఉపేందర్ ,మందడి శ్రీధర్ రెడ్డి, తాటిపాముల లింగస్వామి, వడ్డేపల్లి శ్రీనివాస్, బూడిద కిరణ్, కర్నాటి నరేష్, సత్యనారాయణ, చంద్రగిరి వెంకటేష్, హనుమంతరావు, కొండూరి నరేష్, సంగిశెట్టి వేణు, వనం వెంకటేశం, పోషం రవి, అక్కినేపల్లి రాము, వెంకటరమణ, నకిరేకంటి రవి, వేముల శివ, బొడిగె రాజు తదితరులు పాల్గొన్నారు

## నియోజకవర్గ సాధన కోసం తెగేసి కొట్లాడుడే



రామన్నపేట, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త

మన్నపేట నియోజకవర్గ సాధన కోసం తెగేసి పోరాటాలు చేయడానికి ప్రతి ఒక్కరూ కలిసి రావాలి అని నియోజకవర్గ సాధన సమితి గౌరవాధ్యక్షులు పోతరాజు శంకరయ్య అధ్యక్షులు బొడ్డుపల్లి లింగయ్య స్పష్టం చేశారు. సోమవారం మండల కేంద్రంలోని సుభాష్ సెంటర్లో నిర్వహించిన నియోజకవర్గ సాధన కోసం సంతకాల సేకరణ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. అందరి నోటా ఒకటే మాట రామన్నపేట నియోజకవర్గం తిరిగి మాకు కావాలని సంతకాల సేకరణలో మండల ప్రజానీకం తమ అభిప్రాయాన్ని తెలియజేసినట్లు వారు తెలిపారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రామన్నపేట ను తిరిగి నియోజకవర్గంగా ప్రకటించి ఈ ప్రాంత అభివృద్ధికి సహకరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ లు ఎస్ కె చాంద్, ఎర్ర రమేష్ గౌడ్, వర్గాల గోపాల్, నకిరెకంటి మొగులయ్య, మధుకర్ రెడ్డి, పరిటాల రవి, గంగాపురం యాదయ్య, కూనూరు కృష్ణ, బందెల అశోక్, కన్నెగంటి వెంకటేశ్వరా చారి, బత్తుల సత్తయ్య, యాదాసు లక్ష్మణ్, జెట్టి శివప్రసాద్, గడ్డం యాదగిరి, నోముల శివ, బొక్కా మాధవరెడ్డి, బొడ్డు శంకర్, రవీందర్ ,నరసింహా చారి, ఇమామ్ మేడి మల్లేష్, బిక్షం నరసింహా తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ విఫలం



భువనగిరి, సెప్టెంబర్ 1 (ప్రభాతవార్త :

ఎన్నికల ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోర వైఫల్యం చెందిందని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్. కాసం వెంకటేశ్వర్లు విమర్శించారు .సోమవారం ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాధర్నా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు ఊట్కూరి అశోక్ గౌడ్ నాయకత్వం వహించారు. ఈ సందర్భంగాడాక్టర్ కాసం వెంకటేశ్వర్లు మాట్లాడుతూఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని,యువత, మహిళలు, వృద్ధులు, రైతులు అన్ని వర్గాలను మభ్యపెట్టిందని ఆరోపించారు.కేంద్రం యూరియా సరఫరా చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం దానిని బ్లాక్ మార్కెట్ చేసి దళారులకు అందిస్తోందని, రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.ప్రతి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, భువనగిరిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలఏర్పాటుచేయాలని,కాళేశ్వరం ప్రాజెక్టు నీరు ఆలేరుకు చేరేలా గొలుసుకట్టు విధానంఅమలుచేయాలని,బస్వాపురం ప్రాజెక్టు భూ నిర్వాసితులకు తక్షణ నష్టపరిహారం ఇవ్వాలని,పెండింగ్లో ఉన్న రైతు భరోసా వెంటనే విడుదల చేయాలని,జిల్లాలోని లోలెవెల్ బ్రిడ్జిలను హైలెవెల్ బ్రిడ్జిలుగా నిర్మించాలని,పెండింగ్లో ఉన్న కాలువ పనులు పూర్తిచేయాలని ఆయన డిమాండ్ చేశారువట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్, పొత్తంశెట్టిరవీందర్, సీనియర్ నాయకులుచందుపట్లవెంకటేశ్వరరావు, వేముల అశోక్, పడమటి జగన్మోహన్ రెడ్డి, తరుణ్ రెడ్డి, నర్ల నర్సింగ్ రావు,యెన్నం శివకుమార్, రచ్చ శ్రీనివాస్, గూడూరుగోపాల్ రెడ్డి, సుర్వి శ్రీనివాస్, జైనపల్లి శ్యాం సుందర్ రెడ్డి, గూడూరు నరోత్తం రెడ్డి, పట్నంశ్రీను, వేముల నరేష్, కొప్పుల యాదిరెడ్డి, కాదురీఅచ్చయ్య, చందా మహేందర్ గుప్తా, వైజయంతి,లక్ష్మీనారాయణ, మల్లారెడ్డి, కమిటీ కరి కృష్ణ,మెడికోటేష్, ఆకుతోట రామకృష్ణ, మంగు నర్సింహ్మా రావు, డి.ఎల్.ఎన్. గౌడ్, రాజేందర్రెడ్డి, బుగ్గ దేవేందర్, పట్నం కపిల్, మాధురి చంద్ర,నరేష్ నాయక్, రత్నపురం బలరాం, సురేష్ రెడ్డి,కుమారస్వామి, మహేశ్వరి, సుదర్శన్, కాశినాథ్,శ్రీధర్ రెడ్డి, మేకల రమేష్, నంద గాంగేశ్, వినోద్,శ్రీనివాస్, రవీందర్, దయ్యాలకుమార్ స్వామి, మణికంఠ,ఉడుత భాస్కర్, బట్టు క్రాంతి తదితరులుపాల్గొన్నారు.

## గణనాథుడికి శ్యామ్ గౌడ్ ప్రత్యేక పూజలు

బీబీనగర్, సెప్టెంబర్ ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని లారీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన వినాయక మండపంలో సోమవారం గణనాథుడికి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోల్ల శ్యామ్ గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈకార్యక్రమంలో పిఏసీఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్, మాజీ ఎంపీపీ టంటం లక్ష్మయ్య, మాజీ ఎంపీటీసీలు గోలి నరేందర్ రెడ్డి, పంజాల వెంకటేష్ గౌడ్, మల్లగారి శ్రీనివాస్, పంజాల శ్రీకాంత్ గౌడ్, కాసుల మహేష్ గౌడ్, పంజాల సత్తయ్య, పంజాల ప్రవీణ్, పంజాల శ్రీనివాస్ గౌడ్, కాసుల రఘునందన్ , ఎండీ మోహిన్, సామల వేణ, నరేష్, బీబీనగర్ మండల లారీ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియాలో దుష్ప్రచారంపై ఉపాధ్యాయుడిపై ఫిర్యాదు



భువనగిరి ,సెప్టెంబర్ 1(ప్రభాతవార్త:

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ , ఆర్ఎస్ఎస్ సంస్థపై సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్న ప్రభుత్వఉపాధ్యాయుడిపైభారతీయ జనతా యువ మోర్చా (బీజేవైఎం) జిల్లా అధ్యక్షులు పట్నం కపిల్ ఆధ్వర్యంలో జిల్లా స్థానిక సంస్థల జాయింట్ కలెక్టర్ భాస్కర్ రావుకు ఈ ఫిర్యాదు అందజేశారు.ఈ సందర్భంగా బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి తరుణ్ రెడ్డి మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట ప్రాంతానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఎస్. అనిల్ కుమార్ రాజకీయ పార్టీలతో కలసి కార్యకలాపాలు నిర్వహిస్తూ, దేశ ప్రధానిపై స్వచ్ఛంద సంస్థ ఆర్ఎస్ఎస్పై అవమానకర వ్యాఖ్యలు చేస్తున్నాడని,అలాంటి వ్యక్తి ఉత్తమ ఉపాధ్యాయుని బహుమతికి దరఖాస్తు చేసుకోవడం దురదృష్టకరమ ని, ప్రభుత్వము వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.గ్రీవెన్స్ డే సందర్భంగా సమర్పించిన ఈ ఫిర్యాదుపై జాయింట్ కలెక్టర్ భాస్కర్ రావు తక్షణమే పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యాల కుమారస్వామి, జిల్లా నాయకులు మేకల పాండు, కత్తుల శంకర్, బాటు క్రాంతి, ప్రవీణ్, మంగు నర్సింగ్, కనుకుంట్ల రమేష్ రావు, రావుల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## కాలేశ్వరం ప్రాజెక్టు పై అసత్య ఆరోపణలు మానుకోవాలి

భువనగిరి రూరల్ సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :

కాళేశ్వరం ప్రాజెక్టు పై కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేస్తున్న అసత్య ఆరోపణలను వ్యతిరేకిస్తూ అనంతరం బైకు ర్యాలీ నిర్వహించి భువనగిరి పట్టణ కేంద్రంలోని జగ్జీవన్ రామ్ చౌరస్తాలో రాస్తారోకో, నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి,ఆలేరు మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి,బూడిద భిక్షమయ్య గౌడ్ హాజరై మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టుపై, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై కాంగ్రెస్, బిజెపి చేస్తున్న అసత్య ఆరోపణలు తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని త్వరలో కర్రు కాల్చి వాత పెడతారని అన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించడంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చలేక ప్రతిపక్ష పార్టీపై ఎదురుదాడి చేయడం మానుకోవాలని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా,మండల,పట్టణ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

ఆత్మకూరు(ఎం), సెప్టెంబర్ 1 ప్రభాతవార్త: మండలంలోని మోదుబావిగూడ గ్రామానికి చెందిన భూషిపాక పద్మ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందింది. వారి కుటుంబానికి పరామర్శించి ప్రగడ సానుభూతి తెలియజేస్తూ బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత ఐలయ్య సహకారంతో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబానికి 50 కిలోల బియ్యంను ఆర్థిక సహాయంగా సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మోదుబావి గూడెం కాంగ్రెస్ నాయకులు గ్రామ శాఖ అధ్యక్షుడు భూషిపాక ఉప్పలయ్య, మండల నాయకులు వట్టేపు శ్రీనివాస్, గ్రామ నాయకులు నాతి కృష్ణ, బత్తిని చంద్రయ్య, కవిడే మల్లేష్, భూషిగంపల లక్ష్మయ్య, బబ్బురి కిష్టయ్య, వంగల రాములు, భూషిగంపల నాగ మల్లయ్య, యూత్ నాయకులు బత్తిని నవీన్, భూషిగంపల సంజీవ, చెన్నూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కోసం రైతుల పడిగాపులు

మోత్కూర్ సెప్టెంబర్1 ప్రభాతవార్త



దేవుడు కనికరించి వర్షాలు పడి నాట్లు వేసుకున్న రైతులకు యూరియా అందక రైతుల బాధ వరునాతీతంగా ఉంది. సోమవారం పిఎసిఎస్ సెంటర్ల వద్ద క్యూలలో నిలబడి రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఉదయాన్నే వచ్చి సెంటర్లో వద్ద నిలబడి యూరియా కోసం పడిగాపులు కాశారు. క్యూలైన్లో నిలబడ్డ రైతులకు ఒక్కో రైతుకు ఒకటి రెండు బస్తాలు ఇవ్వడం సరైన నిల్వ లేకపోవడం అధికారులతో వాగివాదాన్నికీ దిగారు. రైతులు ప్రభాతవార్తతో మాట్లాడుతూ వర్షాలు పడక వరి నాట్లు ఆలస్యమై పత్తి చేను ఎదుగుదల లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటే దేవుడు కరుణించి వర్షాలు ముమ్మరంగా పడితే కనీసం ప్రభుత్వాలు రైతులకు యూరియా సరిగా సప్లై సరఫరా చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు దేవుడు కరుణించిన ప్రభుత్వ అధికార యంత్రం కరుణించడం లేదని విమర్శించారు. ఉదయాన్నే వచ్చిన రైతులు గంటల తరబడి లైన్లో నిలబడలేక తమ కాలి చెప్పులను వరుస క్రమంలో పెట్టి క్యూ లైన్ లో నిలబడ్డారు . సమయం అంతా యూరియా కోసం క్యూ లైన్ లో నిలబడటమే జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

## ప్రతి పక్షాల గొంతు నొక్కుతున్న కాంగ్రెస్

మిర్యాలగూడ. సెప్టెంబర్ 1ప్రభాతవార్త

కాళేశ్వరం కమీషన్ పై అసెంబ్లీ చర్చలో బీ ఆర్ ఎస్ ఎమ్మెల్యే లు కే టీ ఆర్, హరీష్ రావు లని మాట్లాడనీయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్షాల గొంతునొక్కు తుందని మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహా రెడ్డి ఆరోపించారు. కాళేశ్వరం నిర్మానంలో అక్రమాలు జరిగాయని కేసు సీబీఐ అప్పగించడాన్ని నిరసిస్తూ సోమవారం పట్టణం లో బీ ఆర్ ఎస్ శ్రేణులు నిరసన ప్రదర్శన చేపట్టి మాట్లాడారు. తెలంగాణ సాధించిన కెసిఆర్ పై లేనిపోని ఆరోపణలు మోపి కేసును సిబిఐ కు అప్పజేప్పడాన్ని తీవ్రం గా ఖండించారు. పదేళ్ల కేసీఆర్ హయాంలో తెలంగాణ అన్ని రంగాలలో అభివృద్ధి జరిగిందని, ఇచ్చిన గ్యారెంటిలను అమలు చేయలేని కాంగ్రెస్ కాళేశ్వరం సాకుగా చూపుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎడవెల్లి



శ్రీనివాస్ రెడ్డి, ధనావత్ చిట్టిబాబు నాయక్, అన్నబీమోజు నాగార్జున చారి, ఎండి.మోసిన్ అలీ,ఎండి.యూసుఫ్, హతిరాం నాయక్,కుందూరు వీరకోటి రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ వెలిశెట్టి రామకృష్ణ. ధనావత్ బాలాజీ నాయక్, పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్. ఎండి.షోయబ్,పద్మశెట్టి కోటేశ్వర రావు,ధీరావత్ రవి నాయక్. ప్రకాష్ నాయక్. గంగుల బిక్షం యాదవ్. తుమ్మల పని కుమార్. సాదినేని శ్రీనివాసరావు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## క్రీడలకు ప్రత్యేక సమయం కేటాయించాలి

త్రిపురారం ప్రభాత వార్త. విద్యార్థుల మానసికో ల్లాసానికి, శారీర దారుఢ్యం, స్నేహ సంబంధాల పెంపు తో పాటు వారిలో దాగి ఉన్న సృజనాత్మక వె లికి తీసే క్రీడలను ప్రోత్సహించేందుకు వాటికి ప్రత్యేక సమయం కేటాయించాలని ఎంపీడీవో కున్ రెడ్డి విజయకుమారి అన్నారు. సోమవారం స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి అండర్ 14, 17 విభాగాల బాల బాలికల టోర్నమెంట్, ఎంపిక ప్రక్రియను ఆమె ఎంఈఓ రామావత్ రవి నాయక్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల శారీరక మానసిక ఎదుగుదలకు దోహద పడే క్రీడలను క్రీడా స్ఫూర్తితో ఆడాలని, వాటిలో గెలుపు ఓటములను సమానంగా స్వీకరించి, ఓటమి గెలుపుకు నాందిగా పరిగణించాలన్నారు. అనంతరం ఎంఈఓ రవి నాయక్ మాట్లాడుతూ స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అండర్ 14,17 బాల బాలికల మండల స్థాయి పోటీలలో మండలంలోని అన్ని ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలల కు చెందిన విద్యార్థి విద్యార్థులు పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, కిన్నెర బాబు, ఫిజికల్ డైరెక్టర్ ఏడుకొండలు, మజ్జిగపు కరుణాకర్ రెడ్డి, లలిత అండా లు, రవీందర్ రెడ్డి,రజిత, ఉపాధ్యాయులు చల్ల రవికుమార్ యాదవ్, పులిజాల విష్ణు కుమార్ దానవత్ సైదా నాయక్ తదితరులున్నారు.

## విశ్రాంత జీవితం సమాజ సేవకు పాటుపడాలి

త్రిపురారం.ప్రభాతవార్త:



ప్రతి ఉద్యోగి ఉద్యోగ విరమణ తప్పదని, ఉద్యోగ నిర్వహణలో పేదలకు సేవ చేయడంతో పాటు, ఉద్యోగ విరమణ అనంతరం విశ్రాంత జీవితాన్ని సమాజసేవకు వినియోగించాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారికున్ రెడ్డి విజయ కుమారి అన్నారు. స్థానికమండల పరిషత్ కార్యాలయ పర్యవేక్షకులుగా విధులు నిర్వహిస్తూ ఇటీవల ఉద్యోగ విరమణ పొందిన అ లుగు పల్లి దయాకర్ రెడ్డి ఉద్యోగ విరమణ సన్మానవసర కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంచాయతీరాజ్ విభాగంలో సుమారు నాలుగు దశాబ్దాలుగా వివిధ హోదాల్లో పనిచేసిన దయాకర్ రెడ్డి సేవలు పలువురికి ఆదర్శనీయమని, అదే స్ఫూర్తితో సామాజిక కార్యక్రమాలలో పాల్గొన ల న్నారు. అనంతరం పంచాయతీ కార్యదర్శుల జిల్లా సంఘం గౌరవాధ్యక్షులు కోడి దగ్గర రాజేందర్ ఆధ్వర్యంలో దయాకర్ రెడ్డి దంపతులను పూలమాలలు శాలువాలతోఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముడిమాళ్ళ బుచ్చిరెడ్డి, మాజీ ఎంపీపీ గౌరవ సలహాదారు అనుముల శ్రీనివాస్ రెడ్డి, ఎంఈఓ రమావత్ రవి నాయక్, సీనియర్ అసిస్టెంట్ చెన్నూరి భరద్వాజ్, కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు తదితరులున్నారు.

## ప్రజలందరూ ఆధ్యాత్మిక భావనతో మెలగాలి

మిర్యాలగూడ. సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:



ప్రజలందరూ సుఖ సౌఖ్యాలతో ఉండేందుకు భగవంతుని కృపా కరుణాకటాక్షాలు ఉండేలా భక్తి భావంతో పాటు ఆధ్యాత్మిక భావనలు అలవర్చుకోవాలని మిర్యాలగూడ ఎమ్మెల్యేబత్తు ల లక్ష్మారెడ్డి( బి ఎల్ ఆర్) అన్నారు. సోమవారం పట్టణంలోని 25 వ వార్డు రాఘవేంద్ర కాలనీలో పార్టీ వార్డు ఇన్చార్జి గోదాల జానకిరామ్ రెడ్డి ఆధ్వర్యంలో టీమ్ జీజేఆర్ యంగ్ స్ట ర్ కమిటీ సభ్యుల సౌజన్యం తో నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.. అంతకుముందు గణపతి మండపము ముద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి నైవేద్యం సమర్పించి స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. అనంతరం బా ల గణపతి ఉత్సా హ కమిటీ సభ్యులు యశ్వంత్,సాయి, శ్రీకాంత్, వంశీ,చరణ్, లోకేష్ తదితరులను ఆయన ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, నాగునాయక్, శరత్,శ్రీనివాస్ రాథోడ్, సైదిరెడ్డి, చిన్న రాజు, రమేష్ తదితరులున్నారు

## న్యాయం చేయాలంటూ బాధితుల ఆక్రందన

మిర్యాలగూడ. సెప్టెంబర్ 1 ప్రభాతవార్త


డబ్బులు పెట్టి కొనుగోలు చేసిన తమ పట్టా భూమిలో హద్దులు ఏర్పాటు చేసుకుంటుండగా, కొందరు భూ కబ్జాదారులు అడ్డుపడుతూ అడిగితే ఎంతో కొంత ఇచ్చుకొని షటిల్ చేసుకోవాలంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారంటూ మిర్యాలగూడ పట్టణానికి చెందిన రిజ్వాన్,రహీంలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



సోమవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు గోడు వెళ్ళబుచ్చుకున్నారు. 2024లో పాలేటి కృష్ణ మోహన్ రావు అనే వ్యక్తి వద్ద సర్వే నంబర్ 741లో భూమిని కొనుగోలు చేశామన్నారు. అనంతరం తమ భూమిలో చదును చేసి హద్దురాళ్ళు ఏర్పాటు చేస్తుండగా పట్టణానికి చెందిన ఓ మాజీ ప్రజా ప్రతినిధి అండతో కొందరు వ్యక్తులు తమను ఆటంక పరుస్తూ ఎలాంటి ఆధారాలు లేకుండానే ఈ భూమి తమ దంటూ అలజడి సృష్టిస్తున్నా రన్నారు. అలాంటి వారి నుండి తమకు రక్షణ కల్పించి న్యాయం చేయాలని అధికారులను వేడుకుంటున్నారు. ఈ భూమి వివాదంలో కాంగ్రెస్ నాయకులు సలీం కి ఎలాంటి సంబంధం లేదన్నారు. ఈ కార్యక్రమంలో జానీ,షకీల్ తదితరులు ఉన్నారు.

## జాతీయస్థాయి బేస్ బాల్ జట్టుకు ఎంపిక.

మిర్యాలగూడ. సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:




మహారాష్ట్రలోని అమరావతిలో గత నెల 29 నుండి ఈనెల నెల 2 వరకు జరిగే 38వ సీనియర్ జాతీయ స్థాయి బేస్ బాల్ పోటీలకు జిల్లాకు చెందిన మెగావత్ మోనిక, సామ బిందు, గంధ మల్ల వెంకటేష్ గౌడ్ లు ఎంపికైనట్లు జిల్లా బేస్ బా ల్ అధ్యక్ష, కార్యదర్శులు అమరావతి సైదులు, చిర్ర మల్లేష్ యాదవ్ లు తెలిపారు. సోమవారం స్థానికంగా వారు మాట్లాడుతూ గత నెల 16, 17, 18 తేదీలలో ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఐపి స్టేడియంలో నిర్వహించిన ఐదవ రాష్ట్రస్థాయి సీనియర్ బేస్ బాల్ పోటీల్లో పీఏ పల్లి మండలం బాలాజీ నగర్ కు చెందిన మెగావత్ మోనిక, చండూరు మండలం పుల్లెంల గ్రామానికి చెందిన సామ బిందు, నార్కెట్పల్లి మండలం ఏపీ లింగోటం గ్రామానికి చెందిన గంధ మల్ల వెంకటేష్ గౌడ్ చక్కని ప్రతిభ కనబరిచి జిల్లాకు మూడవ స్థానం తీసుకురావడంతో పాటు జాతీయస్థాయి పోటీలకు నిర్వహించిన క్వార్టర్స్ ఫైనల్స్ లో15 తేడాతో ఆంధ్రప్రదేశ్ పై తెలంగాణ జట్టు విజయం సాధించి సెమీఫైనల్ కు అర్హత పొందినట్లు తెలిపారు. జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన వారిని బేస్ బాల్ సంఘం గౌరవ సలహాదారు పాశం నరసింహారెడ్డి, మెరుగు శంకర్, స్వామి, శోభ, ఫిజికల్ డైరెక్టర్ లక్ష్మి తదితరులు వారిని అభినందించారు.




## మహాధర్నా కు భారీగా తరలిన ఉద్యోగ, ఉపాధ్యాయులు

మిర్యాలగూడ. సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:



ఉద్యోగులు ఉపాధ్యాయుల పాలిట శాపంగా మారిన కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం( సిపిఎస్) ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని( ఓ పి ఎస్) ను పునరుద్ధరించాలంటూ సోమవారం హైదరాబాదులో చేపట్టిన మహాధర్నా కు ఉద్యోగులు ఉపాధ్యాయులు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. ఆత్మగౌరవ సభ పేరుతో జరుగుతున్న ఈ కార్యక్రమానికి అమరవీరుల స్థూపం వద్ద నుండి బయలుదేరిన ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాలు అమరవీరులకు నివాళులర్పించి భారీగా తరలి వెళ్ళినట్లు తెలంగాణ రాష్ట్ర కాంతివంతరి పెన్షన్ విధానం ఎంప్లాయిస్ యూనియన్( టీజీ సీపీఎస్ఈ యు ) రాష్ట్ర ఉపాధ్యక్షులు వలదాస్ భూ లక్ష్మి ్మ, మహిళా కన్వీనర్ గీత లు మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు ఉద్యోగ ఉపాధ్యాయ వర్గాలకు నష్టం కలిగించే కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని, దాని స్థానంలో పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించి న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు దాసరాజు మధు, యోగేందర్, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు చంద్రశేఖర్,సాయికుమార్, నాగయ్య తదితరులున్నారు.

## యాదవ సంఘం ఆధ్వర్యంలో అన్నదానం

మిర్యాలగూడ. సెప్టెంబరు 1 ప్రభాతవార్త

మిర్యాలగూడ మండలం చింతపల్లి గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రి ఉత్స వాలు ఘనంగా జరుగుతున్నాయి. వేడుకల్లో భాగంగా సోమవారం యువ నాయకుడు బానోతు కృష్ణ నాయక్ భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా యాదవ సంఘం నాయకులు గ్రామ పెద్దలు చీనాల సైదులు, ఆంజనేయులు, బొల్లం రవికుమార్, బొడ్డు నాగరాజు, సామ మధు, పగడాల నాగర్జున, శేఖర్, గంగరాజు రాజు, చింటూ తదితరులు కృష్ణా నాయక్ ని అభినందించారు.

## ఘనంగా డ్రైవర్స్ డే వేడుకలు.

త్రిపు రారం. ప్రభాతవార్త.

డ్రైవర్స్ డే సందర్భంగా సోమవారం మండల కేంద్రంలోని స్థానిక ఆల్ఫా పాఠశాలలో పాఠశాల ప్రిన్సిపల్ ఎంఎ సలీం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైవర్లు వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకొని, ట్రాఫిక్ రూల్స్ పాటించి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలన్నారు. అతివేగం నిరక్ష ్యర్ల డ్రైవింగ్ వల్ల జరిగే ప్రమాదాలతో ప్రయాణికుల తో పాటు వారి కుటుంబ సభ్యులు సైతం రోడ్డున పడతారన్నారు. అనంతరం డ్రైవర్లు ఎస్ కె హుస్సే న్, వెంకట్, అంజి, మహేష్,కృష్ణ ప్రసాద్ లను శాలువాలతో ఘనంగా సన్మానించివారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో సోయల్ తదితరులున్నారు.

## రాహుల్ దిష్టి బొమ్మ దగ్ధం

మిర్యాలగూడ. సెప్టెంబర్ 1 ప్రభాతవార్త

ప్రధాని మోడీ తల్లి గురించి రాహుల్ గాంధీ చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ సోమవారం బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు జంగిలి రవి కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో రాహుల్ దిష్టి బొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట ్లాడుతూ ఓట్ చోరీ యాత్ర



విఫలం కావ డంతో తట్టుకోలేని రాహుల్ ఛిల్లర రాజకీయాలు చేస్తున్నట్లు విమర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పల్లా శ్రీను ఉపాధ్యక్షులు ధీరావత్ బాలు నాయక్, కుర్ర సాయి, తేజావత్ జగదీష్, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి అంతటి వెంకన్న, భూక్య సక్రాం నాయక్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ లక్ష్మీ గణపతి హోమం

## మంత్రోచ్చారణతో మార్మోగిన ఆలయం

*నేరేడుచర్ల సెప్టెంబర్ 1 ప్రభాతవార్త*

నేరేడుచర్ల లోని శ్రీ కోదండ రామాలయంలో సోమవారం గణపతి నవరాత్రి మహోత్సవాల సందర్భంగా సంపద శ్రేయస్సు విజయం అడ్డంకులను తొలగించే శ్రీ లక్ష్మీ ౖ గణపతి హోమాన్ని వైభవంగా అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు, ఆలయ పూజారి బృందావనం తేజ ఆధ్వర్యంలో హోమానికి కావలసిన పూజా సామాగ్రిని భక్తులతో ప్రదక్షి ణలు చేయించి అనంతరం ఆలయ ఆవరణలోని కళ్యాణ మండపంలో మంత్రోచ్చారణ చేస్తూ వెయ్యి సార్లు గణపతి స్తోత్రాలను పఠించి పూజా సామాగ్రిని ఆహుతికి సమర్పించారు, నీరాజనం మంత్రపుష్పము పూర్ణాహుతి చేశారు, ఆలయ ప్రాంగణం మొత్తం గణపతి, శ్రీరామ నినాదాలతో



మార్మోగింది, మొదట నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా విశ్వక్సేన పూజ, పుణ్యాహవాచనము, శ్రీ వినాయక స్వామికి పంచామృతాభిషేకం చేశారు, స్థానిక ఎస్ ఆర్ కె అపార్ట్ మెంట్ లో కూడా లక్ష్మీ ౖ గణపతి హోమాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు, ఈ కార్యక్రమాలలో శ్రీ కోదండ రామాలయ కమిటీ చైర్మన్ కొణతం సత్యనారాయణ రెడ్డి, ఎస్ఐ రవీందర్, ఎండిఓ సోమ సుందర్ రెడ్డి, పులిజాల వెంకటరమణరావు, ఉప్పల కృపాకర్, యడవల్లి వెంకటరెడ్డి, మా శెట్టి సైదయ్య, జగిని సురేష్,



నిమ్మగడ్డ సుబ్బారావు, చింతకుంట్ల పూర్ణ చంద్రారెడ్డి, రాగిరెడ్డి గోపాల్ రెడ్డి, కొప్పు లక్ష్మీ ౖనారాయణ గౌడ్, జెట్టి వెంకన్న, వెంకట్ రెడ్డి, కొణతం లచ్చిరెడ్డి, తాటికొండ శ్రీరామ్ రెడ్డి, తాటికొండ నర్సిరెడ్డి, కృష్ణారెడ్డి, కొనతం సీతారాంరెడ్డి, రత్నం, ట్టా రంగారెడ్డి, రెడ్డి ప్రభాకర్ రెడ్డి, భువనగిరి అంజయ్య, చిత్తనూరి రామకృష్ణ, కొణతం విజయలక్ష్మి ౖ, రంగనాయకమ్మ, పొనుగోటి శోభ, తడకమల్ల అరుణ, నిమ్మగడ్డ అన్నపూర్ణ, పచవపద్మ, రత్తమ్మ, స్వాతి, సునీత, పూలమ్మ, శ్రీలక్ష్మి ౖ, తదితరులు పాల్గొన్నారు




## మహా ధర్నాకు తరలి వెళ్లిన పి.ఆర్.టి.యు నేతలు



*నేరేడుచర్ల సెప్టెంబర్ 1 ప్రభాతవార్త*

పి ఆర్ టి యు రాష్ట్ర సంఘం పిలుపుమేరకు సోమవారం సిసిఎస్ రద్దు కు చేయాలని డిమాండ్ చేస్తూపెన్షన్ విద్రోహక దినం, చలో హైదరాబాద్ ఇందిరా పార్కులో జరిగే మహా ధర్నాకు నేరేడుచర్ల నుండి పి ఆర్ టి యు నేతలు తరలి వెళ్లారు, తరలి వెళ్లిన వారిలో పిఆర్ టీ యు మండల అధ్యక్షుడు ఎడవెల్లి సత్యనారాయణ రెడ్డి ప్రధాన కార్యదర్శి మాతంగి సైదులు పి ఆర్ టి యు సీనియర్ నాయకులు చల్లా ప్రభాకర్ రెడ్డి రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కట్టా శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర కార్యదర్శి దాసరి శ్రీనివాస్ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు చందమల్ల వెంకన్న జిల్లా కార్యదర్శి కీసర ప్రసాద్ జూకూరు శ్రీనివాస్ రౌతు సత్యనారాయ మండల అసోసియేట్ అధ్యక్షుడు మూలగుండ్ల వెంకటరెడ్డి పి ఆర్ టి యు సిపిఎస్ ఉపాధ్యాయులు నాయిని శ్రీనివాస్ బి నాగరాజ్ ఎన్ విజయకుమార్ వి నాగ శంకర్ సైదిరెడ్డ బి బి కోజి బి వెంకటేశ్వర్లు బి శ్రీనివాస జానకి రాములు నర్సిరెడ్డి తదితరులు ఉన్నారు

## 92 వ రోజుకు చేరిన 100 రోజుల ప్రణాళిక

*నేరేడుచర్ల సెప్టెంబర్ 1 ప్రభాతవార్త*



నేరేడుచర్ల మున్సిపాలిటీలో నిర్వహిస్తున్న 100 రోజుల ప్రణాళిక సోమవారం 92 రోజుకు చేరుకుంది, స్థానిక 03,11వ వార్డులలో తడి చెత్త పొడి చెత్త మీద ఇంటిలో కంపోస్ట్ ఎరువు తయారు చేసుకోవడం కల్పించి, డెంగ్యూమలేరియా ర్యాలీ తీసి ప్రతి ఫ్రైడే ని డ్రైడే గా పాటించవల్సినదిగా వార్డు ప్రజలకు అవగాహన కల్పించారు , వార్డులలో రోడ్డు వెంట వున్న పిచ్చి మొక్కలు తొలగించారు , నిరుపేద మహిళలను గుర్తించి సమ భావన సంఘాలు, వీధి వ్యాపారులు సిఐజి గ్రూపులు ఏర్పాటు చేయుటకు మెప్మా ఆర్ పి లు సర్వే నిర్వహించారు , నల్లా కనెక్షన్ ఆన్లైన్ కాని ఇండ్లను ట్రేడ్ లైసెన్స్ ఆన్లైన్ చేయించుకోని వ్యాపార సముదాయాలను గుర్తించి వారి చేత ట్రేడ్ లైసెన్స్ కొరకు దరఖాస్తు చేయించుటకు స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. మొక్కలు నాటారు, ఈ కార్యక్ర మం లో మున్సిపల్ కమిషనర్ యడవెల్లి అశోక్ రెడ్డి , కార్యాలయ, వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది, మెప్మా ఆర్ పి లు, ప్రజా ప్రతినిధులు, సమ భావన సంగంసభ్యులు వార్డు ప్రజలు పాల్గొన్నారు

## గణేష్ మండపాల వద్ద అన్నప్రసాద వితరణ

*నేరేడుచర్ల సెప్టెంబర్ 1 ప్రభాతవార్త*



నేరేడుచర్ల పట్టణ లో గణపతి నవరాత్రి మహోత్సవాల లో భాగంగా సోమవారం ఆర్ కె కాంప్లెక్స్. ఫెర్టిలైజర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వేరువేరుగా అన్న ప్రసాద వితరణ చేశారు, ఎస్సై రవీందర్ నాయక్, కొనతం చిఈ కార్యక్రమంలో మండల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొణతం చిన్న వెంకటరెడ్డి, నూకల సందీప్ రెడ్డి, జిల్లా బిజెపి అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ లుబచ్చలకూరి ప్రకాష్, ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్లసురేష్ రెడ్డి , లుకట్ట రామారావు, ఆకారపు వెంకటేశ్వర్లు చింతమల్ల సైదులుబి ఆర్ఎస్ మండల అధ్యక్షుడుఅరి బండి సురేష్ బాబు,, పట్టణ బిజెపి అధ్యక్షుడుకొనతం నాగిరెడ్డి, నిర్వాహకులు బైరెడ్డి జితేందర్ రెడ్డి, రాచకొండ దినేష్, రాచకొండ నాగేందర్, వెంగళరావు, నాగండ్ల వెంకటేశ్వరరావు, ఐతసుమంత్ , పాండు నాయక్, గెల్లి శ్రీనివాస్, నీలా శ్రీనివాస్, గోల్లా శ్రీనివాస్, పమిడిమర్రి వాసు, మోహన రెడ్డి, అనిల్, కందిబండ రవి, నటరాజ్ గోపాలకృష్ణ పోతుగంటి సత్యనారాయణ గజ్జల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పెయింటింగ్ వర్కర్స్ కు ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి



*హుజూర్ నగర్ టౌన్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:*

పెయింటింగ్ వర్కర్స్ కు ప్రభు త్వం ఇండ్లు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఆదుకోవాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్ కోరారు. సోమవారం హుజూర్ నగర్ పట్టణంలోని ఏఐటీయూసీ కార్యాలయంలో జరిగిన ఏఐటీ యూసీ అనుబంధ పెయింటింగ్ వర్కర్స్ సమావేశం లో ఆయన పాల్గొని మాట్లాడు తూ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు ఇంది రమ్మ ఇచ్చే పథకంలో నిరుపేద కార్మిక కుటుంబాలైన పెయింటిం గ్ వర్కర్స్ కు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. రాజకీయా లకు అతీతంగా అర్హులకు మాత్ర మే ఇందిరమ్మ ఇల్లు కేటాయిం చాలని కోరారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం దశల వారీగా అమలు చేస్తున్న సంక్షేమ పథ కాలలో కార్మిక కుటుంబాలకు ఎక్కువ అవకాశాలు కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో సిపిఐ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యు లు ఎల్లావుల రాములు, ధూళి పాల ధనుంజయ నాయుడు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెట్టి ప్రసాద్, పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు తమ్మి శెట్టి రవి, తురక అంజయ్య, జక్కుల రమణ, రమేష్, కే విజయ్, జి రాము, కర్ని శీను, వెంకటేశ్వర్లు, కుమార్ తిరుమ లేష్ తదితరులు పాల్గొన్నారు

## ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

*హుజూర్ నగర్ రూరల్, సెప్టెంబర్ 1,ప్రభాత వార్త*



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలను వెంటనే అమలు చేయాలి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి. బ్రహ్మం, పోసనబోయిన .హుస్సేన్ డిమాండ్ చేశారు. సోమవారం మండల పరిధిలోని శ్రీనివాసపురం గ్రామంలో స్థానిక సమస్యల పై సర్వే చేసి ,అనంతరం గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా పాలనలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని అన్నారు. అట్టడుగు వర్గాన ఉన్న ప్రజల సమస్యలను పరిష్కరించకుండా, కేవలం కొద్ది మంది ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రభుత్వం పాలన కొనసాగిస్తుందన్నారు. గత ప్రభుత్వ వైఫల్యాలను సాకుగా చూపించి ఇచ్చిన హామీలను విస్మరిస్తూ పబ్బం గడుపుకుంటున్నదని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు గడిచిన నేటికీ అర్హులైన పేదవారికి ఇంటి స్థలం పట్టాలు ఇవ్వకపోవడమే ఇందుకు నిదర్శనం అన్నారు. పేదల స్వాధీనంలో ఉన్న ప్రభుత్వ స్థలాలకు పట్టాలు ఇచ్చి, ఇందిరమ్మ ఇల్లు, రోడ్లు, డ్రైనేజీ, కరెంటు ,ఇంటి నెంబర్ల సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి మాదూరి నరసింహ చారి ,మండల కమిటీ సభ్యులు తంగెళ్ల వెంకటచంద్ర ,నూకల లక్ష్మీ ౖనరసింహ, తంగేళ్ల గోపరాజు ,జింకల గోపి, సైదమ్మ, నూకల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## కంప్యూటర్ విద్యను అభ్యసించాలి

*నేరేడుచర్ల సెప్టెంబర్ 1 ప్రభాతవార్త*



విద్యార్థులు విద్యతో పాటు కంప్యూటర్ విద్యను సమానంగా అభ్యసించాలని నేరేడుచర్లమండల విద్యాధికారి పుట్లూరి సత్యనారాయణ రెడ్డి సూచించారు, ఆయన సోమవారం స్థానిక పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత నేరేడుచర్ల లో ఐసిటి కంప్యూటర్ ల్యాబ్ ను ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న కంప్యూటర్ విద్యను విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగపరచుకొని విజ్ఞానసముపార్థనలో ముందుండాలని కోరారు, పాఠశాలలో తిరిగి కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభించుకోవడం తో కంప్యూటర్ విద్య విద్యార్థులకు అందుబాటులోకి రావడం ఆనందదాయకమని డిజిటల్ విద్యకు దోహదపడుతుందన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బట్టు మధుఉపాధ్యాయులు రషీద్ ఖాన్ శౌరి వెంకటేశ్వరరావు అన్నపూర్ణ నరసింహారావు మాధవి నాగమణి అర్జున్ ఎన్ వెంకటేశ్వర్లు భానుమతి జానయ్య యాదగిరి బాలు వినోద్ లాల్సాహెబ్ సరస్వతి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు

## బి.ఆర్.ఎస్ పార్టీ రాస్తారోకో

*నేరేడుచర్ల సెప్టెంబర్ 1 ప్రభాత వార్త*



కాళేశ్వరం ప్రాజెక్టు పై కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా మాజీమంత్రి గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి, నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి పిలుపు మేరకు సోమవారం నేరేడుచర్లలో ప్రధాన కూడలి వద్ద రాస్తారోకో నిర్వహించారు, ఈ రాస్తారోకోలో మండల పార్టీ అధ్యక్షులు అరిబండి సురేష్ బాబు , పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి చిత్తూలూరు సైదులు ,నాగండ్ల శ్రీధర్ మాజీ మార్కెట్ చైర్మన్ యశోద రాములు ,మండల ప్రధాన కార్యదర్శి ఎల్లబోయిన లింగయ్య మాజీ సహకార సంఘం చైర్మన్ అనంత శ్రీనివాస్ గౌడ్, మాజీ గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ గుర్రం మార్కండేయ, మాజీ సర్పంచ్ పల్లె పంగు నాగరాజు బి ఆర్ఎస్ పార్టీ నాయకులు ఇనపాల పిచ్చిరెడ్డి, రాపోలు నవీన్ జిలకర రామస్వామి, సుదర్శన్, గురువయ్య తదితరులు పాల్గొన్నారు

# అసాంఘిక కార్యకలపాలకు అడ్డగా ఇంటిగ్రేట్ మార్కెట్...

## పాలకులు మారడంతో ఆలేరు అభివృద్ధిపై ప్రభావం....

*ఆలేరు సెప్టెంబర్ 1 ప్రభాతవార్త*



పాలకులు మారడంతో ఆలేరు అభివృద్ధిపై ప్రభావం పడడంతో పాటు, ఇంటిగ్రేడ్ నిర్మాణం ఆగిపోవడంతో లక్ష్యాలు నెరవేరకపోగా అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో గత కేసీఆర్ ప్రభుత్వంలో మాజీ మున్సిపల్ ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు మున్సిపాలిటీలు అభివృద్ధి లక్ష యంగా నిధులు కేటాయించడంతో ఆలేరు మున్సిపల్ కు రెండు కోట్ల రూపాయల తో నిధులతో ఇంటిగ్రేడ్, వెజ్, నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణం 202122 ఆర్థిక సంవత్సరంలో ప్రారంభమైంది. మాజీ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత శంకుస్థాపన చేశారు. అనంతరం టెండర్ ప్రక్రియ ప్రారంబి ంచిన గుత్తేదారు కోటి రూపాయల నిధులతో 50!! పనులు చేసి అసం పూర్తిగా వదిలివేయడంతో ఇంటిగ్రేట్ మార్కెట్లలో పిచ్చి మొక్కలు పెరగడం, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా మారిందని ప్రజలు ఆరోపి స్తున్నారు. 2023 సంవత్సరం లో తెలంగాణ శాసనసభ ఎన్నికలు జరగగా గొంగిడి సునీత పై బీర్ల అయిలయ్య గెలుపొందారు. అటు బిఆర్ఎస్ ప్రభుత్వం స్థానంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. ప్రభుత్వాలు మారడంతో మున్సిపాలిటీ అభివృద్ధి మరిచారని ప్రజలు ఆరోపిస్తున్నారు.




**రేణుక ఎల్లమ్మ మటన్ షాప్...**

కమిటీ కారి. కృష్ణ రోడ్డు చిన్నది గా ఉండడంతో పార్కింగ్ లేక ఇబ్బందులు పడుతున్నామని, గత ప్రభుత్వంలో నిర్మాణం చేసినా ఇంటిగ్రేట్ మార్కెట్ నిధులు కేటాయించి త్వరగా పూర్తి చేయాలని కోరారు.



**కమిషనర్ బి. శ్రీనివాస్** తెలంగాణ ప్రభుత్వంలో డిజైన్ మార్చాలని తెలపడంతో నిధులు లేక అసంపూర్తిగా ఉందని తెలిపారు. నిధుల కోసం ప్రభుత్వానికి నివేదిక పంపిస్తామని అన్నారు.

## యాదగిరిగుట్టలో ఘనంగా ఘననాదుడి వేడుకలు

*యాదగిరిగుట్ట సెప్టెంబర్ 01 ప్రభాతవా*

య్యాదగిరిగుట్టలోని ప్రసిద్ధ 'విశ్వశాంతి మహా గణపతి' నిమజ్జనం తేదీని ఉత్సవ సమితి ప్రకటించింది. సెప్టెంబర్ 1వ సోమవారం తేదీన గణపతి నిమజ్జనాన్ని యాదగిరిగుట్ట మయూరి హోటల్ యాజమాన్యం నిర్వహించనున్నట్లు సమితి, ప్రభాకర్ తెలిపారు. ఈ ప్రకటనతో, సెప్టెంబర్ 7వ తేదీన చంద్ర గ్రహణం ఉండటంతో వినాయక నిమజ్జనాలపై నెలకొన్న గందరగోళానికి తెరపడింది. సాధారణంగా వినాయక చవితి తరువాత 9వ రోజున నిమజ్జనం చేస్తారు. అయితే, ఈసారి చంద్ర గ్రహణం కారణంగా ఒక రోజు ముందుగానే నిమజ్జనం చేయాలని ఉత్సవ సమితి నిర్ణయించింది. ఈ నిర్ణయాన్ని భక్తులు స్వాగతించారు. ప్రతిరోజూ వేలాది మంది భక్తులు తరలివస్తుంటారు. ఈరోజు ఆదివారం కావడంతో భక్తుల సంఖ్య గణనీయంగా పెరిగెందుకు పాటు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి కూడా భక్తులు భారీగా తరలివచ్చి విశ్వశాంతి గణపతిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉత్సవ సమితి అన్ని ఏర్పాట్లు చేసింది. పటిష్టమైన పోలీసు బందోబస్తు కూడా ఏర్పాటు చేశారు. శాంతి భద్రతల నడుమ నిమజ్జనంసెప్టెంబర్ 6వ తేదీన నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు అన్ని జాగ్రత్తలు యాదగిరిగుట్ట ఏసిపి, శ్రీనివాస్ నాయుడు, పట్టణ సీఐ భాస్కర్, ట్రాఫిక్ సీఐ కృష్ణ, కలిసి గణపతి శోభాయాత్ర సాగే మార్గాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించనున్నారు. యాదగిరిగుట్ట వద్ద నిమజ్జనం కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయనున్నారు భక్తులు శాంతిభద్రతలకు సహకరించి, గణపతి నిమజ్జనంతో ఈ ఏడాది వినాయక చవితి ఉత్సవాలు ముగుస్తాయి. ఈ కార్యక్రమంలో హెడ్ కానుస్టేబుల్ రంగారావు, తడూరి ప్రభాకర్, గుండ్ల వెంకటేష్ గౌడ్, ఏలిగేటి దీపక్, సంజీవ యాదవ్, బాల సిద్దులు, దాసు, బన్నీ గౌడ్, పాలేపు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు..





## గుండ్ల గూడెం కుమ్మర సంఘం నూతన కమిటీ ఎన్నిక

*ఆలేరు సెప్టెంబర్ 1 ప్రభాతవా*

ఆలేరు మండలం గుండ్ల గూడెం గ్రామంలో కుమ్మర సంఘం నూతన గ్రామ కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఆలేరు మండల కన్వీనర్ గంగదారి సుధీర్ కుమార్ కొరటూరు ఉపేందర్ జీవిత పెళ్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు గ్రామ శాఖ అధ్యక్షునిగా గంగాధరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా గంగాధరి వేణు లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.. ఈ సందర్భంగా మండల కన్వీనర్ గంగదారి సుధీర్ కుమార్ మాట్లాడుతూ. కుమ్మరులంతా ఏకం కావాలని ఐక్యతతో ముందుకు సాగినట్లయితే అభివృద్ధి సాధ్యమవుతుందని, మన కుల సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని పేర్కొన్నారు. కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గంగాధరి సత్తయ్య, గంగాధరి మహేందర్, సాయిగూడెం గ్రామశాఖ అధ్యక్షుడు గంగాధరి పరమేష్, గంగాధరి శ్రావణ్ కుమార్, పటేల్ గూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు తాడూరి గణేష్, తాడూరి సంపత్, టంగుటూరు గ్రామ శాఖ అధ్యక్షుడు నిడిగొండ ఆంజనేయులు, నిడిగొండ సత్యనారాయణ, మర్రిపల్లి దేవేందర్, గంగాధరి ఇస్తారి, గంగాధరి రాజు తదితరులు పాల్గొన్నారు.






## సకాలంలో పెన్షన్ అందజేయాలని ధర్నా

*ఆలేరు సెప్టెంబర్ 1 ప్రభాతవా*

ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో సకాలంలో పెన్షన్



అందజేయడం లేదని పెన్షన్ దారులు కొలనుపాక సిద్దిపేట వెళ్లే ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వితంతు, వృద్ధాప్య ,వికలాంగుల పెన్షన్లు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం సకాలంలో ఇవ్వడం లేదని ,గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో సకాలంలో అందజేసేవారని అన్నారు. ప్రజా పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం సకాలంలో ఇవ్వకపోవడం చాలా బాధాకరమని అన్నారు

## కుడుదుల స్వామి కుటుంబానికి ప్రజా సేవా సమితి సాయం

*రాజాపేట, సెప్టెంబర్ 1 ప్రభాతవా*

రాజాపేట మండలంచల్లూరు గ్రామం లో ఇటీవల చనిపోయిన కుడుదుల.స్వామీ కుటుంబాన్ని సోమవారం పరామర్శించిన ప్రజా సేవ



సమితి సభ్యులు, సేవా సమితి తరుపున 50 కిలోల బియ్యం అందజేసి మనోధైర్యాన్ని నింపారు. ఈకార్యక్రమం లో సేవా సమితి సభ్యులు, పోతరాజు శేఖర్, మాటూరి బాలరాజు , గణపురం శ్రీకాంత్ మరియు కటిక కృష్ణ, వెంకనర్సు వర్కల స్వామి, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## యూరియా కొరత తీర్చాలని బిఆర్ఎస్ ఆధ్వర్యంలో గోదాము ముందు ధర్నా

*రాజాపేట, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త*

టిఆర్ఎస్ ఆధ్వర్యంలో కోఆపరేటివ్ బ్యాంకు గోదాం దగ్గర సోమవారం యూరియా కొరకు ధర్నా చేపట్టారు. టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేశ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కెసిఆర్ పది సంవత్సరాల ప్రభుత్వ హయాంలో యూరియా కొరత అనే మాటే లేదని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సట్టు తిరుమలేష్, పిఎసిఎస్ వైస్ ఛైర్మన్ కాకల్ల ఉపేందర్, సర్పంచుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి, మాజీ సర్పంచ్ గోపిరెడ్డి నాగిర్తి, జలసాధన మండల అధ్యక్షుడు ఎర్ర గోకుల జస్వంత్, మాజీ సర్పంచ్ పారుపల్లి స్వరూప రామచంద్రారెడ్డి, మోహన్ రెడ్డి రామిడి, బొంగోని ఉప్పలయ్య, ఎండి మద్దాం, జన్నపల్లి రాజు రెడ్డి తదిత రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.



## కేంద్రంలో బడే భాయ్ రాష్ట్రంలో చోట భాయ్

తుంగతుర్తి. సెప్టెంబర్ 1. ప్రభాతవార్త



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్రంలోని బిజెపితో కుమ్మక్కై కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందని కుట్ర కోణంలో సిబిఐ ఎంక్వయిరీ అని అంటున్నాడని ఇది కేవలం కాంగ్రెస్ బిజెపి పన్నిన కుట్రలో భాగమేనని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ అన్నారు. సోమవారం తుంగతుర్తి మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి చౌరస్తాలో రేవంత్ రెడ్డి చేస్తున్న తప్పుడు ఆరోపణలు బిజెపితో కుమ్మక్కై చేస్తున్న కుట్రలను నిరసిస్తూ గోదావరి జలాలతోతెలంగాణ తల్లి విగ్రహానికి అభిషేకం చేసి ధర్నా నిర్వహించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుంగతుర్తి ప్రాంతంలో సాగునీరు లేక వ్యవసాయ రంగంలో వెనుకబడిన ప్రాంతాలకు కాళేశ్వరం ద్వారా సాగునీరు అందించడం జరిగిందని రైతులు మేధావులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుట్రలను గమనిస్తున్నారని అన్నారు .కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతి జరిగిందని దానిపై కమిటీ వేసి కమిటీ నివేదిక తెచ్చామని అసెంబ్లీలో పెట్టామని కాంగ్రెస్ వారు ప్రజలను తప్పుదోవ పట్టించాలని చూస్తే వారికి మాజీ మంత్రి హరీష్ రావు అసెంబ్లీలో ధీటైన సమాధానం ఇచ్చారని దీంతో కాంగ్రెస్ పార్టీ దిక్కుతోచని పరిస్థితిలో నేడు సిబిఐ విచారణ అని కుట్ర చేస్తూ కేంద్రంలోని బిజెపితో కుమ్మక్కై రాజకీయం చేస్తుందని ఆరోపించారు .ఇలాంటి తప్పుడు ఆరోపణలకు తప్పుడు కుట్ర కేసులకు బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ ఏనాడు భయపడలేదని సుదీర్ఘకాలం పోరాడి సాధించిన తెలంగాణ నేడు అవినీతిమయంగా అభివృద్ధి నిరోధకంగా మారడంతో తెలంగాణ వాదులంతా బాధపడుతున్నారని అన్నారు. తనపై ఉన్న అవినీతి ఆరోపణలు కప్పించుకోవడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రయత్నం చేస్తున్నాడని రాష్ట్రంలో చోటాబాయి కేంద్రంలో బడే బాయ్ ఇద్దరు కుమ్మక్ అయ్యారని అన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా ఎన్ని కుతంత్రాలు పన్నినా బిఆర్ఎస్ పార్టీని ఏమి చేయలేరని అన్నారు. కాళేశ్వరం ద్వారా లబ్ధి పొందిన రైతాంగం కాంగ్రెస్ బిజెపిల కుట్రలను తిప్పి కొట్టాలని కాళేశ్వరం జలాల ద్వారా పుష్కలంగా పంటలు పండిన తీరును రైతులు గమనించాలని కాంగ్రెస్ బిజెపిలకు రానున్న కాలంలో తగిన బుద్ధి చెప్పాలని కోరారు. అనంతరం ఎస్సీ కాలనీలో జాంబవంత యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుని దర్శించుకున్న రు ఈ కార్యక్రమంలో రాష్ట్ర బి.ఆర్.ఎస్ నాయకులు గుజ్జ యుగంధర్ రావు, సంకేపల్లి రఘునందన్ రెడ్డి తుంగతుర్తి మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పులుసు యాదగిరి గౌడ్. బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గుండ గాని రాములు గౌడ్. బిఆర్ఎస్ పార్టీ నాయకులు దొంగరి శ్రీనివాస్ గాజుల యాదగిరి. తునికి సాయిల్ గౌడ్. గోప గాని రమేష్. తడకమల్ల రవికుమార్. వివిధ మండలాల టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పలువురు టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## సూర్యాపేట వార్త



## 10 లక్షల రూపాయల ఇన్స్యూరెన్స్ చెక్, అందజేత

సూర్యాపేట, ఆగస్టు 01 ప్రభాతవార్త



: కోదాడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నందు పని చేస్తూ రోడ్డు ప్రమాదంలో అకాలంగ మరణించిన కానిస్టేబుల్ రాంబాబు కుటుంబానికి 10 లక్షల రూపాయల సాలరీ ప్యాకేజ్ ఎస్బిఐ ఇన్స్యూరెన్స్ చెక్ ను సోమవారం జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ , తన కార్యాలయం నందు అందించారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు పోలీసు లకు ప్రత్యేక సాలరీ ప్యాకేజీ ఇవ్వడం జరిగినది. పోలీసు సిబ్బంది మరణించిన క్రమంలో ఈ పోలీస్ సాలరీ ప్యాకేజ్ అకౌంట్ ద్వారా 10 లక్షల రూపాయల ఇన్స్యూరెన్స్ అందిస్తుంది. ఈ స్కీం ద్వారా ఈరోజు రామాబాబు కుటుంబ సభ్యులకు రూ.10 లక్షల చెక్కు అందజేయడం జరిగినది అని, ఈ స్కీం పోలీసు కుటుంబాలకు ఎంతగానో ఆర్థిక బాసటగా నిలుస్తుంది అని ఎస్పి అన్నారు. సిబ్బంది అందరూ ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు పాటించాలి, ప్రమాదాలకు దూరంగా ఉండాలి, ప్రయాణ సమయంలో జాగ్రత్తలు పాటించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఈ స్కీం ను రూపొందించిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి అభినందనలు తెలిపినారు. ఈ కార్యక్రమం నందు ఏ ఓ మంజు భార్గవి, పోలీసు సంఘం అధ్యక్షులు రామచందర్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సూర్యాపేట రీజినల్ మేనేజర్ అనిల్ కుమార్, సిబ్బంది ఉన్నారు.

## సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలి



తుంగతుర్తి . సెప్టెంబర్ 1. ప్రభాతవార్త

సోమవారం మండల పరిధిలోని బండ రామారం జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో భోజన విరామ సమయంలో నూతన పెన్షన్ విధానానికి వ్యతిరేకంగా నల్ల బ్యాడ్జి లు ధరించి నిరసన తెలిపి మాట్లాడుతూ పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాక్టో నాయకులు బంధం వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు దేవా, వెంకట్ రాములు ,కోటయ్య, సుజాత, ఉమారాణి, గీత పాల్గొన్నారు.

## తుమ్మలపల్లిలో అన్నదాన కార్యక్రమం

మోతె, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త..



.మండలంలోని తుమ్మలపల్లి గ్రామంలో శ్రీరామ యూత్ ఆధ్వర్యంలో సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు

## గణనాధునికి ప్రత్యేక పూజలు

పెన్ పహాడ్, సెప్టెంబర్ 1( ప్రభాత వార్త)

పెన్ పహాడ్ మండలంలో వివిధ గ్రామాలలో గణేష్ ని నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి, మండల పరిధిలోని ధూపహాడ్ గ్రామములో సోమవారం పెన్ పహాడ్ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి చెరుకుపల్లి నాగేశ్వరరావు ధర్మపత్ని ధనలక్ష్మి ప్రత్యేక పూజలు నిర్వహించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని పత్రిక మిత్రులందరికీ , మండలంలోని వివిధ గ్రామాల ప్రజలకు ఆ వినాయకుని ఆశీర్వాదాలు కలిగి అష్టైశ్వర్యాలు ధన ధాన్యము కలిగి సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమములో వేద పండితులు అంకిత్ పాండే, చెరుకుపల్లి సావిత్రమ్మ, మారం జ్యోతి, అశోక్ నగర్ యూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## వినాయక నిమజ్జన ప్రాంతాన్ని పరిశీలించిన అధికారులు

సూర్యాపేట, సెప్టెంబర్01 ప్రభాతవార్త:



శుక్రవారం రోజున పట్టణంలో నిమజ్జనం జరుగు సద్దుల చెరువు ప్రాంతాన్ని సూర్యాపేట ఆర్డీఓ వేణుమాధవ్ రావు,డీఎస్పీ ప్రసన్న కుమార్,మున్సిపల్ కమీషనర్ సిహెచ్.హన్మంత రెడ్డి,యం.ఆర్.ఓ.కృష్ణయ్య తమ సిబ్బందితో కలిసి సందర్శించి నిమజ్జనం కొరకు ఏర్పాటు చేయు క్రేన్ పెట్టె ప్రాంతాలను,భారీ కేడింగ్ ,లైటింగ్ ఏర్పాటు ప్రాంతాలను సందర్శించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఈనెల 5 వ తారీకున ఉత్సవ కమిటీ ల వారు నిమ్మజ్జనము చేయాలని అన్నారు .ఈ కార్యక్రమంలో సూర్యాపేట టౌన్ సిఐ వెంకటయ్య,రూరల్ సిఐ రాజశేఖర్ రూరల్ ఎస్ ఐ బాలు నాయక్ ,మున్సిపల్ డి.ఇ సత్యారావు,టిపిఒ సోమయ్య ,ఏ ఇ తిరుమలయ్య ,ఆర్. ఐ.శ్రీధర్,మున్సిపల్ సిబ్బందిఎస్.ఎస్.ఆర్.ప్రసాద్ ,యాదగిరి, సమ్మి ,రంజిత్ ,వేణు పాల్గొన్నారు

## కాళేశ్వరం ప్రాజెక్టు పై అసత్య ఆరోపణలు మానుకోవాలి

భువనగిరి రూరల్ సెప్టెంబర్ 1 ప్రభాతవార్త

:కాళేశ్వరం ప్రాజెక్టు పై కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేస్తున్న అసత్య ఆరోపణలను వ్యతిరేకిస్తూ సోమవారం బిఆర్ఎస్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ తల్లి విగ్రహానికి కాళేశ్వరం నేటితో అభిషేకం నిర్వహించారు. అనంతరం బైకు ర్యాలీ నిర్వహించి భువనగిరి పట్టణ కేంద్రంలోని జగ్జీవన్ రామ్ చౌరస్తాలో రాస్తారోకో, నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి,ఆలేరు మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి,బూడిద భిక్షమయ్య గౌడ్ హాజరై మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టుపై, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై కాంగ్రెస్, బిజెపి చేస్తున్న అసత్య ఆరోపణలు తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని త్వరలో కర్రు కాల్చి వాత పెడతారని అన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించడంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చలేక ప్రతిపక్ష పార్టీపై ఎదురుదాడి చేయడం మానుకోవాలని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా,మండల,పట్టణ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్థానిక సమస్యల పై సి. పి. యమ్. పోరుబాట

జాజిరెడ్డిగూడెం సెప్టెంబర్ 01: ప్రభాత వార్త



జాజిరెడ్డిగూడెం మండలంలో స్థానిక సమస్యలపై సిపిఎం పోరుబాటలో భాగంగా జాజిరెడ్డిగూడెం గ్రామంలో సర్వే నిర్వహించడం జరిగింది . ఈ సర్వేలో పాల్గొన్న సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పులుసు సత్యం గారు మాట్లాడుతూ రైతాంగానికి యూరియాను వెంటనే అందించాలి యూరియా కొరతతో రైతాంగం తీవ్ర ఇబ్బందులకు గురి అవుతారని రైతన్నలను దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం వెంటనే యూరియా కొరతను నివారించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా జాజిరెడ్డిగూడెంలో గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న వాటర్ ప్లాంట్ చెడిపోవడంతో గ్రామ ప్రజలు మంచినీటి కొరతతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే అధికారులు వాటర్ ప్లాంట్ రిపేర్ చేయాలన్నారు గ్రామంలో పారిశుద్ధ్య లోపంతో దోమల బెడద పెరిగిందన్నారు కావున వెంటనే అధికారులు జోక్యం చేసుకొని గ్రామంలో నెలకొన్న పారిశుద్ధ్య సమస్యను పరిష్కరించాలన్నారు ఈ సర్వే కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వజ్జే శ్రీనివాసు మండల కమిటీ సభ్యులు శిగ వెంకన్న గ్రామ శాఖ కార్యదర్శి కొమ్ము విజయకుమార్ శిగ రవికుమార్ చెన్న బోయిన వీరయ్య చెన్న బోయిన గంగయ్య పైడిమర్రి రవి పగిడిమర్రి శేఖర్ శిగ శ్రీకాంత్ ఇందిరమ్మ నాగమ్మ పిచ్చమ్మలు పాల్గొన్నారు

## పరిసరాల పరిశుభ్రత మన అందరి బాధ్యత

జాజిరెడ్డిగూడెం సెప్టెంబర్ 01 ప్రభాత వార్త మండల పరిధిలో తెలంగాణ సాంస్కృతిక కమిటీ ఆధ్వర్యంలో పరిసరాల పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన కార్యక్రమం పై కళాజాత నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి జిల్లా టీమ్ లీడర్ పల్లెల లక్ష్మణ్ కళజాత అనంతరం మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ మరియు జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి ఆదేశాల ప్రకారంగా జిల్లా లో నాలుగు నియోజకవర్గాలలో నాలుగు మండలాలో పరిసరాల పరిశుభ్రత సీజనల్ వ్యాధులు డ్రగ్స్ గంజాయి వంటి అంశాల పై ప్రతి గ్రామం లో అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు ఈ కార్యక్రమం లో తెలంగాణ సాంస్కృతిక సారధి కళకారులు పాలకుర్తి శ్రీకాంత్ పల్లెల రాము గంట బిక్షపతి గద్దం ఉదయ్ మాగి శంకర్ పాక ఉపేందర్ కుందమల్ల నాగలక్ష్మి గజ్జి మంజుల సిరిపంగి రాధా మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు

# మాజీ మంత్రి దామోదర్ రెడ్డిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే.



తుంగతుర్తి .సెప్టెంబర్ 1 ప్రభాతవార్త

సీనియర్ నాయకుడు మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి ని సోమవారం తుంగతుర్తి లోని ఆయన స్వగృహంలో తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ పరామర్శించారు. మాజీ మంత్రి దామోదర్ రెడ్డిగత కొన్ని నెలలుగా అస్వస్థత కు గురయ్యారని విషయం తెలుసుకొని తుంగతుర్తి లోని వారి నివాసానికి వెళ్లి పరామర్శించిఆయన యోగక్షేమాలను అడిగి తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షి ంచారు ఆయన వెంట టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గుజ్జ యుగంధర్ రావు తోపాటు పలువురు టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు

# గణేశునికి ఘనంగా పూజలు



జాజిరెడ్డిగూడెం సెప్టెంబర్ 01:ప్రభాత వార్త

జాజిరెడ్డిగూడెం మండలం కొమ్మాల గ్రామంలోని ప్రతిష్ఠించిన గణనాధునికి గ్రామ ప్రజలు మరియు పీపుల్ అసోసియేషన్ కమిటీ వారు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తి శ్రద్ధలతో వారి కోరికలను నెరవేర్చాలని ఆది దేవుడున్ని వేడుకొన్నారు

# కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగులేబర్ కోడ్లను రద్దు చేయాలి.

తుంగతుర్తి. సెప్టెంబర్ 1. ప్రభాతవార్త:




ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని భావన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ కోటరాజు అన్నారు . సోమవారం తుంగతుర్తి మండల కేంద్రంలో నిర్వహించిన భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా మూడో మహాసభలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ కార్మికులు ఎంతో కష్టపడి తెచ్చుకున్న కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం ఆ చట్టాలను మట్టుపెట్టే ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు.సెస్ ద్వారా వచ్చిన వేల కోట్ల రూపాయలను పక్కదారి పట్టిస్తుందని దుయ్యబట్టారు. కేంద్ర ప్రభుత్వం అన్ని రంగాలను ప్రైవేటీకరణ చేస్తూ దుర్మార్గమైన చర్యకు పాల్పడుతుందన్నారు. నూతన ఆర్థిక విధానాల తర్వాత కార్మికులకు పని దొరకడం కష్టమైందన్నారు. కేంద్రం అభివృద్ధి పేరుతో దేశ సంపదను పెట్టుబడిదారులకు దోచిపెడుతుందని విమర్శించారు. నాలుగు లేబర్ కోడ్లనురద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు అడ్డాలలో మౌలిక వసతులు కల్పించి, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించి, పిల్లల చదువులకు రాయితీ కల్పించాలన్నారు. ప్రమాదంలో మరణించిన కార్మికులకు వెల్ఫేర్ బోర్డు నుంచి పది లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎం రాంబాబు ,నెమ్మది వెంకటేశ్వర్లు, చెరుకు యాగాలక్షి ్మ ,బుర్ర శ్రీనివాస్ ,రాధాకృష్ణ ,మల్లయ్య ,ఎలుక సోమయ్య, రమేష్ ,శేఖర్ ,మల్లయ్య, మన్సూర్ అలీ, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కొరతకు రాష్ట్ర ప్రభుత్వమే కారణం

మోత్కూర్ సెప్టెంబర్ 1 ప్రభాతవార్త

ఖరీఫ్ సీజన్లో యూరియా కొరతకు ప్రధాన కారణం రాష్ట్ర ప్రభుత్వం అధికారులే అని బిజెపి పట్టణ మాజీ అధ్యక్షులు పోచం సోమయ్య విమర్శించారు. సోమవారం ఆయన మోత్కూరులో విలేకరులతో మాట్లాడుతూ అధికారులు యూరియా కొరత నివారించడంలో మరియు రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన అన్నారు అధికారులు సరియైన అంచనా వేయకుండా దుకాణాలలో నిలువ ఉండే విధంగా చొరవ తీసుకోకుండా రాష్ట్ర ప్రభుత్వమే కారణమని సరైన అంచనాలతో అధికారులు ముందుకు పోవడం లేదని అన్నారు. మోత్కూర్ పిఎసిఎస్ ఆవరణలో సోమవారం రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని యూరియా కొరత అధిగమించడంలో సరైన ప్రణాళిక లేదని అన్నారు.

# నల్ల బ్యాడ్జీలతో మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది నిరసన

గుండాల , సెప్టెంబర్ 1 ప్రభాతవార్త



మండల పరిషత్ కార్యాలయం ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఎంపీడీవో కార్యాలయం ముందు జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పి. దేవేందర్ రావు, సూపరింటెండెంట్ డి. మల్లయ్య, సీనియర్ దేవేందర్, ఈజీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. పలువురు ఉద్యోగులు మాట్లాడుతూ మాకు ఉండవలసిన పెన్షన్ సదుపాయాన్ని ప్రభుత్వం రద్దు చేసిందని,ఉద్యోగుల భద్రతపై ప్రభుత్వం హామీ ఇవ్వాలని, పెన్షన్ సౌకర్యం తప్పనిసరిగాకల్పించాలని డిమాండ్ చేశారు.

¯.సూర్యాపేట, సెప్టెంబర్ 01, ప్రభాతవార్త:

కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరించిన అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమావేశంలో వివిధ అంశాలను సమీక్షి స్తూ కొన్ని శాఖల్లో ఎక్కువ రోజుల నుండి ప్రజావాణి ఫిర్యాదులు పెండింగ్లో ఉన్నాయని, అలాంటి శాఖల అధికారులు పెండింగ్ ఫిర్యాదులపై దృష్టి సారించి తక్షణం పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.కాగా ఈ సోమవారం భూములకు సంబంధించి 41 ఫిర్యాదులు, ఎంపీడీవోలకు 13,మున్సిపల్ కమిషనర్లకి 8, ఇతర అధికారులకు 14 ఫిర్యాదులు ,మొత్తం 76 ఫిర్యాదులు వచ్చాయి .వీటన్నింటిని సంబంధిత శాఖల అధికారులకు పంపడం జరిగిందని, జాగ్రత్తగా అన్నిటిని పరిశీలించి జాప్యం లేకుండా వేగంగా పరిష్కరించెందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.డి ఆర్ డి ఓ పిడి వివి అప్పారావు, డిపి ఓ యాదగిరి, డి ఏ ఓ శ్రీధర్ రెడ్డి, డి సీ ఓ పద్మ, డి ఈ ఓ అశోక్, డి ఎం హెచ్ ఓ చంద్రశేఖర్, డి ఎస్ ఓ మోహన్ బాబు,ఈ డి ఎస్ సీ కార్పొరేషన్ శ్రీనివాస్ నాయక్, సంక్షేమ అధికారులు శంకర్, దయానందరాణి,పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి, సూపర్టెడెంట్లు సాయి గౌడ్,సంతోష్ కిరణ్, శ్రీనివాసరాజ్, శ్రీలత రెడ్డి,అధికారులు, సిబ్బంది తదితరులు ప్రజావాణి కార్యక్రమానికి హాజరుయ్యారు.

# హైదరాబాద్ పబ్లిక్ స్కూల్లో వినాయక నిమజ్జనం


మోతె, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త



..మండల కేంద్రంలోని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ లో వినాయక నిమజ్జనం ను సోమవారం ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ గుండ్లపల్లి నాగేశ్వరరావు, డైరెక్టర్ ఇండ్ల అనిల్ కుమార్ పాల్గొని విద్యార్థులను ఉత్సాహపరిచారు. ఉపాధ్యాయుల సమక్షంలో విద్యార్థులు భక్తిశ్రద్ధలతో వినాయకుడిని ఊరేగింపుగా తీసుకెళ్లి తుమ్మల చెరువులో నిమజ్జనం చేశారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వినాయకుని మంటపాల వద్ద గోలి పింగల్ రెడ్డి ప్రత్యేక పూజలు

బీబీనగర్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త



:మండల కేంద్రంలో అంబేద్కర్ సెంటర్, లారీ ఓనర్స్ అసోసియేషన్, ఎంప్లాయిస్ కాలనీ, శ్రీ చైతన్య హై స్కూల్ ఆధ్వర్యంలో కొలువైన గణనాధులకు సోమవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు ప్రారంభించారు. ఈకార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోళ్ళ శ్యామ్ గౌడ్, మాజీ ఎంపీటీసీలు గోలి నరేందర్ రెడ్డి, పంజాల వెంకటేష్ గౌడ్, మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి అక్బర్, రామసాని నివాస్ రెడ్డి లారీ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు, ఎంప్లాయ్ కాలనీవాసులు, శ్రీ చైతన్య స్కూల్ యాజమాన్యం భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా బీఆర్ఎస్ నాయకుడు రమేష్ జన్మదిన వేడుకలు

బీబీనగర్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:




మండలంలోని రాయరావుపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు బొర్ర రమేష్ జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఎస్సీ కాలనీలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని అభిమానులు ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి కేంద్రంలోని విద్యార్థులకు నోటుబుక్ లు, పెన్నులు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగ్య సర్పంచ్ బొర్ర గండయ్య, బీఆర్ఎస్ మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎరుకల సుదర్శన్ గౌడ్, బ్రహ్మచారి, కోట్ల పేంటేష్, బొర్ర సురేష్, రంగోల్ల మహేష్, రొంపి నరసింహ్మా, రొంపి ఆనంద్, రాపోలు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లోని సమస్యలు పరిష్కరించాలి

ఆత్మకూరు(ఎం), సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:

గ్రామాల్లో పేరుకుపోయిన ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వేముల బిక్షం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం పోరుబాటలో భాగంగా గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని సోమవారం సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆత్మకూరు(ఎం) తాసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం తాసీల్దార్ వి.లావణ్య కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గత పది రోజులుగా కూరుస్తున్న వర్షాలకు గ్రామాల్లో శిథిలమైన రోడ్లకు మరమ్మతులు చేయించి గుంతలను పూడ్చాలని కోరారు. ఇండ్లు లేని నిరుపేదలను గుర్తించి వెంటనే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలన్నారు. గ్రామాలలో పాలనలేక పారిశుధ్యం, చెత్తాచెదారం పేరుకుపోవడంతో కంపు వాసన కొడుతూ ప్రజలు రోగాల బారిన పడుతున్నట్లు తెలిపారు. గ్రామాలలో హెల్త్ క్యాంపులు నిర్వహించడంతో పాటు దోమల నివారణకు చర్యలు చేపట్టాలని కోరారు. బునాది గాని కాలువ పనులను పూర్తి చేసి గోదావరి నీళ్లు అందించాలనీ, ఆత్మకూరు నుండి మొరిపిరాల మధ్యల ఉన్న వాగుపై బ్రిడ్జి ఏర్పాటు చేయాలన్నారు. అలాగే కూరెళ్ళ, రాఘవాపురం మధ్యలో ఉన్న వాగుపై నూతన బ్రిడ్జిని ఏర్పాటు చేయాలని, అర్హులందరికీ పెన్షన్లు, రేషన్ కార్డులు, ఇంటి స్థలం, గృహజ్యోతి, ఆత్మీయ భరోసా, బీమా సదుపాయాలను కల్పించాలన్నారు. రాజీవ యువ వికాస పథకం అర్హులందరికీ ఇవ్వాలని, 50 సంవత్సరాలు నిండిన వృత్తిదారులకు పెన్షన్లు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు రచ్చ గోవర్ధన్, వి గోపాల్ రెడ్డి, నాయిని రామిరెడ్డి, మరిపెల్లి మల్లయ్య, భాషాబోయిన రాములు, నాయిని యాదిరెడ్డి, కుమ్మ ఎల్లయ్య, నాయన పుల్లారెడ్డి, నార్కట్పల్లి మల్లయ్య, తుమ్మల సత్యనారాయణ రెడ్డి, సామ శ్రీనివాస్ రెడ్డి, వేముల భాగ్యమ్మ, వనం అండాలు, గంధమల్ల రజిత, ఎండి అలిస్త్ బేగం, ఎండి ఇసుబ్బి, గర్దాస్ లింగయ్య, రచ్చ రమేష, కూరెల్ల నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# మహిళా భద్రతకు, మహిళల గౌరవానికి పోలీస్ కృషి

*సూర్యాపేట, సెప్టెంబర్ 01, ప్రభాతవార్త*

పని ప్రదేశంలో ఆత్యాచార, వేదింపులు నిరోధక చట్టం పోష్ యాక్ట్ 2013“ (ప్రివెన్షన్ ఆఫ్ సెక్సు వల్ హరాస్‌మెంట్) కు సంభందించి జిల్లా పోలీసు కార్యాలయం నందు మహిళా పోలీసు అధికారులకు, మహిళా రక్షణ విభాగం సిబ్బందికి, మహిళా శిశు సంక్షేమం వారికి శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పి నరసింహ హాజరై శిక్షణ ను ఉద్దేశించి మాట్లాడారు, సలహాలు, సూచనలు అందించారు. సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న వేదింపులు, సమస్యలపై పోలీసు మహిళా సిబ్బంది స్పందించి సహాయ సహకారాలు అందించాలి అన్నారు. వేధింపులపై ధైర్యంగా పిర్యాదు చేసి వాటి నిర్మూలనకు పాటుపడాలి అన్నారు. మహిళా పోలీస్ యూనిఫాం ధరించి రోడ్డు పై కనిపిస్తే ఆకతాయిల మదిలో అలజడి ఏర్పడుతుంది, భయం కలుగుతుంది అని అన్నారు.



.కార్యక్రమం నందు జిల్లా మహిళా సంక్షేమ అధికారి దయానందరాణి, బెటి బచావో బిటి పడావో నిర్వహుకురాలు చైతన్య, పోలీసు కార్యాలయం ఏవో మంజు భార్గవి, జిల్లా మహిళా బరోసా సెంటర్ ఎస్సై మోనిక, జిల్లా షీ టీమ్స్ ఎస్సై నీలిమ, బరోసా సెంటర్ లీగల్ అడ్వైజరీ జ్యోతి, కరుణశ్రీ, మహిళా ఏ ఎస్సై సైదాబి, జ్యోతి, అరుణ, కవిత, పోలీస్ స్టేషన్ రిషప్షన్ సెంటర్స్ మహిళా సిబ్బంది, షీ టీమ్స్, బరోసా సెంటర్ సిబ్బంది ఉన్నారు.

## గ్రామాల్లోని సమస్యలు పరిష్కరించాలి

*ఆత్మకూరు(ఎం), సెప్టెంబర్ 1 ప్రభాత వార్త:*

గ్రామాల్లో పేరుకుపోయిన ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వేముల బిక్షం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం పోరుబాటలో భాగంగా గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని సోమవారం సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆత్మకూరు(ఎం) తాసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం తాసీల్దార్ వి.లావణ్య కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గత పది రోజులుగా కూరుస్తున్న వర్షాలకు గ్రామాల్లో శిథిలమైన రోడ్లకు మరమ్మతులు చేయించి గుంతలను పూడ్చాలని కోరారు. ఇండ్లు లేని నిరుపేదలను గుర్తించి వెంటనే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలన్నారు. గ్రామాలలో పాలనలేక పారిశుధ్యం, చెత్తాచెదారం పేరుకుపోవడంతో కంపు వాసన కొడుతూ ప్రజలు రోగాల బారిన పడుతున్నట్లు తెలిపారు. గ్రామాలలో హెల్త్ క్యాంపులు నిర్వహించడంతో పాటు దోమల నివారణకు చర్యలు చేపట్టాలని కోరారు. బునాది గాని కాలువ పనులను పూర్తి చేసి గోదావరి నీళ్లు అందించాలనీ, ఆత్మకూరు నుండి మొరిపిరాల మధ్యల ఉన్న వాగుపై బ్రిడ్జి ఏర్పాటు చేయాలన్నారు. అలాగే కూరెళ్ళ, రాఘవాపురం మధ్యలో ఉన్న వాగుపై




నూతన బ్రిడ్జిని ఏర్పాటు చేయాలని, అర్హులందరికీ పెన్షన్లు, రేషన్ కార్డులు, ఇంటి స్థలం, గృహజ్యోతి, ఆత్మీయ భరోసా, బీమా సదుపాయాలను కల్పించాలన్నారు. రాజీవ యువ వికాస పథకం అర్హులందరికీ ఇవ్వాలని, 50 సంవత్సరాలు నిండిన వృత్తిదారులకు పెన్షన్లు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు రచ్చ గోవర్ధన్, వి గోపాల్ రెడ్డి, నాయిని రామిరెడ్డి, మరిపెల్లి మల్లయ్య, భాషాబోయిన రాములు, నాయిని యాదిరెడ్డి, కుమ్మ ఎల్లయ్య, నాయన పుల్లారెడ్డి, నార్కట్పల్లి మల్లయ్య, తుమ్మల సత్యనారాయణ రెడ్డి, సామ శ్రీనివాస్ రెడ్డి, వేముల భాగ్యమ్మ, వనం అండాలు, గంధమల్ల రజిత, ఎండి అలిస్త్ బేగం, ఎండి ఇసుబ్బి, గర్దాస్ లింగయ్య, రచ్చ రమేష, కూరెల్ల నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## నివేదికలను సత్వరమే ప్రభుత్వానికి పంపించాలి

*భువనగిరి, సెప్టెంబర్ 1 ప్రభాత వార్త:*

నెల 26నుండి 28వ తేదీ వరకు ఎడతెరిపి లేకుండా విస్తారంగా వర్షాలు కురిసియని,ఊహించిన విధంగా అధిక వర్షాలతో అపారమైన నష్టం వాటిల్లిందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.సోమవారం కలెక్టర్ కార్యాలయంలో హైదరాబాద్ నుండి చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తో పాటు మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, దనసరి అనసూయ(సీతక్క) తదితర మంత్రులు, ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ లతో భారీ వర్షాలతో జరిగిన నష్టం తో పాటు ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు పై సమావేశం నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్సో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు, డీపీసీ ఆకాంక్ష యాదవ్, రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు పాల్గొన్నారు.ఇటీవల కురిసిన భారీ వర్షాలతో ఆస్తి,ప్రాణ నష్టం తో పాటు దెబ్బతిన్న రోడ్లు, భవనాలు, విద్యుత్, నీటిపారుదల కాలువలు, రైతులకు జరిగిన పంట నష్టం, పశువులు చనిపోవడం, వరదలకు కొట్టుకుపోయిన వాటి గుర్తింపు ప్రక్రియను తక్షణం



చేపట్టాలన్నారు.సంబంధిత శాఖల అధికారులు నివేదికలు రూపొందించాలని, అనుమతి పొందినేషనల్ డిజాస్టర్ క్రింద చేపట్టి పనులు పూర్తిచేయాలన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లో భారీ వర్షాల వలన కలిగిన నష్టం పై అంచనాలు రూపొందించి తక్షణమే నివేదికలు అందజేయాలని సంబంధిత అధికారులను కోరారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జెడ్పి సీఈఓ శోభారాణి, రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి,జిల్లా అధికారులు, నీటిపారుదల, ఇంజనీరింగ్, వైద్య, విద్యుత్, వ్యవసాయ, ఉద్యాన వన, పంచాయతీ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

*ఆత్మకూరు(ఎం), సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:*



మండలంలోని మోదుబావిగూడ గ్రామానికి చెందిన భూషిపాక పద్మ ఇటీవల అనారోగ్యతో బాధపడుతూ మృతి చెందింది. వారి కుటుంబానికి పరామర్శించి ప్రగడ సానుభూతి తెలియజేస్తూ బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత ఐలయ్య సహకారంతో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబానికి 50 కిలోల బియ్యంను ఆర్థిక సహాయంగా సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మోదుబావి గూడెం కాంగ్రెస్ నాయకులు గ్రామ శాఖ అధ్యక్షుడు భూషిపాక ఉప్పలయ్య, మండల నాయకులు వట్టేపు శ్రీనివాస్, గ్రామ నాయకులు నాతి కృష్ణ, బత్తిని చంద్రయ్య, కవిడే మల్లేష్, భూషిగంపల లక్ష్మయ్య, బబ్బురి కిష్టయ్య, వంగల రాములు, భూషిగంపల నాగ మల్లయ్య, యూత్ నాయకులు బత్తిని నవీన్, భూషిగంపల సంజీవ, చెన్నూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

యూరియా కొరతకు రాష్ట్ర ప్రభుత్వమే కారణం మోత్కూర్ సెప్టెంబర్ 1 ప్రభాతవార్త ఖరీఫ్ సీజన్లో యూరియా కొరతకు ప్రధాన కారణం రాష్ట్ర ప్రభుత్వం అధికారులే అని బిజెపి పట్టణ మాజీ అధ్యక్షులు పోచం సోమయ్య విమర్శించారు. సోమవారం ఆయన మోత్కూరులో విలేకరులతో మాట్లాడుతూ అధికారులు యూరియా కొరత నివారించడంలో మరియు రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన అన్నారు అధికారులు సరియైన అంచనా వేయకుండా దుకాణాలలో నిలువ ఉండే విధంగా చొరవ తీసుకోకుండా రాష్ట్ర ప్రభుత్వమే కారణమని సరైన అంచనాలతో అధికారులు ముందుకు పోవడం లేదని అన్నారు. మోత్కూర్ పిఏసిఎస్ ఆవరణలో సోమవారం రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని యూరియా కొరత అధిగమించడంలో సరైన ప్రణాళిక లేదని అన్నారు.

## కాళేశ్వరం పై అసత్య ఆరోపణలు

*అడ్డగూడూరు,సెప్టెంబర్ 01 ప్రభాతవార్త:*



కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వము అసత్య ఆరోపణలు చేస్తుందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సోమవారం పట్టణ కేంద్రంలో బైక్ ర్యాలీ చేపట్టి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా సమస్యలను వదిలేసి బిఆర్ఎస్ బద్నాం చేస్తున్నారన్నారు. రాజకీయ కక్ష సాధింపులు భాగంగా కెసిఆర్ ను జైలుకు పంపాలని కుట్ర పడుతున్నారన్నారు. ఈకార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్, ఎంపీపీ దర్శనాల అంజయ్య, పీఏసిఎస్ మాజీ చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు, మండల ప్రధాన కార్యదర్శి చౌగోని సత్యంగౌడ్, పాశం విష్ణువర్ధన్ రావు, పూలపెల్లి జనార్దన్ రెడ్డి, కమ్మంపాటి పరమేష్, చిత్తలూరి నరేష్ గౌడ్, బాలెంల అయోధ్య, ఎల్లంల వీరస్వామి, గజ్జెల్లి రవి, ఎలందర్, మందుల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశనే చాలా కీలకం

జిల్లా కలెక్టర్ ఎం .హనుమంతరావు

*భువనగిరి ,సెప్టెంబర్ 1 ప్రభాతవార్త*

: విద్యార్థి దశ చాలా కీలకమైందని, ఇప్పుడు ఎంత కష్టపడితే అంత మంచి భవిష్యత్తు ఉంటుందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.సోమవారం భువనగిరి మండలం చందుపట్ల గ్రామంలోని జిల్లా పరిషత్ స్కూల్ ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు.స్కూల్ అటెండన్స్ రిజిస్టర్ పరిశీలించారు.స్కూల్ లో ఎంత మంది టీచర్స్ విధులకు హాజరయ్యారని, ఈరోజు ఎంతమంది విధులకు హాజరు అయ్యారని, ఎంత మంది హబ్సెంట్ అయ్యారని రిజిస్టర్ ను పరిశీలించారు. పదవ తరగతి లో విద్యార్థుల సంఖ్య ఎంతమంది ఉన్నారని అడిగి తెలుసుకున్నారు. 10 వ తరగతి చదువుతున్న విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు. రోజు భోజనం బాగుంటుందా, మెనూ ప్రకారం పెడుతున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.గణితం లో విద్యార్థుల చేత లెక్కలు చేయించారు. విద్యార్థుల సామర్థ్యాలను రావట్టారు.రోజు విద్యార్థులకు గణితం లెక్కలు అర్థం అయ్యేలా చెప్పడంతో పాటు రోజు బోర్డ్ మీద లెక్కలు వేసి ప్రాక్టీస్ చేయిస్తున్న మ్యాథ్స్ టీచర్ యాదగిరి ని సన్మానించారు.ఈ స్కూల్ లో నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారని , విద్యార్థులు ఆడుకోవడానికి గ్రౌండ్ కూడా ఉందని,ప్రైవేట్ స్కూల్ లో ఇలాంటి సౌకర్యాలు లేవన్నారు. విద్యార్థులు కూడా మీ గ్రామంలో తోటి విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల్లో జాయిన్ అయ్యేలా చూడాలని సూచించారు .టీచర్లు కూడా గ్రామంలో పిల్లల తల్లిదండ్రులతో మాట్లాడి ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్ పెరిగేలా చూడాలి అన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను సత్వరమే పూర్తి చేసుకోవాలి

కలెక్టర్ ఎం .హనుమంతరావు

*భువనగిరి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త*

:ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణపు పనులను త్వరగా పూర్తి చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన న్నారు.సోమవారం భువనగిరి మండలం రామచంద్రాపురం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణపు పనులకు జిల్లా కలెక్టర్ పరిశీలించారు . గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణంలో భాగంగా ఇంటికి నీళ్లు కొడుతున్న అతికం నర్సింహ తో మాట్లాడుతూ ఇందిరమ్మ ఇంటికి జిల్లా కలెక్టర్ నీళ్లు కొట్టారు.ఇందిరమ్మ ఇంటి మంజూరీ కోసం ఎవరికి అయినా డబ్బులు ఇచ్చారా అని అడిగితే నేను ఎవరికి డబ్బులు ఇవ్వలేదని , అధికారులు వచ్చి ఎంక్వయిరీ చేసి ఇల్లు మంజూరు చేశారని తెలిపారు, బేస్ మెంట్ లెవల్ వరకు ఇంటి పనులు పూర్తి కాగానే డబ్బులు కూడా. పడ్డాయ అని లబ్ధిదారులు కలెక్టర్ కు చెప్పారు.నాకు పశువులు షెడ్ లేదని మంజూరు చేయమని కలెక్టర్ ను కోరడంతో వెంటనే డిఆర్డిఒ తో ఫోన్ లో మాట్లాడడం జరిగింది.త్వరలో షెడ్ మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో మొత్తం ఎన్ని ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయని, నిర్మాణంలో ఉన్న ఇండ్లను త్వరగా పనులు పూర్తి చేయాలన్నారు.మంజూరు అయినంత వరకు ఇండ్ల పనులు జరుగుతున్నాయని, ఏఏ దశలో ఉన్నాయని, పనులు జరిగినంత వరకు ఫోటో కాప్చర్ పూర్తి చేశారా అని అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులు కూడా ఇండ్లు పనులు వేగంగా పూర్తి చేయాలని ,ప్రతి సోమవారం లబ్ధిదారుల అకౌంట్ లలోడబ్బులుజమఅవుతున్నాయని చెప్పారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# ప్రజావాణి కార్యక్రమంలో 49 అర్జీలు స్వీకరణ



*యాదాద్రి భువనగిరి, సెప్టెంబర్ 1:*

జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు తక్షణ పరిష్కారం లభించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 49 అర్జీలు స్వీకరించబడ్డాయి. వీటిలో ఎక్కువ సంఖ్యలో సమస్యలు రెవెన్యూ శాఖకు చెందినవే.రెవెన్యూ శాఖ నుంచి 40,జిల్లా పంచాయతీ శాఖ నుంచి4,సంక్షేమశాఖ నుంచి 1,మున్సిపాలిటీ నుంచి 1,విద్యాశాఖ నుంచి 1,సర్వే ల్యాండ్స్ నుంచి 1,లీడ్ బ్యాంక్ శాఖ నుంచి 1చొప్పున ప్రజల నుంచి ఆర్జీలు స్వీకరించారు .దరఖాస్తులు తక్షణమే పరిశీలించి ప్రజల సమస్యలకు వేగవంతమైన పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శోభారాణి, జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, హౌసింగ్ పీడీ విజయ్ సింగ్, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# దెబ్బ తిన్న రహదారులకు సంబంధించి అంచనాలు రూపొందించి సమర్పించాలి

*నల్గొండ. ప్రతినిధి. ప్రభాతవార్త సెప్టెంబర్0 1*

సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి హైదరాబాద్ నుండి భారీ వర్షాలు , వరద నష్టాలపై అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫిరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇటీవల భారీ వర్షాలకు ఆర్ అండ్ బి రహదారులు మాత్రం దెబ్బతినడం జరిగిందని, అందువల్ల నష్టం అంచనా వివరాలను వెంటనే తయారుచేసి సమర్పించాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి ఏ .రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడుతూ ప్రకృతి విపత్తుల వల్ల జరిగిన నష్టాలపై వేగవంతంగా నివేదికలు సమర్పించాలని కలెక్టర్ లను ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆర్ బి, పంచాయ తీ రాజ్ శాఖ ల కి చెందిన రోడ్లు తెగిపోవటం, లోలెవల్ కాజ్ వే లు, కల్వర్ట్ ల డ్యామేజ్, ఇరిగేషన్ కి సంబంధించి మైనర్, మేజర్ ప్రాజెక్ట్ లకి, చెరువు కట్టలకి చేయాల్సి న మరమ్మత్తులు సంబందించిన వాటి గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు.వరదల వల్ల పంచాయతీ రాజ్, ఆర్ బి రోడ్లు, అగ్రికల్చర్, విద్యుత్ మిషన్ భగీరథ, ఇరిగేషన్ తదితర శాఖలకి సంబందించిన నష్టాలపై వేగవంతంగా నివేదికలు సమర్పించాలని జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు ఇవ్వాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావును ముఖ్యమంత్రి ఆదేశించారు. రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,రెవిన్యూ, హౌజింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, పంచాయతీ రాజ్ గ్రామీణభివృద్ధి శాఖ మంత్రి సీతక్క,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు, సి ఎస్ రామకృష్ణారావు, సీనియర్ ఐ ఏ ఎస్ అధికారులు,ఈ వీడియో కాన్ఫిరెన్స్ లో పలు సూచనలు చేశారు. జిల్లానుండి ఎస్ పి శరత్ చంద్ర పవార్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్,రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్,దేవరకొండ ఏ ఎస్ పి మోనిక,ఆర్డీవోలు,గృహ నిర్మాణ శాఖ పీడీ రాజ్ కుమార్,పశు సంవర్ధక శాఖ అధికారి రమేష్,మున్సిపల్ కమిషనర్లు,తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.



# టీబీ వ్యాధిని గుర్తించేందుకు పరికరాన్ని వినియోగించుకోవాలి

.. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ..

రైస్ మిల్లర్స్ ఆధ్వర్యంలో రూపొందించిన టీబీ పరికరం ఆవిష్కరణ



*నల్లగొండ ప్రతినిధి, ప్రభాతవార్త, సెప్టెంబరు 1:*

జిల్లా వ్యాప్తంగా టీబీ వ్యాధిగ్రస్తుల కోసం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటుచేసిన టీబీ గుర్తింపు పరికరాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూ. 20 లక్షల వ్యయంతో సమకూర్చిన అధునాతన టిబి వ్యాధి గుర్తింపు పరికరాన్ని సోమవారం ఆమె కలెక్టరేట్ లో ఆవిష్కరించి మాట్లాడారు. నల్లగొండ జిల్లా పరిధిలో గల చాలా మండలాల్లో టీబీ వ్యాధితో బాధపడుతూ వారి ఆరోగ్యం పరిస్థితి తెలుసుకోలేక చివరి వరకు వారికి వచ్చిన వ్యాధి తెలియక వారికి వచ్చిన వ్యాధి లక్షణాలు పరిశీలించుకోవడానికి ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో పరీక్ష పరికరాలు అందుబాటులో లేవన్నారు. చివరకు ప్రభుత్వ ల్యాబ్ ల యందు పరీక్షలు చేపించుకోగా టీ బీ వ్యాధితో ఇబ్బంది పడుతున్నారని తెలిసి చాలా వ్యవధి తర్వాత వారికి వచ్చిన వ్యాధి కి సంబంధించి మందులు తీసుకోకపోవడం వలన టీ బీ వ్యాధితో ఇబ్బంది పడుతున్నారన్నారు. వారిని గుర్తించడానికి రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అధునాతన పరికరాన్ని అందించడం అభినందనీయమని టీబీ వ్యాధిగ్రస్తులు ఈ పరికరాన్ని సద్వినియోగం చేసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. కార్యక్రమంలో నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, పౌరసరఫరాల శాఖ అధికారి వెంకటేష్, పౌరసరఫరాల సంస్థ మేనేజర్ హరీష్, నల్లగొండ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కర్నాటి నారాయణ, జనరల్ సెక్రెటరీ రేపాల భద్రాద్రి రాములు, మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్, జనరల్ సెక్రెటరీ వెంకటరమణ చౌదరి, ఉపాధ్యక్షుడు గంట సంతోష్ రెడ్డి, కోశాధికారి చిల్లంచర్ల శ్రీనివాస్, నల్లగొండ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ మేనేజర్ చిత్తనూరి పవన్ కుమార్ పాల్గొన్నారు.

# పాత పెన్షన్ విధానం అమలు చేయాలి

జేఏసీ చైర్మన్ మందడి ఉపేందర్‌రెడ్డి

*భువనగిరి రూరల్ సెప్టెంబర్ 01 ప్రభాతవార్త:*



కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్(సీపీఎస్) వెంటనే రద్దు చేసి పాత విధానం అమలు చేయాలని ఉద్యోగ సంఘాల జేఏసీ చైర్మన్ మందడి ఉపేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఉద్యోగ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో సోమవారం పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా ర్యాలీ, నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ నుంచి ధర్నా చౌక్ వరకు ఉద్యోగులతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాల జేఏసీ చైర్మన్ మందడి ఉపేందర్‌రెడ్డి మాట్లాడుతూ. వృద్ధాప్యంలో లక్షలాది ఉద్యోగుల భద్రతను, కుటుంబాల సంక్షేమాన్ని బలి తీసుకున్న స్కీమ్ సీపీఎస్ అని, ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఆర్థిక, సామాజిక భద్రత కల్పించకుండా పారిశ్రామికవేత్తలకు, పెట్టుబడిదారులకు లాభం చేకూర్చేవిధంగా ఉన్న సీపీఎస్ విధానాన్ని ఉద్యోగులు 20 ఏండ్లుగా రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నారన్నారు.

# వర్షాలు వల్ల జరిగిన నష్టం అంచనాలు రూపొందించి సమర్పించాలి

*సూర్యాపేట, సెప్టెంబర్ 01, ప్రభాతవార్త:*

సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి హైదరాబాద్ నుండి భారీ వర్షాలు , వరద నష్టాలపై అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫిరెన్స్ నిర్వహించారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మానవ నష్టం,పశు నష్టం,కూలిన ఇండ్లు,ఇటీవల భారీ వర్షాలకు ఆర్ అండ్ బి, రహదారులు, లో లెవల్ కల్వర్ట్ లు, బ్రిడ్జిలు దెబ్బతినడం జరిగిందని, అలాగే పంచాయతీ రాజ్ ఆధ్వర్యంలో రోడ్లు, గ్రామ పంచాయతీ బిల్డింగ్స్ లాంటి వాటిపై నష్టం అంచనా వివరాలను,వరదల వల్ల పొలాలలో ఇసుక మేటలు పెట్టడం, పంట నష్టం, మిషన్ భగీరథ పైప్ లైనింగ్ కి జరిగిన నష్టాలు , మున్సిపాల్టిలలో జరిగిన నష్టాలపై నివేదికలు సమర్పించాలని, పునరావాస కేంద్రాలకి సంబందించిన వివరాలు, ఇరిగేషన్ అధికారులు కాల్వలు, చెరువులు, మైనర్ మేజర్ ప్రాజెక్ట్ ల కి చెందిన నష్టం వివరాలని క్షేత్ర స్థాయి పర్యటనలు చేసి నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. అంతకుముందు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ .రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడుతూ ప్రకృతి విపత్తుల వల్ల జరిగిన నష్టాలపై వేగవంతంగా నివేదికలు సమర్పించాలని కలెక్టర్ లను ఆదేశించారు.రాష్ట్ర వ్యాప్తంగా ఆర్ !! బి, పంచాయతీ రాజ్ శాఖ ల కి చెందిన రోడ్లు తెగిపోవటం, లోలెవల్ కాజ్ వే లు, కల్వర్ట్ ల డ్యామేజ్, ఇరిగేషన్ కి సంబంధించి మైనర్, మేజర్ ప్రాజెక్ట్ లకి, చెరువు కట్టలకి చేయాల్సి న మరమ్మత్తులు సంబందించిన వాటి గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు.వరదల వల్ల పంచాయతీ రాజ్, ఆర్ !! బి రోడ్లు, అగ్రికల్చర్, విద్యుత్ మిషన్ భగీరథ, ఇరిగేషన్ తదితర శాఖలకి సంబందించిన నష్టాలపై వేగవంతంగా నివేదికలు సమర్పించాలని జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు ఇవ్వాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావును ముఖ్యమంత్రి ఆదేశించారు.వీడియో కాన్ఫిరెన్స్ లో పలు సూచనలు చేశారు

# పెన్షన్ దారుల సన్నాక సభకు విజయవంతం చేయండి..

*మునుగోడు సెప్టెంబర్ 01 ప్రభాత వార్త*

సెప్టెంబర్ 9వ తేదీన మునుగోడు నియోజకవర్గ కేంద్రంలో జరిగే చేయూత పెన్షన్దారుల సన్నాక సభను విజయవంతం చేయాలనిఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జి మేడి శంకర్ మాదిగ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చేయూత పెన్షన్దారుల సన్నాక సభకు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారు అని తెలిపారు. వృద్ధుల వితంతువులకు 2 వేల రూపాయల పెన్షన్ 4 వేల రూపాయలకు పెంచాలని వికలాంగులకు 4వేల రూపాయల నుంచి 6 వేల రూపాయలకు పెంచాలని నరాలుచచ్చుబడి కదలలేనటువంటి వికలాంగులకు 15 వేల రూపాయలు పెన్షన్



ఇవ్వాలని కొత్త పెన్షన్ దారులకు పెన్షన్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయనున్నారని అన్నారు. నియోజకవర్గంలోని ఎమ్మార్పీఎస్,విహెచ్పిఎస్ నాయకులు కార్యకర్తలు ప్రతి గ్రామం నుంచి చేయూత పింఛన్దారులను వృద్ధులను వితంతువులను వికలాంగులను,గీత కార్మికులను,చేనేత కార్మికులను చైతన్యవంతులను అధిక సంఖ్యలో తరలించి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మునుగోడు మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు పందుల అంజయ్య మాదిగ,చండూరు మండల అధ్యక్షుడు ఆకారపు యేసు మాదిగ, మండల విహెచ్పిఎస్ అధ్యక్షుడు తలారి.సహదేవులు, మండల ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు దుబ్బ విజయ్ భాస్కర్ మాదిగ,మర్రిగూడ మండల విహెచ్పిఎస్ మండల కోశాధికారి బొంత దశరథ, ఆంజనేయులు,నాంపల్లి మండల ఉపాధ్యక్షుడు శివ మాదిగ మునుగోడు,పట్టణ అధ్యక్షుడు బోయపర్తి యాదయ్య మాదిగ,పట్టణ ప్రధాన కార్యదర్శి నరేష్ మాదిగ,చండూరు మండల ఉపాధ్యక్షులు గంట కంపు రమేష్ మాదిగ,విహెచ్పిఎస్ నాయకులు పరమేష్ ఎమ్మార్పీఎస్ విహెచ్పిఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేజివిబి పాఠశాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి నేడు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

*ాచింతలపాలెం (ప్రభాత వార్త) సెప్టెంబర్ 1:*




నాలుగు కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మించిన కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట నీటి పారుదల శాఖ, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి నేడు హాజరై ప్రారంభించనున్నట్లు మండల అధికారులు, నాయకులు సోమవారం తెలిపారు. ఇందులో భాగంగా మండల అధికారులు తహసీల్దార్ సురేందర్ రెడ్డి, ఎంపిడిఓ రామచందర్ రావు, ఎంపీఓ భూపాల్ రెడ్డి , మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి , డి సి సి బి డైరెక్టర్ రంగాచారి కలిసి పాఠశాల భవనాన్ని పరిశీలించి. ప్రారంభోత్సవ ఏర్పాట్లను పర్యవేక్షి ంచారు.

# కామేపల్లి లో వాన.... వరపొంగి పొర్లుతున్న వాగులు, వంకలు

## ఎడతెరిపిలేని వర్షంతో ప్రజాజీవనానికి అంతరాయం

*కామేపల్లి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలంలో ఆదివారం రాత్రి నుండి



సోమవారం ఉదయం వరకు భారీ వర్షం



కురిసింది.ఎడతెరిపి లేకుండా విస్తారంగా వర్షం కురియటంతో మండల పరిధిలోని గ్రామాల్లో వాగులు,వంకలు,కుంటలు పొంగి ఉధృతంగా ప్రవహిస్తు న్నాయి.చెరువులు సైతం నీటితో నిండి కళకళలాడుతూ పరవళ్లు తొక్కుతున్నాయి. సాగునీటి వనరులకు సమీపం లో రైతులు ఖరీఫ్ లో సాగు చేసిన వరి,పత్తి పంటలు నీట మునిగాయి.దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఎడతెరిపి లేని వర్షంతో సామాన్య ప్రజా జీవనానికి అంతరాయం కలిగింది.పల్లెల్లో రహదారులు వాన... వరదతో మునిగిపోయాయి.దీంతో ప్రజలు ముఖ్యంగా వాహనదారులు పడిన బాధలు అన్నీ.. ఇన్నీ..



కావు. వరుణ దేవుడు శాంతించి పంటలను కాపాడాలని రైతులు, వ్యవసాయ కూలీలు వేడుకుంటున్నారు.

# శ్రీను కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన ఆరేళ్ల సైదులు



*మునుగోడు, సెప్టెంబర్ 01 ప్రభాత వా*

మ్తండల కేంద్రంలోని పద్మశాలి కుటుంబానికి చెందిన రావిరాల శ్రీను సోమవారం అనారోగ్యంతో మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న మునుగోడు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆరేళ్ల సైదులు వారి కుటుంబాన్ని పరామర్శించి, మృతదేహానికి పూలమాల వేశారు.ఈ సందర్భంగా మృతుని కుటుంబానికి రూ. 5000 ఆర్థిక సహాయం అందజేశారు. మానవతా దృక్పథంతో అండగా నిలిచిన ఆయన తీరును గ్రామస్తులు ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో రెడ్డిమల్ల యాదగిరి, మిరియాల సత్తయ్య, రావిరాల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాత కంట కన్నీరే మిగిలే.. దండి సురేష్

*కొణిజర్ల సెప్టెంబర్ 01 ప్రభాత వార్త:*

ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన నాటి నుండి అన్నదాతలకు ఓ ప్రక్క యూరియా అందక పంటలు కునారిల్లుతుండగా, మరోపక్క భారీ వర్షాలకు పంటలు నీటమునిగి పూర్తి స్థాయిలో దెబ్బతినడంతో సర్వం కోల్పోయి చివరికి రైతన్న కళ్ళల్లో కన్నీరు తప్ప మిగిలిందేమీ లేదని భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి దండి సురేష్ ఆవేదన వ్యక్తం చేశారు. గత నెల రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు , వరదల వల్ల , కొణిజర్ల మండలంలోని తనికెళ్ళ గ్రామం లోని పంట పొలాల్లో దిగి నీట మునిగిన వరి పంటను, దెబ్బతిన్న ప్రత్తి ,పెసర పంటలను సోమవారం పరిశీలించారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం నుండి రైతులు అనేక కడగండ్లకు గురవుతు , సమస్యలను ఎదుర్కొంటున్నారని తెలిపారు . జూన్ నెలలో ఖరీఫ్ సీజన్ ప్రారంభం కాగా కొంచెం ముందు వెనుకగా రైతులు పత్తి పెసర పంటలు వేయగా తీవ్రమైన ఎండల వల్ల పంటలు దెబ్బతిన్నాయన్నారు. మిగిలిన పంటలైన కాపాడుకుందాం అనుకున్న సందర్భంలో భారీ వర్షాలు ,వరదల వల్ల పంటలు నాశనం అయ్యాయని , ఈ పరిస్థితుల్లోనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ముందు చూపు లేకపోవడం వల్ల యూరియా కొరత తలెత్తిందని విమర్శించారు.



ఇలా అన్ని విధాలుగా రైతులు నష్టపోయి కోలుకోలేని పరిస్థితులు దపరించినాయని వాపోయారు. పంటల భీమా పథకం రైతుల్ని ఆదుకోలేని విధంగా పలులోసుగులు ఉన్నాయని విమర్శించారు. రైతును యూనిట్ గా తీసుకొని పంట నష్టానికి బీమా చెల్లించాలని డిమాండ్ చేశారు . ఇప్పటికే రైతులు వరి , ప్రత్తి , పెసర పంటలకు వేల రూపాయలు పెట్టుబడి పెట్టారని వెంటనే రైతులను ఆదుకోవాలని ఎకరా వరికి ఇరవై వేల రూపాయలు, ప్రత్తి ,పెసర పంటలకు ఎకరాకు ముప్పై వేల రూపాయలు చెల్లించి రైతులను ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి నగదును అందించాలని కోరారు. వేలాది ఎకరాల్లో వరి పంటలు నీళ్లల్లో మునిగి పాచి పోయే పరిస్థితి నెలకొందని అన్నారు. ప్రత్తి పంట ఎర్రబారిందని, నీరు చిచ్చు పడిందన్నారు. నిత్యం వర్షంతో పెసర పంట బుజాడాలు అయ్యాయని తెలిపారు. భారీ వర్షాలకు వరదలకు దెబ్బతిన్న రోడ్లను కూడా వెంటనే మరమ్మతులు చేపట్టాలని కోరారు. నీట మునిగిన పంటలను పరిశీలించడానికి వచ్చిన బృందంలో భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు యర్రా బాబు , జిల్లా రైతు సంఘం అధ్యక్షులు దొండ పాటి రమేశ్,సింగు నరసింహారావు, తాటి వెంకటేశ్వర్లు, మిడి కంటి వెంకటిరెడ్డి , సిపిఐ కొణిజర్ల మండల పార్టీ కార్యదర్శి గడల భాస్కర్ రావు ,సహాయ కార్యదర్శి మణిగ కోటేశ్వరరావు , గ్రామ శాఖ కార్యదర్శి యాసా వెంకటేశ్వరరావు , బానోత్ రామయ్య పెదమల్ల రత్తమయ్య పొట్లపల్లి నరసింహారావు , నరేష్ సీతారాములు , లాకావత్ రాములు , కమటాల భిక్షం , సంగెపు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# పోషకాహారం తీసుకుందాం ఆరోగ్యంగా ఉందాం




*కామేపల్లి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:*

పోషకాహారం తీసుకుని ఆరోగ్యంగా ఉండాలని ఐసిడిఎస్ కామేపల్లి సర్కిల్ సూపర్వైజర్ పారుపల్లి లక్షి ్మ గర్భిణీలు, బాలింతలు, పిల్లలు, మహిళలకు పిలు పునిచ్చారు.మండల కేంద్రమైన కామేపల్లి లో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో జాతీయ పోషకాహార వారోత్సవాలను పురస్కరిం చుకొని సోమవారం భారీ ర్యాలీ నిర్వ హించారు.అనంతరం సూపర్వైజర్ లక్షి ్మ మాట్లాడుతూ పోషకాహార ప్రయోజనా లపై ప్రతి ఒక్కరూ అవగాహన అలవర్చు కోవాలని కోరారు.లోప పోషణను నివారిం చాలని తద్వారా రక్తహీనతను అధిగమిం చాలని కోరారు.ఈ ర్యాలీ లో అంగన్వాడీటీచర్లు దుగ్గి పాపారాణి, డి.వసంత, పిడమర్తి ఉపేంద్రమ్మ, వై.జ్ఞానమ్మ, ఎస్. సత్యవతి, క్రాంతి, లక్షి ్మ,నిర్మల తదితరు లు పాల్గొన్నారు.

# మనోజ్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే చంద్రావతి

*కొణిజర్ల సెప్టెంబర్ 01 ప్రభాత వార్త:*

మండల పరిధిలో చిన్నగోపతి గ్రామానికి చెందిన మనోజ్ కుమార్ ఇటీవల మృతి చెందిన విషయం విధితమే.విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే బానోత్ చంద్రావతి సోమవారం మృతుని తండ్రి పగడాల నగేష్ ఇంటికి వచ్చి మనోజ్ కుమార్ చిత్రపటానికి పూలు వేసే ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబాన్ని ఓదారుస్తూ ధైర్యం ఉండాలని ఆమె కోరారు. పుట్టిన వాడు గిట్టక మారడని ఎప్పుడైనా అందరూ చనిపోయేవారమని ధైర్యంగా ఉంటూ, బీటెక్ పూర్తి చేసిన చిన్న కుమారుడు మహేంద్ర ధోని ఉన్నత భవిష్యత్తు కోసం కృషి చేయాలని ఆమె కాంక్షి ంచారు. మనోజ్ కుమార్ చిత్రపటానికి నివాళి అర్పించిన వారిలో టిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు, రైతు భరోసా కమిటి మాజీ చైర్మన్ కిలార్ మాధవరావు, కంది బండ రామారావు,మాజీ ఉప సర్పంచ్ దేరంగుల లక్ష ్మయ్య,ఖాదర్ బాబు,బండారు కృష్ణ,వీరభద్రం,పగడాల వీరస్వామి,కొమ్ము జయపాల్, పొట్లపల్లి రామకృష్ణ,వెంకటేశ్వర్లు,రాజ్ కుమార్, బుర్రి కొండయ్య,సవల కృష్ణయ్య, వేణు ఉన్నారు.

## పుట్ట హనుమాన్ దేవాలయం దగ్గర అన్నదానం

**రాజాపేట, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త**

రాజపేట మండల కేంద్రంలోని పుట్ట హనుమాన్ దేవాలయం దగ్గర



సోమవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆరవ రోజు ఈ కార్యక్రమాన్ని నిర్వాహకులు చేపట్టారు. అంతకుముందు స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.

## పల్లె పహాడ్ కుమ్మర సంఘం గ్రామ కమిటీ ఎన్నిక

**తుర్కపల్లి, సెప్టెంబర్ 1 ప్రభాతవా**

తుర్కపల్లి మండలం పల్లెపహాడ్ గ్రామ కుమ్మర సంఘం నూతన కమిటీని



సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా జాగిల్లపురం రాజయ్య, యూత్ అధ్యక్షునిగా జాగిళ్ళపురం బాల కృష్ణ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దేవరుప్పల ఐలయ్య ,ప్రధాన కార్యదర్శి నాగాయపల్లి శివరాములు, కోశాధికారి జాగిల్లపురం సత్యనారాయణ, ఆలేరు కన్వీనర్లు జివిలికపల్లి ఆంజనేయులు, దేవరుప్పల మల్లేష్, ప్రచార కార్యదర్శి కొండల్, గ్రామస్తులు ఇంద్రపాలకృష్ణ, జాగిలాపురం సత్తయ్య ,శ్రీనివాస్, రాములు ,మహేష్ ,భాస్కర్ ,వినయ్ పాల్గొన్నారు

## ఆరవ రోజు గణనాధునికి కొనసాగిన ప్రత్యేక పూజలు

**రాజాపేట, సెప్టెంబర్ 1 ప్రభాతవా**

రాజాపేట మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో



సోమవారం నవరాత్రి ఉత్సవాల గణనాధునికి ప్రత్యేక పూజలు జరిగాయి. ఆలయ అభివృద్ధి సేవా కమిటీ సభ్యులు నాల్ల శేఖర్ పద్మ దంపతులు పూజల్లో పాల్గొన్నారు. మహిళలు మంగళహారతులతో పాటలు పాడి భక్తిని చాటుకున్నారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మంగళవారం సామూహిక హోమం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పాల్గొనాలని ఆలయ నిర్వాహకులు చెప్పారు. రాత్రి భజన కార్యక్రమం జరిగింది. అనంతరం తీర్థ ప్రసాద వితరణ చేశారు.

## ఎస్సీ కాలనీలో సిసి రోడ్డు పనులు ప్రారంభం

**రాజాపేట సెప్టెంబర్ 1 ప్రభాతవా**

రాజాపేట మండలం నమిల గ్రామంలో ఎస్సీ కాలనీలో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల నుండి సిసి రోడ్ పనులను సోమవారం ప్రారంభించారు. సిమెంట్ రోడ్డు నిర్మాణం పనులను మండల అభివృద్ధి అధికారి నాగవేణి, మండల పంచాయతీ అధికారి ఎం. కిషన్, పర్యవేక్షకులు ఇన్నారెడ్డిలు పాల్గొన్నారు.

## బొందుగుల లో సిపిఐ ముఖ్య కార్యకర్తల సమావేశం

**రాజాపేట సెప్టెంబర్ 1 ప్రభాతవా**

ర్తాజపేట మండలం బొందుగుల గ్రామంలో సిపిఐ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం గొర్రెల పోచయ్య అధ్యక్షతన సోమవార సమావేశం జరిగింది ముఖ్యఅతిథిగా సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు చిగుళ్ల లింగం పాల్గొని ప్రసంగిస్తూ గ్రామాలలో ప్రజలు విష జ్వరాలతో



బాధపడుతున్నారని అన్నారు గ్రామాలలో హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేసి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని ప్రభుత్వాన్ని కోరారు భూభారతి చట్టం వచ్చిన గ్రామాలలో భూ సమస్యలు పరిష్కరించలేదని అన్నారు ఇప్పటికి ఎమ్మార్వో ఆఫీస్ చుట్టూ తిరుగుతూ సమస్యలు పరిష్కారం గాక రైతులు బాధపడుతున్నారన్నారు సకాలంలో యూరియాను సప్లై చేయాలని ప్రభుత్వాన్ని కోరారు వర్షాలకు కూలిపోయిన ఇండ్లకు వెంబడే సాంక్షన్ చేసి ఇందిరమ్మ ఇళ్లను కట్టి ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు సమస్యలపై ఎప్పటికప్పుడు పోరాటాలు చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీలో నిలవాలని కార్యకర్తలను పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా కౌన్సిలింగ్ సభ్యులు మూలపోచయ పాల్గొని ప్రసంగించారు రుణమాఫీ కానీ రైతులకు రుణమాఫీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో బాల నరసయ్య ఎర్రగుల సత్తయ్య ముక్క రాములు తదితరులు పాల్గొన్నారు

## మున్సిపాలిటీలో వరద కాలువల నిర్మాణం చేపట్టాలి

**ఆలేరు సెప్టెంబర్ 1 ప్రభాత**

వాత్తలేరు పట్టణంలోని కుమ్మరివాడ, రంగనాయక వీధి ప్రాంత ప్రజలను వరద ముప్పు నుండి కాపాడాలంటే పెద్దమ్మ గుడి నుండి ఈదమ్మ గుడి



వరకు వరద కాలువ నిర్మాణం తక్షణమే చేపట్టాలని సిపిఎం జిల్లా నాయకుడు ఎంఏ ఇక్బాల్ అన్నారు. సోమవారం సిపిఎం ఆధ్వర్యంలో ఆలేరు పట్టణంలోని వరద ముంపు ప్రాంతాలను పరిశీలించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.ప్రతిసారి వర్షాకాలంలో ఇళ్లలోకి నీరు చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో రెండు కోట్ల రూపాయల అంచనాతో వరద కాలువ నిర్మిస్తామని శంకుస్థాపన చేసినా, అది కేవలం శిలాఫలకానికే పరిమితమైందని అన్నారు.. నూతన ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు అవుతున్నా, ప్రజా సమస్యల పరిష్కారం పట్ల శ్రద్ధ చూపడం లేదని ఆయన విమర్శించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మొరిగాడి రమేష్, వడ్డేమాన్ బాలరాజు, ఘనగాని మల్లేష్, మొరిగాడి అశోక్, ఎండి ఖలీల్, మొరిగాడి అంజయ్య, బర్ల సిద్ధులు తదితరులు పాల్గొన్నారు.

## అపోహలు వద్దు, రోజు విడిచి రోజు 20 కి పైగా టన్నుల యూరియా పంపిణీ : ఏవో పద్మ

**రాజాపేట, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త**

రైతులు ఎలాంటి అపోహలు వద్దని, రోజు విడిచి రోజు 25 కి టన్నుల యూరియా రైతులకు అందజేస్తున్నట్టు, అవసరమైతే 30 టన్నుల



యూరియా కూడా రానుందని వ్యవసాయాధికారి పద్మజ తెలిపారు. సోమవారం రైతులకు యూరియా పంపిణీ చేపట్టిన సందర్భంగా మాట్లాడారు. అవసరమైన రైతులందరికీ యూరియాను అందజేస్తున్నట్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. తమకు యూరియా బస్తాలు ఇస్తున్నట్లు కుర్రారం రైతు,పలువురు రైతులు ఈ సందర్భంగా చెప్పారు. సోమవారం వచ్చిన రైతులందరికీ యూరియా బస్తాలు ఇచ్చినట్లు 550 యూరియా బస్తాలు పంపిణీ చేసినట్లు ఏవో చెప్పారు.

## ఘనంగా ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో గణనాధుని నిమర్జనం

**మోటకొండూర్ సెప్టెంబర్ 1**

ప్రభుత్వ వామ్తోటకొండూరు మండల కేంద్రంలో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా గణపతి నవరాత్రి ఉత్స వాలలో భాగంగా సోమవారం ఉదయం ఘనంగా పూజలు నిర్వహించారు సోమవారం సాయ



ంత్రం పూజలు నిర్వహించి గణేష్ ని నవరాత్రి ఉత్సవాలలో గణనాధుని ప్రసాదాలు లడ్డు వేలం వేశారు అనంతరం నిమర్జనా కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ ప్రతి ఏటా తాతల నాటి కాలం నుండి 50 సంవత్స రాల నుండి ఘనంగా ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యం లో వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తూ ఉంటారు అనీ అన్నారు ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ యూత్ సభ్యులు కాలనీవాసులు గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**తుర్కపల్లి, సెప్టెంబర్ 1 ప్రభాతవా**

త్తుర్కపల్లి మండలం పెద్దతండ గ్రామానికి చెందిన భూక్య మోతిలాల్ కాలుకు శస్త్ర చికిత్స జరగడంతో సోమవారం మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్రెడ్డి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బానోతు భాస్కర్ నాయక్, భూక్య సోమ్లా నాయక్, బిచ్చ నాయక్, మాజీ ఉపసర్పంచ్ పాండు నాయక్ ,గ్రామ శాఖ అధ్యక్షుడు హరినాయక్ పాల్గొన్నారు



## పంచాయతీ కార్యదర్శుల యూనియన్ ఎన్నిక

**తుర్కపల్లి, సెప్టెంబర్ 1 ప్రభాతవా**

త్తుర్కపల్లి మండల పంచాయతీ కార్యదర్శిల యూనియన్ ఎన్నికను సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు మండల పంచాయతీ అధికారి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యదర్శుల మండల అధ్యక్షునిగా మారగోని సాయి కుమార్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా మహమ్మద్ అల్తాఫ్, ఉపాధ్యక్షురాలు పరిష శైలజ, కిష్టపాటి సందీప్ రెడ్డి, కోశాధికారిగా దన్సీ రామ్ కొండయ్య ,గౌరవ అధ్యక్షులుగా బొల్లారం నరసింహ, సంయుక్త కార్యదర్శి ముకర్ల వెంకటేష్ ,అజ్మీర సురేష్, సలహాదారులుగా కొమ్మిరి శెట్టి బాలరాజు, కూరెల్ల నాగరాజు లను ఎన్నుకున్నారు. అనంతరం నూతన యూనియన్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లెంకల గీతారెడ్డి, ఎంపీ ఓ దంతూరి వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు



# ఆశా వర్కర్ల ముందస్తు అరెస్టు

నడిగూడెం, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:

సమస్యల పరిష్కారం నిమిత్తం చలో హైదరాబాద్ కార్యక్రమానికి



వెళ్లేందుకు సిద్ధమైన ఆశా వర్కర్లను స్థానిక పోలీసులు సోమవారం ముందస్తుగా అరెస్ట్ చేశారు. వేతనాలు పెంచాలని, సర్వీస్ క్రమబద్ధీకరించాలని తదితర డిమాండ్ల పరిష్కారానికై చలో హైదరాబాద్ వెళ్తున్న ఆశాలను అరెస్ట్ చేయడం అన్యాయమని మండల సిపిఎం కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ సిఐటియు మండల కన్వీనర్ మల్లెల వెంకన్న అన్నారు. అరెస్టులతో ప్రభుత్వము ఉద్యమాలను ఆపలేదన్నారు. ఆశాల సమస్యల పరిష్కారానికి తమ పూర్తి మద్దతు ఉంటుందని సిపిఎం నాయకులు అన్నారు.

# జానకి నగర్లో మరుగుదొడ్ల నిర్మాణం

చిలుకూరు సెప్టెంబర్ 1 ప్రభాతవా

మ్తండలంలోని జానకి నగర్ గ్రామంలోని అంగన్వాడి నూతన



మరుగుదొడ్ల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బట్టు అమృనాయక్ మాట్లాడుతూ డిఎంఎల్ టీ( జిల్లా మానరింగ్ పండు) నిధులు రూ 30 వేలు తో నిర్మాణాన్ని చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి రజిత ఉపాధ్యాయురాలు వసంత అంగన్వాడి ఉపాధ్యాయురాలు పాల్గొన్నారు.

# నేడు మండల స్థాయి సెలక్షన్స్

నడిగూడెం, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:

మండలంలోని ఉన్నత పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు స్కూల్స్ గేమ్స్ ఫెడరేషన్ మండల స్థాయిలో అండర్ 14, అండర్ 17 విభాగాల్లో బాలురు, బాలికలను వివిధ పోటీలకు సెలక్షన్స్ నేడు నడిగూడెం బాలుర ఉన్నత పాఠశాలలో చేయనున్నట్లు మండల విద్యాశాఖ అధికారి ఉపేందర్ రావు తెలిపారు. ఆ పాఠశాలల విద్యార్థులు సెలక్షన్స్ లో పాల్గొనే విధంగా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు చొరవ చూపాలని కోరారు. ఉదయం 10 గంటలకు సెలక్షన్స్ ప్రారంభమవుతాయన్నారు.

# గణేశుని విగ్రహం వద్ద అన్నదానం

చిలుకూరు సెప్టెంబర్ 1 ప్రభాతవా

మ్తండలంలోని రామాపురం(కట్టకొమ్మ గూడెం)గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కీత వెంకటేశ్వర్లు ఇంటి వద్ద ఏర్పాటు చేసిన విగ్నేశ్వర స్వామి విగ్రహం వద్ద సోమవారం కీత వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతకుంట్ల లక్షీ ్మనారాయణ రెడ్డి హనుమంతరావు. రాయబారపు వెంకటేశ్వర్లు ఎస్కే హస్నా గన్న అశోక్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



# ముందస్తుగా సిపిఎం నాయకుల అరెస్టు

చిలుకూరు సెప్టెంబర్ 1 ప్రభాతవా

మ్తండలంలోని సిపిఎం నాయకులను పోలీసులు సోమవారం ముందస్తుగా



అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఆశ వర్కర్ల డిమాండ్లనుపరిష్కరించాలని కోరుతూ చేపట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్లకుండా సిపిఎం నాయకులను అడ్డుకున్నారు ఈ సందర్భంగా సిపిఎం సీనియర్ నాయకులు వేనేపల్లి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఆశా వర్కర్ల డిమాండ్లను పరిష్కరించాలన్నారు ముందస్తుగా అక్రమంగా అరెస్టు చేయడం హేమమైన చర్యని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు నాగేటి రాములు పాల్గొన్నారు.

# పార్టీకి తీరని లోటు

నడిగూడెం, సెప్టెంబరు1, ప్రభాతవార్త:

మండల కేంద్రమైన నడిగూడెంకు చెందిన కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు గుండు పెద్ద లింగరాజు మృతి పార్టీకి తీరని లోటని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ సుధీర్ అన్నారు.



సోమవారం ఆయన మృతదేహంపై పార్టీ కండువా కప్పి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రామంలో పార్టీ అభివృద్ధికి ఆయన చేసిన కృషి ఎనలేనిది అన్నారు.లింగరాజు కుటుంబానికి పార్టీఅండగా ఉంటుందని మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.మండల పార్టీ ఉపాధ్యక్షులు దున్న శ్రీను మండల మహిళా అధ్యక్షురాలు నళిని వెంకటరెడ్డి సీనియర్ నాయకులు పందిరి వెంకటరెడ్డి మాజీ జెడ్పిటిసి బాణాల కవిత నాగరాజు మాజీ వార్డ్ నెంబర్లు అప్పి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి పల్లపు శీను విజయ రామారావు వల్లెపు శ్రీను నాయకులు పందిరి లక్షీ ్మనరసిరెడ్డి శ్రీరాముల శ్రీను పల్లపు పెద్ద తిరుమలి ఎస్ కే రియాజ్ మాజీ సర్పంచులు దున్న సుధాకర్ నూనె ఇందిరా నాగన్న గడ్డం నాగలక్షి ్మ మల్లేష్ యాదవ్ కరివిరాల మాజీ సర్పంచ్ నీలిమ గాంధీ పాతకోట నాగేశ్వరరావు అనంతుల మహేష్ దున్న ప్రవీణ్ మేకల గంగారాజు బొడ్డు నరేష్ మామిడి రామకృష్ణ ఉదయ్ సైదులు కుంజ మురళి సందీప్ శ్రీకాంత్ నాగరాజు తదితరులు నివాళులర్పించారు.

# భారత ఆర్థిక వ్యవస్థలో ఎల్ఐసిదే అగ్రస్థానం

కోదాడ, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:

భారత దేశ ఆర్థిక వ్యవస్థలో ఎల్ఐసి అగ్రస్థానంలో నిలుస్తున్నదని కోదాడ ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ భాను కుమార్, లియాఫీ అధ్యక్షులు కంజుల మోహన్ రెడ్డి అన్నారు. సోమవారం ఎల్ఐసి 69వ ఆవిర్భావ దినోత్స వం సందర్భంగా కోదాడ బ్రాంచ్ కార్యాలయంలో జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా నిర్వహించుకున్నారు. పాలసీదారులకు గత 69 సంవత్స రాలుగా నమ్మకమైన సేవలు అందిస్తూ వారి మన్ననలు పొందిందని గ్రామీణ,పట్టణ ప్రాంతల ప్రజలకు ఇన్సూ రెన్స్, పొదుపు ప్రాముఖ్యతను పెంచి దేశ ఆర్థిక వ్యవస్థకు చేయూతనిస్తుందని తెలిపారు.ఎల్ఐసిపై ప్రజల్లో పూర్తి నమ్మకం, విశ్వాసం ఉందన్నారు. అనంతరం కార్యాలయ ఉద్యోగులు స్వీట్లు పంపిణీ చేసి ఆవిర్భావ దినోత్స వ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లియాఫీ ప్రధాన కార్యదర్శి వట్టికూటి మల్లేష్,విజయ శంకర్,సువర్ణ రాణి, కన్నయ్య, కాటేపల్లి సూర్యనారాయణ, వెంకటాద్రి, ప్రభాకర్ రెడ్డి, బాల వెంకటేశ్వర్లు, మదన్ మోహన్ రావు, సత్యనారాయణ, వందనపు దయాకర్,డెవలప్మెంట్ ఆఫీసర్లు, సంస్థ ఉద్యోగులు, ఏజెంట్లు,పాలసీదారులు పాల్గొన్నారు.



# రిజర్వేషన్ల ఆమోదం బీసీ ల విజయం

## బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పొనుగోటి రంగా

మునగాల సెప్టెంబర్ 1 ప్రభాతవార్త

తెలంగాణలో చారిత్రాత్మకంగా బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లుకు అసెంబ్లీ ఆదివారం ఆమోదం పొందడానికి బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు,రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య చేసిన రాజీ లేని పోరాటమే ప్రధాన కారణమని, ఇది తెలంగాణ రాష్ట్ర బీసీల సమిష్టి పోరాట విజయమని జాతీయ బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు



పొనుగోటి రంగా అన్నారు. మునగాల లో విలేకరుల సమావేశం లో మట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు సముచిత ప్రాతినిధ్యం ఇవ్వడమే లక్ష ్యంగా, పంచాయతీ రాజ్ చట్టం-2018, పురపాలక చట్టం-2019లో ఉన్న 50 శాతం పరిమితిని తొలగిస్తూ సవరణ బిల్లులు ప్రవేశపెట్టడం, వాటిని అసెంబ్లీ ఆమోదించడం సంతో షకరమైన పరిణామమన్నారు. బీసీ రిజర్వేషన్లపై అసెంబ్లీలో సుదీర్ఘ చర్చల అనంతరం అన్ని పార్టీలు ఏకగ్రీవంగా బిల్లులకు మద్దతు తెలిపిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు చట్ట బద్ధం కావడం తెలంగాణ రాజకీయ,సామాజిక చరిత్ర లో కీలక మలుపుగా నిలిచిందని, ఇది బలహీన వర్గాల సమగ్ర అభివృద్ధికి, సామాజిక న్యాయానికి పునాది వేస్తుందని అని అన్నారు, అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ఇదే చిత్తశుద్ధితో 42 శాతం బీసీ బిల్లు గవర్నర్ వద్ద ఆమోదం పొంది చట్టంగా మారి ప్రస్తుత ఎన్నికల్లోనే అమలు చేసే విధంగా చొరవ తీసుకోవాలని తెలిపారు.

# విష జ్వరాల నుంచి విముక్తి చేయాలని తాసిల్దార్ కి వినతి

మునగాల సెప్టెంబరు 1 ప్రభాతవార్త

మండల పరిధిలోని నారాయణగూడెం గ్రామంలో గత పది రోజులుగా విష జ్వరాలు సోకి గ్రామ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తక్షణమే గ్రామంలోని ప్రజలందరికీ మెరుగైన వైద్య సేవలు అందించాలని తాసిల్దార్



సరితకు నారాయణపురం గ్రామస్తులు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో మంచినీటి కలుషితానికి ప్రధాన కారణమైన మునగాల చెరువు నీటిని తొలగించాలని డిమాండ్ చేశారు. చెరువు అనుకుని ఉండటంతో గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల వరద నీటితో చెరువు పూర్తి స్థాయిలో నిండడంతో, తమ గ్రామంలోని తాగు సాగు నీళ్ల కలుషితమై, దోమలు వ్యాపిస్తూ గ్రామస్తులు విష జ్వరాల బారిన పడుతున్నారని కావున మునగాల చెరువు అలుగు ద్వారా వరద నీళ్లు తొలగించి సమస్యను పరిష్కరించాలన్నారు, ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు గడ్డం. లక్షీ ్మనారాయణ గ్రామస్తులుసామిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, మంగయ్య,శ్రీను ,జగన్నాథం, గడ్డం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య శిబిరాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలి

## డిప్యూటీ డిఎంహెచ్ఓ జయ మనోహరి

మునగాల సెప్టెంబర్ 1 ప్రభాతవార్త

వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించే వైద్య శిబిరాలను గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ డిఎంహెచ్ఓ జయ మనోహరి అన్నారు, సోమవారం మండల పరిధిలోని నారాయణ గూడెం గ్రామంలో గ్రామానికి చెందిన వ్యక్తికి డెంగ్యూ సోకినట్లు నిర్ధారణ కాగా గ్రామంలో స్థానిక రేపాల ప్రాథమిక వైద్యశాల ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏ ర్పాటు చేశారు. వైద్య శిబిరాన్ని ఆమె సందర్శించిన గ్రామంలోని పలు నివా సాలను ఆమె ప్రత్యేకంగా పరిశీలించారు. అనంతరం ఆమె మా ట్లాడుతూ గ్రామంలో నిర్వహిస్తున్న వైద్య శిబిరాన్ని గ్రామస్తులు సద్విని యోగం చేసుకోవాలని, ఇట్టి వైద్య శిబిరం వారం రోజులపాటు కొనసా గుతుందని స్థానిక గ్రామ ప్రజలకు కావలసిన అన్ని రకాల వైద్య సేవలు వైద్య శిబిరం నందు స్థానిక వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది అందిస్తారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రామ్ అధికారి శ్రీశైలం, డాక్టర్ విన య్ కుమార్, డాక్టర్ వైష్ణవి, సూపర్వైజర్ జయమ్మ, హెల్త్ అసిస్టెంట్ లింగ య్య, ఏఎ న్ఎం సుచరిత, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# పోలీసుల పహారాలో యూరియా టోకెన్ల పంపిణి

మాడుగులపల్లి, సెప్టెంబర్ 01(ప్రభాత వార్త

పోలీసుల పహారాలో రైతులకు యూరియా పంపిణికి టోకెన్లను అందచేస్తున్న మాడుగులపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సబ్ సెంటర్ సిబ్బంది.ఇక్కడ రైతులు కొన్ని వందల సంఖ్యలో గంటల తరబడి తెల్లవారు జామునుండి క్యూ లైన్ లలో నిలబడినప్పటి, రైతులకు సరిపడ యూరియా దిగుమతి కాకపోవడంతో, వందల సంఖ్యలో రైతులు పదిగావులు కాయవలసి వస్తుందని రైతులు వాపోపుతున్నారు. మాడుగులపల్లి పిఏసీఎస్ సబ్ సెంటర్ కు సోమవారం నాటికి 80 టన్నులయూరియా రావాల్సిఉండగా, కేవలం 10 టన్నుల యూరియా మాత్రమే వచ్చిందని, రైతులకు పిఏసీఎస్ ద్వారా అందచేయవలసిన యూరియాను కొందరు వ్యాపారులకు దొడ్డి దారిన అంటగట్టి అధిక ధరలకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని, అదే విషయమైకుక్కడంగ్రామంలోకొందరు దుకాణ దారులు అక్రమ నిల్వచేసి అధిక ధరలకు, వారి రైతులకు మాత్రమే విక్రయిస్తూన్నారని రైతులు తెలిపారు. కొన్ని గంటల తరబడి లైన్ లలో టోకెన్లను రాస్తామని రైతుల ఆధార్ కార్డులను తీసుకొని చివరకు చెత్తబుట్టలో వేశారని, మహిళలు, రైతులు వాపోయారు.చివరకు ఓపిక నశించిన చెరువుపల్లి, దాచారం, ఇందుగుల, మాడుగులపల్లి గ్రామాలకు చెందిన రైతులు నార్కెట్ పల్లి, అద్దంకి రాష్ట్ర రహదారిపై నిరసన వ్యక్తం చేశారు. పోలీసులు జోక్యం చేసుకొని రైతులకు సర్దిచెప్పగా రైతులు తిరిగి వెళ్లినట్లు ఎస్ ఐ క్రిష్ణయ్య తెలిపారు.



## ఉపాధ్యాయునిగా లింగారెడ్డి సేవలు అభినందనీయం

మాడుగులపల్లి, సెప్టెంబర్ 01(ప్రభాతవార్త



ఉపాధ్యాయ వృత్తి లో ఎందరో పేద విద్యార్థిని, విద్యార్థులను తీర్చిదిద్ది ఉన్నత స్థాయిలో స్థిర పడ్డ విద్యార్థులను చూస్తే ఎంతో ఆనందంకలుగుతుందని,1998 ఎస్జీటీ ఉపాధ్యాయుని గాఉద్యోగం లో చేరి, 27 సంవత్సరాలు ఉపాధ్యాయు నిగా కొనసాగి, ఎస్ ఎ సోషల్ గా ప్రమోషన్ పొంది, నేడు పదవి విరమణ పొందిన కట్టా లింగారెడ్డి సేవలు అభినందనియమని మాడుగులపల్లి ఎంఈఓ వెంకటమ్మ అన్నారు కార్యక్రమం లో ఉపాధ్యాయులు వెంకట్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సమస్యలపై చలో ఇందిరా పార్క్

మాడుగులపల్లి, సెప్టెంబర్ 01(ప్రభాత వార్త



సీపిఎస్ రద్దుకై, ప్రోగ్రెస్సివ్ రికగ్ నైజ్డ్ టీచర్స్ యూనియన్ పిఆర్టీయూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి నేతృత్వంలో, ఉపాధ్యాయ సమస్యలపై,హైదరాబాద్ లోని,ఇందిరాపార్క్ వద్ద తలపెట్టిన మహా ధర్నాకు మాడుగులపల్లి పిఆర్టీయూ మండలశాఖ బాధ్యులు మద్దిరాల నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో,బయలుదేరిన ఉపాధ్యాయులు,సయ్యద్ రావుఫ్,నరేందర్ రెడ్డి, నాగేశ్వరరావు,శ్రీనివాస్ రెడ్డి, అంకెపాక నాగయ్య, గురువయ్య మొదలగువా రున్నారు.

## ప్రజలంతా కేసీఆర్ ను కోరుకుంటున్నారు

చౌటుప్పల్/సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 1 (ప్రభాతవార్త



మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను బధనాం చేయడం కోసం కాంగ్రెస్, బిజెపి కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నాయని మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆరోపించారు. కాళేశ్వరం కమిషన్, ఘోష్ కమిటీ విచారణ రిపోర్టు పేరుతో అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం రాద్ధాంతం చేయడం, కేసును సిబిఐ కి అప్పగించడాన్ని నిరసిస్తూ సోమవారం చౌటుప్పల్ పట్టణంలోని జాతీయ రహదారిపై బిఆర్ఎస్ శ్రేణులు నల్ల బ్యాడ్జీలు ధరించి భారీ నిరసన బైక్ ర్యాలీ నిర్వహించారు. ఆర్టీసీ బస్ స్టేషన్ కు ఎదురుగా జాతీయ రహదారిపై బైఠాయించారు. జాతీయ రహదారిపై బీఆర్ఎస్ శ్రేణులు బైఠాయించడంతో ట్రాఫిక్ కు కొంత అంతరాయం ఏర్పడింది. దీంతో చౌటుప్పల్ ఇన్స్పెక్టర్ మన్మథ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు అక్కడకు చేరుకొని బైఠాయించిన బీఆర్ఎస్ శ్రేణులను బలవంతంగా తొలగించి ట్రాఫిక్ ను క్లియర్ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ అసెంబ్లీలో మంత్రుల దాడిని మాజీ మంత్రి హరీష్ రావు అభిమన్యుని వలె ఎదుర్కొన్నాడన్నారు. కాంగ్రెస్ ఎన్ని కుట్రలు చేసినా కెసిఆర్ ను గాని బీఆర్ఎస్ ను గాని ఏమీ చేయలేరన్నారు. బిఆర్ఎస్ ఏ కార్యక్రమం తలపెట్టిన కాంగ్రెస్ అడ్డుకోవాలని చూస్తుందన్నారు.

## దండుమల్కాపురం వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

బైకును ఢీకొట్టిన లారీ భార్య మృతి.. భర్త, కూతురికి తీవ్ర గాయాలు

చౌటుప్పల్, సెప్టెంబర్ 1(ప్రభాత వార్త

భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం శివారు 65వ నెంబరు జాతీయ రహదారిపై ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో గోపి నాగలక్ష్మి (35) అనే మహిళ అక్కడికక్కడే మృతి చెందగా, ఆమె భర్త విశ్వశ్వర్ రావు (45), కూతురు అమృత (13)లు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు తెలిపిన సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. హైదరాబాద్ ఈసీఐఎల్ పరిధి నేరేడ్ మెట్ కు చెందిన గోపి విశ్వేశ్వర్ రావు నాగలక్ష్మి దంపతులు తమ కూతురు అమృతతో కలిసి బైకుపై హైదరాబాద్ వైపు వెళుతుండగా చౌటుప్పల్ మండలం దండుమల్కాపురం వద్దకు రాగానే రోడ్డు ప్రమాదం జరిగింది. వెనుకనుంచి అతివేగంగా వచ్చిన లారీ విశ్వేశ్వర్ రావు బైకును బలంగా ఢీకొట్టడంతో అతని భార్య నాగలక్ష్మి అక్కడికక్కడే మృతి చెందగా, విశ్వేశ్వర్ రావు, అతని కూతురు అమృతలకు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రులను వైద్య చికిత్సల నిమిత్తం హైదరాబాద్ కు తరలించారు. నాగలక్ష్మి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. స్థానిక పోలీస్ ఇన్స్పెక్టర్ మన్మథకుమార్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## హన్మకొండ బస్ స్టాండ్ లో పిక్ పాకెటింగ్ చేసిన మహిళా దొంగ అరెస్ట్

హనుమకొండ ఇన్స్పెక్టర్ మచ్చ శివకుమార్




సెప్టెంబర్ 1, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

సోమవారం హనుమకొండ బస్టాండ్ లో ములుగు జిల్లా గొల్లవాడ గ్రామానికి చెందిన మహిళ ప్రమీల హాస్పిటల్ లో చూపెట్టుకుందామని హైదరాబాద్ వెళ్ళుటకు హనుమకొండ బస్టాండ్ కి వచ్చి, బస్సు ఎక్కుతుండగా రద్దీ సమయం చూసి ఆమె భుజానికి వేసుకున్న పర్సులో నుండి 75 వేల రూపాయలు ఒక గుర్తు తెలియని మహిళా దొంగిలించినట్టు గ్రహించి వెంటనే కేకలు వేయగా అక్కడే పెట్రోలింగ్ చేయుమన్న ఎస్సై కిషోర్ మరియు హన్మకొండ ఇంటర్ సెప్టార్ పోలీసులు వెంటనే బస్టాండ్ మొత్తం తనిఖీలు చేపట్టగా ఒక మహిళ అనుమానాస్పదంగా పారిపోతుండగా పట్టుకున్నారు. అనంతరం విచారించగా ఆమెది మహారాష్ట్ర నాగపూర్ కి చెందిన సరిఫ బాయి సురేష్ మంకార్, ఆమె బ్యాగ్ ని చెక్ చేయగా అందులో దొంగిలించిన 75000/ రూపాయలు నగదు ఉన్నాయి, తర్వాత ఆమెను పోలీస్ స్టేషన్ తీసుకువచ్చి విచారించగా ఆమెపై గతంలో హైదరాబాదులో ఇదే తరహా దొంగతనం కేసు నమోదు అయినట్టు తెలిసింది. మహిళ ఫిర్యాదు మేరకు ఎస్సై కిషోర్ కేసు నమోదు చేసి అట్టి మహిళ నిందితురాలని రిమాండ్ కు తరలించినారు.ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మచ్చ శివకుమార్ మాట్లాడుతూ బస్టాండ్లో ప్రయాణికులు బస్సు ఎక్కేటప్పుడు బస్సులో సీటు గురించి ఆలోచిస్తూ తమ ఫోన్లు, పర్సుల గురించి ఆలోచించరు, ఇదే అదునుగా భావించి దొంగలు బస్సు ఎక్కే క్రమంలో ప్రయాణికుల ఫోనులు పర్సు లను దొంగలిస్తారు, కావున ప్రయాణికులు తమ వస్తువులను జాగ్రత్తగా చూసుకోవాలని హెచ్చరించారు.

### ఆర్టీసీ వరంగల్ రీజియన్ లో 19 మందికి ఎడిసి

### ప్రమోషన్లురీజనల్ మేనేజర్ కు కృతజ్ఞతలు తెలిపిన ఎడిసిలు

సెప్టెంబర్ 1, (ప్రభాతవార్త,

హన్మకొండ టౌన్ :ఆర్టీసీ వరంగల్ రీజియన్ లో 19 మంది కండక్టర్, డ్రైవర్లు ప్రమోషన్స్ పొందారు. సోమవారం రీజినల్ మేనేజర్ కార్యాలయంలో జరిగిన ఎడిసి ప్రమోషన్స్ కౌన్సిలింగ్లో 19 మంది డ్రైవర్, కండక్టర్ లకు ప్రమోషన్స్ ఇచ్చినట్లు రీజినల్ మేనేజర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. గత నెలలో మొదటి లిస్టులో 63 మంది ప్రమోషన్స్ ఇవ్వామని సోమవారం జరిగిన సెకండ్ లిస్టులో మరొక 19 మంది డ్రైవర్ కండక్టర్లకు ప్రమోషన్స్ కల్పించినట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రమోషన్స్ పొందిన వివిధ డిపోలకు చెందిన డ్రైవర్, కండక్టర్లు రీజినల్ మేనేజర్ డి. విజయభాను కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఏ డి సి ప్రమోషన్స్ కౌన్సిలింగ్ కార్యక్రమంలో రీజినల్ మేనేజర్ డి. విజయభాను తో పాటు డిప్యూటీ రీజినల్ మేనేజర్ కేశరాజు (ఆపరేషన్) భానుకిరణ్, ఎకౌంట్స్ ఆఫీసర్ రవీందర్, పిఒ సెక్షన్ సూపరెన్టెంట్ వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## పరకాల డిపోలో గ్రీవెన్స్ సమావేశం

పరకాల సెప్టెంబర్ 1 (ప్రభాత వార్త)

పరకాల ఆర్టీసీ డిపోఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో తొలి గ్రీవెన్స్ సమావేశం జరిగింది. యూనియన్ అధ్యక్ష, కార్యదర్శి ఎల్ గోవర్ధన్ నాయక్, ఈ ఆర్ ప్రసాద్ తోలుత డిపో ఆవరణలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం గ్రీవెన్స్ సమావేశంలో డిపో కార్యదర్శి ఈ ఆర్ ప్రసాద్ డిపో సమస్యలు, కార్మికులు సమస్య ల పై విజ్ఞప్తి చేశారు. డిపోలో డ్రైవర్లు, కండక్టరు అత్యధికంగా ఓ. ఆర్ ఉండడం వలన డిపో ఓ. ఆర్ తగ్గుతుందని అందుకు కొత్త డ్యూటీ చార్టులు వేయాలని కోరారు. డ్యూటీ చార్టులతో సర్వేస్ పై పట్టు పెరుగుతుందని, డిపో ఓ. ఆర్ పెంచడంలోదోహదపడుతుందని సూచించారు. డిపో మేనేజర్ రాంప్రసాద్ స్పందించి డిపో యొక్క క్రూను పరిశీలించి త్వరలో డ్యూటీ చాటు వేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. కార్మికుల ప్రతి సమస్యను పరిష్కరిస్తారని సానుకూలంగా స్పందించడంతో ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ఎల్ గోవర్ధన్ నాయక్, ఈ. ఆర్.ప్రసాద్, పి. సురయ్య డిపో మేనేజర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంఎఫ్ రాజశ్రీ , ఎస్ టి ఐ కృష్ణకుమారి, సుధాకర్, ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఓ. రవీందర్, సునీత, నాయకులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జనం జరుపుకోవాలి

"ధర్మసాగర్ సెప్టెంబర్1(ప్రభాతవార్త):

ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జనం జరుపుకోవాలని ధర్మసాగర్ సిఐ ఏ ప్రవీణ్ కుమార్ అన్నారు.ధర్మసాగర్ మండల పరిధిలోని గణేష్ మండప విగ్రహ నిర్వాహకుల కు విగ్రహ నిమజ్జనం పై అవగాహన సదస్సు ను సోమవారం ధర్మసాగర్ పోలీస్ స్టేషన్ ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ ప్రవీణ్ కుమార్ గణేష్ మండప విగ్రహ నిర్వాహకులకు పలు నిబంధనలతో కూడిన సూచనలు చేశారు.నిర్వాహకులు నిమజ్జనం కోసం వాహనాలను ముందుగానే ఏర్పాటు చేసుకోవాలని ఏసీపీ కేటాయించిన ప్రత్యేక నెంబర్ వాహనంపై ప్రదర్శించాలని ఒక్క విగ్రహంకు ఒక వాహనంకు మాత్రమే అనుమతించబడుతుందనీ నిమజ్జనం రోజున డీజే మ్యూజిక్ సిస్టం వాడటం నిషేధం అని వాహనంలో మదకార్యక్రమాన్ని ప్రశాంతంగా కొనసాగించాలని గణేష్ నిమజ్జనం రోజు పాటించవలసిన నిబంధనలు తెలియజేయజేశారు. ఈ సదస్సులో ధర్మసాగర్ ఎస్ ఐ లు షేక్ జానీ పాషా నరసింహారావు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.